# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

## మూడవ కాండము

[ తెలుగు ]

# ترجمة معاني القرآن الكريم - الجزء 3

[اللغة التلغو ]

రబువ జాలియాత్

الجاليات بالربوة


అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్వ్యమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430

islamhouse.com

బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీం

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహు (బుఖారీ)

దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్ ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు.''

Reg. No. 2164

# సులభ శైలిలో

# ఖుర్ఆన్ వ్యాఖ్యానం

## 3 వ పార : తిల్కర్రుసుల్

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. అందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయీ మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తఫ్సీరె ఖుర్ఆన్, అద్దారుల్ సల్ఫియ, ముంబాయి తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ సఊదీ అరబ్‌లతో పాటు తఫ్సీరుల్ ఖుర్ఆనె కరీమ్ మక్కా ముఅజ్జమ కూడా చేరివుంది.

మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి
అనువాదం: ఇఖ్బాల్ అహ్మద్

ప్రచురణ కర్త

ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ

**Maulana Abdul Salalm Umri**
Masjid-e-Farooqia, Hakeempet, Tolichowki, Hyderabad-8
Mob.: 9440724403

బిస్మిల్లా హిర్రహ్మానిర్రహీం

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహు (బుఖారీ)

దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్ ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు. ''

Reg. No. 2164

## సులభ శైలిలో

# ఖుర్ఆన్ వ్యాఖ్యానం

## 3 వ పార : తిల్కర్రుసుల్

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం, వ్యాఖ్యానం కూడా ఉన్నాయి. దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. అందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయీ మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తఫ్సీరె ఖుర్ఆన్, అద్దారుల్ సల్ఫియ, ముంబాయి తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ సఊదీ అరబ్‌లతో పాటు తఫ్సీరుల్ ఖుర్ఆనె కరీమ్ మక్కా ముఅజ్జమ కూడా చేరివుంది.

మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం: ఇఖ్బాల్ అహ్మద్

ప్రచురణ కర్త

ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ

12.2.825, అన్సార్ కాంప్లెక్స్, మెహిదీపట్నం, హైద్రాబాద్ - 500 028. ఆంధ్రప్రదేశ్.

అనంత కరుణామయుడు, అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో

# మూడవ పారా

## ఆయత్ నెం. 253-254, అల్‌బఖర

تِلْكَ الرُّسُلُ فَضَّلْنَا بَعْضَهُمْ عَلَىٰ بَعْضٍ ۘ
مِّنْهُم مَّن كَلَّمَ اللَّهُ ۖ وَرَفَعَ بَعْضَهُمْ دَرَجَاتٍ ۚ
وَآتَيْنَا عِيسَى ابْنَ مَرْيَمَ الْبَيِّنَاتِ وَأَيَّدْنَاهُ بِرُوحِ
الْقُدُسِ ۗ وَلَوْ شَاءَ اللَّهُ مَا اقْتَتَلَ الَّذِينَ مِن
بَعْدِهِم مِّن بَعْدِ مَا جَاءَتْهُمُ الْبَيِّنَاتُ وَلَٰكِنِ
اخْتَلَفُوا فَمِنْهُم مَّنْ آمَنَ وَمِنْهُم مَّن كَفَرَ ۚ وَلَوْ
شَاءَ اللَّهُ مَا اقْتَتَلُوا وَلَٰكِنَّ اللَّهَ يَفْعَلُ مَا يُرِيدُ ۞
يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا أَنفِقُوا مِمَّا رَزَقْنَاكُم مِّن
قَبْلِ أَن يَأْتِيَ يَوْمٌ لَّا بَيْعٌ فِيهِ وَلَا خُلَّةٌ وَلَا شَفَاعَةٌ ۗ
وَالْكَافِرُونَ هُمُ الظَّالِمُونَ ۞

అనువాదం : మేము ఆ ప్రవక్తలలో కొందరికి, కొందరిపై ప్రత్యేకతను ఇచ్చాము. వారిలో కొందరితో అల్లాహ్ సంభాషించాడు మరికొందరి స్థాయి ఉన్నతం చేయబడింది. ఇంకా మేము మర్యమ్ కుమారుడు ఈసా (అ) కు అద్భుతాలను ఇచ్చాము. మరియు పవిత్రాత్మ (జిబ్రయీల్) ద్వారా ఆయనకు సహాయం చేశాము. అల్లాహ్ తలచుకున్నట్లయితే ఆ ప్రవక్తల తర్వాత స్పష్టమయిన ఆదేశాలు అందిన ప్రజలు పరస్పరం కలహించుకునేవారు కాదు. కాని వారు విభేదాలలో పడి పోయారు. ఆ ప్రజలలో కొందరు విశ్వసించారు. మరికొందరు కుఫ్ర్ (తిరస్కారం) మార్గాన్ని అవలంబించారు. అల్లాహ్ కోరినట్లయితే వారు తగవులు జగడాలు పెట్టుకునేవారు కాదు. కాని అల్లాహ్ తాను కోరినది చేస్తాడు. 253. విశ్వాసులారా ! మేము మీకు ఉపాధినిచ్చాము. అందులో నుండి కొనుగోలు, అమ్మకం జరగని, ఎటువంటి స్నేహమూ ఉపయోగపడని, ఎటువంటి సిఫారసూ అంగీకరించబడని ఆ రోజు రాకముందే (అల్లాహ్ మార్గంలో) ఖర్చు చేయండి. ఈ విషయాలను తిరస్కరించేవారే దుష్టులు 254.

వివరణ : మునుపటి వాక్యాలలో అల్లాహ్ బనీ ఇస్రాయిల్ వారిలో తాలూత్ కు ఉన్నత స్థానాన్ని, విశిష్టతను ప్రసాదించినట్లు చెప్పబడింది. ఇప్పుడు ఈ ఆయతులలో అదే విధంగా ప్రవక్తలలో కొందరికి, కొందరిపై అల్లాహ్ విశిష్టత నిచ్చినట్లు వివరించబడుతోంది. హజ్రత్ మూసా (అ) ను కలీముల్లాహ్ (అల్లాహ్‌తో సంభాషించిన వానిగా) చేసినట్లుగానే హజ్రత్ ఈసా (అ) కు అద్భుతాన్ని ఇచ్చాము. ఆయన అల్లాహ్ ఆజ్ఞతో మృతులను బ్రతికించేవారు. ఇంకా మన ప్రవక్త (స) ను ఇమాముల్ అంబియా (ప్రవక్తల నాయకుడు) మరియు సకలలోకాలకు ప్రవక్తగా చేశాము. ఆయన దైవ దౌత్యాన్ని, ప్రవక్త పదవినీ ఖియామత్ వరకూ అమలులో ఉంచాము.

దైవ ప్రవక్త (సఅసం) ఇలా సెలవిచ్చారని హజ్రత్ అబూ హురైరా (రజి) ఉల్లేఖించారు. ''ఏ ప్రవక్తకూ మరే ప్రవక్త పై విశిష్టతను ఇవ్వకండి. (బుఖారీ, ముస్లిం).

ఆయత్ 254 వివరణ : ఈ పవిత్ర వాక్యంలో అల్లాహ్ బహుచక్కని విషయం తెలిపాడు. విశ్వాసులారా ! మేము మీకు సిరిసంపదలను అనుగ్రహించాము వాటిని నేడు మేలుకోసం వినియోగించండి. గుర్తుంచుకోండి రేపు ప్రలయ దినం రానున్నది. ఆ రోజు మీరు ఏ పుణ్యకార్యాన్నీ ఖరీదు చేయలేరు. మీ మిత్రుడు ఎవరూ మీకు సహాయపడలేడు. దైవాజ్ఞ లేకుండా ఎవరూ మీకు అనుకూలంగా సిఫారసు చేయలేడు. కనుక ఆనాటి కోసం సత్కార్యాలు ప్రోగు చేసుకోవడానికి ఈనాడు అవకాశం ఉంది.

# ఆయత్ 255-257 వరకు

ٱللَّهُ لَآ إِلَٰهَ إِلَّا هُوَ ٱلْحَىُّ ٱلْقَيُّومُ ۚ لَا تَأْخُذُهُۥ سِنَةٌ وَلَا نَوْمٌ ۚ لَّهُۥ مَا فِى ٱلسَّمَٰوَٰتِ وَمَا فِى ٱلْأَرْضِ ۗ مَن ذَا ٱلَّذِى يَشْفَعُ عِندَهُۥٓ إِلَّا بِإِذْنِهِۦ ۚ يَعْلَمُ مَا بَيْنَ أَيْدِيهِمْ وَمَا خَلْفَهُمْ ۖ وَلَا يُحِيطُونَ بِشَىْءٍ مِّنْ عِلْمِهِۦٓ إِلَّا بِمَا شَآءَ ۚ وَسِعَ كُرْسِيُّهُ ٱلسَّمَٰوَٰتِ وَٱلْأَرْضَ ۖ وَلَا يَـُٔودُهُۥ حِفْظُهُمَا ۚ وَهُوَ ٱلْعَلِىُّ ٱلْعَظِيمُ ﴿٢٥٥﴾ لَآ إِكْرَاهَ فِى ٱلدِّينِ ۖ قَد تَّبَيَّنَ ٱلرُّشْدُ مِنَ ٱلْغَىِّ ۚ فَمَن يَكْفُرْ بِٱلطَّٰغُوتِ وَيُؤْمِنۢ بِٱللَّهِ فَقَدِ ٱسْتَمْسَكَ بِٱلْعُرْوَةِ ٱلْوُثْقَىٰ لَا ٱنفِصَامَ لَهَا ۗ وَٱللَّهُ سَمِيعٌ عَلِيمٌ ﴿٢٥٦﴾ ٱللَّهُ وَلِىُّ ٱلَّذِينَ ءَامَنُوا۟ يُخْرِجُهُم مِّنَ ٱلظُّلُمَٰتِ إِلَى ٱلنُّورِ ۖ وَٱلَّذِينَ كَفَرُوٓا۟ أَوْلِيَآؤُهُمُ ٱلطَّٰغُوتُ يُخْرِجُونَهُم مِّنَ ٱلنُّورِ إِلَى ٱلظُّلُمَٰتِ ۗ أُو۟لَٰٓئِكَ أَصْحَٰبُ ٱلنَّارِ ۖ هُمْ فِيهَا خَٰلِدُونَ ﴿٢٥٧﴾

**అనువాదం :** అల్లాహ్ తప్ప ఆరాధనకు అర్హుడు ఎవరూ లేరు. ఆయన నిత్య సజీవుడు అందరినీ ఆదుకునేవాడు ఆయనకు కునుకుపట్టదు. నిద్రారాదు. భూమ్యాకాశాల్లో ఉన్నదంతా ఆయనదే. ఆయన దర్బారులో ఆయన అనుమతి లేకుండా సిఫారసు చేయగలవాడెవరు ? ప్రజల ముందు ఉన్నదంతా ఆయనకు తెలుసు. ప్రజల వెనుక ఉన్నదాన్నీ ఆయన ఎరుగును. ఆయన జ్ఞానములోని ఏ విషయమూ వారి గ్రహణ పరిధిలోనికి రాదు కాని ఆయన కోరినంత మేరకే. ఆయన పీఠం భూమ్యాకాశాలను ఆవరించి వుంది. ఆ రెండింటి రక్షణ ఆయనకు అలసట కలిగించదు. ఆయన మహోన్నతుడు, ఘనత కలవాడు 255 , ధర్మంవిషయంలో ఎటువంటి బలాత్కారము లేదు. అజ్ఞానానికి బదులుగా హిత బోధ సుస్పష్టమయ్యింది. ఇక తాగూత్ ను తిరస్కరించి అల్లాహ్ ను విశ్వసించిన వ్యక్తి వాస్తవానికి ఒక దృఢమయిన, ఎన్నటికీ తెగిపోని కంకణాన్ని పూర్తి శక్తితో పట్టుకున్నట్లే. ఆయన అన్నీ వినేవాడు అంతా ఎరిగినవాడు 256 . అల్లాహ్ విశ్వసించిన వారికి సంరక్షకుడు ఆయన వారికి ( కుఫ్ర్, షిర్క్ల) అంధకారంలో నుండి వెలికి తీసి (ఇస్లాం) వెలుగు వైపు తీసుకువస్తాడు. ఇంకా కుఫ్ర్ను అవలంబించిన వారి మిత్రులు తాగూత్లు (హద్దు మీరిన వారు) వారు వారిని వెలుగు నుండి అంధకారంలోనికి తీసుకుపోతారు. ఇటువంటి వారే నరకవాసులు. అందులో వారు శాశ్వతంగా వుంటారు. 257.

వివరణ : మునుపటి వాక్యాలలో, అల్లాహ్ కొందరు ప్రవక్తలకు మరికొందరిపై శ్రేష్టత ఇచ్చాడన్న ప్రస్తావన వుంది. ఇప్పుడు హజ్రత్ మూసా (అ) హజ్రత్ ఈసా (అ) మరియు హజ్రత్ ముహమ్మద్ (సఅసం) ఇంకా ఎందరో ప్రవక్తలు ఉన్నప్పటికీ వారి ధర్మం మాత్రం ఒక్కటే. అంటే ఇస్లాం. వారి సందేశమూ ఒక్కటే తౌహీద్ (దేవుని ఏకత్వ) సందేశం. కాని తరువాతి వారు ధర్మం పేరు తో యుద్ధాలు చేశారు. ఒకరినొకరు చంపుకున్నారు. ఇది తప్పుడు విధానం అని ఇక్కడ ప్రస్తావించబడింది.

**ఆయతుల్ కుర్సీ ఘనత :**

దైవ ప్రవక్త (స.అసం.) సెలవిచ్చారని అబీ అమామ (రజి) ఉల్లేఖించారు. ''ప్రతి ఫర్జ్ నమాజ్ తర్వాత ఆయతుల్ కుర్సీ పఠించిన వానిని స్వర్గం నుండి నిరోధించే వస్తువు ఏదీ లేదు. మరణం తప్ప'' (నసాయి)

దైవప్రవక్త (సఅసం) ఇలా సెలవిచ్చారని హజ్రత్ అబీబిన్ కాబ్ (రజి) ఉల్లేఖించారు, ''ఆయతుల్ కుర్సీ, దివ్య ఖుర్ఆన్లోని అత్యంత ఘనమైన ఆయత్'' (ముస్నద్ అహ్మద్)

దైవ ప్రవక్త (సఅసం) సెలవిచ్చారని హజ్రత్ అనస్ బిన్ మాలిక్ ( రజి) ఉల్లేఖించారు. ''ఆయతుల్ కుర్సీ నాలుగోవంతు ఖుర్ ఆన్. '' (ముస్నద్ అహ్మద్)

దైవ ప్రవక్త (సఅసం) సెలవిచ్చారని, హజ్రత్ అబూజర్ (రజి) ఉల్లేఖించారు. ''ఆయనపై అవతరించబడిన గొప్ప ఆయత్, ఆయతుల్ కుర్సీ.'' (అహ్మద్, నసాయి) ఇంకా ఇమామ్ అహ్మద్, అబూదావూద్, తిర్మిజీ మరియు ఇబ్నుమాజ (రజి), అల్లాహ్ యొక్క ఘనమైన నామం రెండు ఆయతులలో ఉన్నదనిఉల్లేఖించారు. - అల్లాహులాయిలాహ ఇల్లాహువల్ హయ్యుల్ ఖయ్యూమ్ - అలిఫ్‌లామ్ మీమ్, అల్లాహులాయిలాహ ఇల్లాహువల్ హయ్యుల్ ఖయ్యూమ్. హజ్రత్ అబూహురైరా (రజి) ఉల్లేఖించారు. ''దైవ ప్రవక్త (సఅసం) నన్ను జకాత్ రమజాన్ (సద్‌ఖా, ఫిత్ర్) కు కాపలాగా నియమించారు. అప్పుడు నాదగ్గరకు ఒకడు వచ్చాడు. వాడు రాగానే ధాన్యం నుండి గుప్పిళ్ళతో తీసుకోవడం ప్రారంభించాడు. నేను వాడిని పట్టుకున్నాను. నిన్ను దైవ ప్రవక్త (సఅసం) దగ్గరకు తీసుకుపోతాను. (విడిచిపెట్టను) అని చెప్పగా వాడు ఇలా అన్నాడు. ''అబూహురైరా ! నీవు నిద్రించడానికి ప్రక్క మీద వాలినప్పుడు ఆయతుల్ కుర్సీ పఠించు. ఉదయం అయ్యే వరకు అల్లాహ్ తరపున ఒక కావలి ఉండే దూత నియమించబడతాడు. అతడు నిన్ను రక్షిస్తాడు. ఉదయం అయ్యేవరకూ షైతాన్ నీ దరిదాపులకు రాదు '' ఈ విషయం దైవ ప్రవక్త (సఅసం) కు అబూహురైరా (రజి) విన్నవించారు. ఆయన (సఅసం) పలికారు. '' వాడు అబద్ధాలకోరే అయినప్పటికీ అతడు చెప్పిన వియం సత్యమే. వాడు షైతాన్ (సహీబుఖారి, కితాబ్ ఫజాయిలె ఖుర్ఆన్)

**షఫాఅత్ : (సిఫారసు)**

దైవ ప్రవక్త (సఅసం) సెలవిచ్చారు, ''నేను అర్ష్ (దైవపీఠం) క్రిందకు వస్తాను. సజ్‌దాలో పడిపోతాను అల్లాహ్ నన్ను చాలా సేపు అదే స్థితిలో వదలిపెడతాడు. తర్వాత నాతో అంటాడు. ''లే. చెప్పు. వినడం జరుగుతుంది. సిఫారసు చెయ్యి. అంగీకరించబడుతుంది'' (బుఖారీ ముస్లిం)

**షఫాఅత్ ఏకేశ్వరోపాసకులకే :**

హజ్రత్ అబూ హురైరా (రజి) దైవ ప్రవక్త (సఅసం) ను అడిగారు. ''మీ షఫాఅత్ ప్రాప్తించగల అదృష్టశాలి ఎవరు?'' ఆయన (సఅసం) బదులిచ్చారు.'' లాయిలాహ ఇల్లల్లాహ్ (అల్లాహ్ తప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరు) అని పూర్తి చిత్తశుద్ధితో పలికినవాడు '' (బుఖారీ).

**ఆయతుల్ కుర్సీ వివరణ :**

ఆయతుల్ కుర్సీ లో దైవాన్ని గుర్తించడం నేర్పబడింది. అల్లాహ్ అంటే శాశ్వతంగా సజీవుడు. హమేషా సజీవంగా వుంటాడు. అల్లాహ్ తప్ప ఇతరులలో ఆ లక్షణం లేదు. ఇతరులు దైవం కాదు గనుక, కాబట్టి అటువంటి వారిని ఆరాధించడం తప్పు. ఈసా (అ) జన్మించి రెండువేల సంవత్సరాలు అయింది. అంతకు పూర్వం ఆయన బ్రతికి వుండలేదు. రాముడు ఐదువేల సంవత్సరాల క్రితం జన్మించాడు. అంతకు ముందు ఆయన బ్రతికి వుండలేదు. అదే విధంగా ఔలియా అల్లాహ్ వంద ఏళ్ళ క్రితం జన్మించారు. అంతకు పూర్వం వారు బ్రతికి వుండలేదు. ఇపుడు వారు గతించిపోయారు. కనుక వారి సమాధులకు సజ్‌దా చేయడం, వాటికి ప్రదక్షిణలు చేయడం వారిని సహాయం వేడుకోవడం కూడదు. అదే విధంగా అల్లాహ్‌లోనిసుగుణం, ఆయన అలసిపోడు. వాస్తవానికి సకల సృష్టినీ ఆయన నడిపిస్తున్నాడు. అదే విధంగా అల్లాహ్‌లోని సుగుణం ఆయన ఆయన ఆదినుండి వున్నప్పటికీ నిద్రించడు. ప్రవక్తలు, వలీలకు అందరకూ మరణం వుంది. ప్రవక్తలు, ఔలియాలు అలసిపోయేవారు. కాబట్టి వీరంతా మానవులే కాని దైవాలు కారు.

ఆయతుల్ కుర్సీ ఘనమయిన నామం. అంటే అనసరంలో వున్నవాడు, కష్టాలలో వున్నవాడు ఆయతుల్ కుర్సీ పఠించి దుఆ చేస్తే, అతడి దుఆ తప్పక స్వీకరించబడుతుంది. అతడి కష్టం, తప్పక దూరం అవుతుంది. ఈ విషయం హదీసులో వచ్చింది. ఇదే విధంగా ఆలి ఇమ్రాన్ సూరాలో రెండవ వాక్యంలో అల్లాహులాయిలాహ ఇల్లాహువల్ హయ్యుల్ ఖయ్యూమ్ అని వుంది. ఇదే విధంగా తాహాసూరా (ఆయత్ నెం 111) లో 1 వ ఆనతిల్ వుజూహులిల్ హయ్యుల్ ఖయ్యూమ్ ఖద్‌ఖాబ మన్‌హమల జుల్‌మా (తఫ్సీర్, సఫ్వతుల్ తఫ్సీర్)

**ఆయత్ నెం. 256**

ఈ ఆయత్ అవతరణాకాలం గురించి ఇలా వుంది. అన్సారులకు చెందినకొందరు యువకులు యూదులుగాను క్రైస్తవులుగాను అయిపోయారు. ఈ అన్సారులు ముస్లింలుగా మారినప్పుడు, యూదులుగాను క్రైస్తవులుగానూ మారిన తమ యువకుల్ని బలవంతంగా ముస్లింలుగా చేయాలనుకున్నప్పుడు ఈ ఆయత్ అవరించింధి. ''ముస్లింలారా ! బలవంతంగా ఎవరినీ ఇస్లాంలో చేర్చకండి. చివరికి మీ సంతానాన్ని కూడా ( తఫ్సీర్ అహ్సనుల్ బయాన్)

**ఆలోచించవలసిన విషయం :**

ఇస్లాం శత్రువులు, ఇస్లాం కరవాలం ద్వారా వ్యాప్తి చెందిందని ప్రచారం చేశారు. ఇది శుద్ధ అబద్ధం. ఇస్లాం రుజువుల ఆధారంగా, వాస్తవాల ఆధారంగా వ్యాప్తి చెందింది. ముసల్మానుల నైతికత. నడవడికల ద్వారా వ్యాప్తి చెందింది. ఎవ్వరినీ బలవంతంగా ముస్లింగా మార్చకండి.

అని దివ్యఖుర్ఆన్‌లో ఆదేశించబడింది. ఇస్లాం లో గనక బలవంతంగా మార్చడం జరిగివుంటే ఈనాడు భారత దేశంలో హిందువు ఒక్కడు కూడ ఉండేవాడు కాదు. భారత దేశంలో ముస్లింలు వెయ్యి సంవత్సరాలు పరిపాలించారు. కాని బలవంతంగా హిందువు, ముస్లింగా మార్చబడలేదు.

ముస్లిమేతరులు జిజియా అంటే పన్ను చెల్లించి తమ మత విశ్వాసాల ప్రకారం ఆచరించారు. ఇస్లాంలో జిహాద్ అనేది కల్లోలాన్ని అణచడానికోసం వుంది కాని ప్రజలను బలవంతంగా ఇస్లాంలో చేర్చడం కోసం కాదు.

**ఆయత్ నెం. 258-260, అనువాదం**

అనువాదం : (ఓ ప్రవక్తా !) అల్లాహ్ అతడికి అధికారం ఇచ్చాడని ఇబ్రాహీం (అ) తో అతని ప్రభువు విషయంలో జగడం పెట్టుకున్న వారి విషయం గురించి ఆలోచించలేదా ? ఇబ్రాహీం (అ) ''నా ప్రభువు బ్రతికిస్తాడు. మరియు మరణాన్ని ఇస్తాడు.'' అని అన్నప్పుడు వాడు, 'నేను కూడా ప్రాణాలు పోయగలను మరియు ప్రాణాలు తీయగలను'' అన్నాడు. తిరిగి ఇబ్రాహీం (అ) అన్నాడు. 'అల్లాహ్ సూర్యుడ్ని తూర్పు నుండి ఉదయింపచేస్తాడు. ఏదీ నువ్వు పడమటి నుండి ఉదయింప చెయ్యి చూద్దాం, ఇక ఆ తిరస్కారి గుడ్లప్పగించసాగాడు. అల్లాహ్ దుష్టులకు సన్మార్గం చూపడు 258. లేక ఆ వ్యక్తి పరిస్థితి - అతడు ఒక నగరం మీదుగా ప్రయాణించాడు. ఆ నగరం పై కప్పులతో పాటు కూలిపోయింది. మరణించిన తర్వాత అల్లాహ్ తిరిగి ఎలా బ్రతికిస్తాడు ? అనసాగాడు. అప్పుడు అల్లాహ్ అతడ్ని వంద ఏళ్ళ వరకూ మృతుడిగా చేశాడు. తిరిగి అతడ్ని లేపాడు. అతడ్ని 'నీవు ఎంత వ్యవధి వరకూ ఈ స్థితిలో వున్నావు. అని అడగ్గా ఒక రోజు లేక ఒక రోజు లోని కొంత భాగం ఉన్నానని చెప్పాడు. ''నీవు వంద ఏళ్ళు ఈ స్థితిలో వున్నావు. సరే నీ ఆహార పదార్థాలను చూడు. ఇవి ఇంత వరకు పాచిపోలేదు. నీ గాడిదను కూడా చూడు. ఇదంతా మేమెందుకు చేశామంటే ప్రజల కోసం నిన్ను ఒక నిదర్శనంగా చేయాలని. ఇక నీ గాడిద ఎముకల్ని చూడు. వాటిని మేము జోడించి లేపుతాము. దానిపై మాంసాన్ని ఏర్పాటు చేస్తాము. అని అన్నాడు. అల్లాహ్. అతడికి ఈ విషయాలు స్పష్టమయిన తర్వాత చెప్పసాగాడు. '' అల్లాహ్ ప్రతి దానిపై అధికారం కలిగి వున్నాడని నాకు బాగా తెలిసింది'' 259 మరియు ఇబ్రాహీం తన ప్రభువుతో, '' నా ప్రభూ ! నీవు మృతులను ఎలా బ్రతికిస్తావో నాకు చూపు'' అన్నాడు. అల్లాహ్ అడిగాడు. ''నీకు నమ్మకం లేదా ?'' ఇబ్రాహీం జవాబిచ్చాడు. ఎందుకు లేదు ఉంది కాని నా మానసిన సంతృప్తి కోసం. ''అల్లాహ్ సెలవిచ్చాడు.'' నాలుగు పక్షుల్ని తీసుకో వాటిని ముక్కలు ముక్కలు చేసి వాటిలోని ఒక్కో ముక్కను ఒక్కో కొండపై వుంచు. తర్వాత వాటిని పిలువు. అవి నీ దగ్గరకు పరుగెత్తుకు వస్తాయి. అల్లాహ్ ప్రతి దానిపై ఆధిక్యత గలవాడు, ప్రజ్ఞాశాలి అని తెలుసుకో.

أَلَمْ تَرَ إِلَى الَّذِي حَاجَّ إِبْرَاهِيمَ فِي
رَبِّهِ أَنْ آتَاهُ اللَّهُ الْمُلْكَ إِذْ قَالَ إِبْرَاهِيمُ رَبِّيَ
الَّذِي يُحْيِي وَيُمِيتُ قَالَ أَنَا أُحْيِي وَأُمِيتُ
قَالَ إِبْرَاهِيمُ فَإِنَّ اللَّهَ يَأْتِي بِالشَّمْسِ مِنَ الْمَشْرِقِ
فَأْتِ بِهَا مِنَ الْمَغْرِبِ فَبُهِتَ الَّذِي كَفَرَ وَ
اللَّهُ لَا يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ ۝ أَوْ كَالَّذِي مَرَّ
عَلَىٰ قَرْيَةٍ وَهِيَ خَاوِيَةٌ عَلَىٰ عُرُوشِهَا قَالَ أَنَّىٰ
يُحْيِي هَٰذِهِ اللَّهُ بَعْدَ مَوْتِهَا فَأَمَاتَهُ اللَّهُ مِائَةَ
عَامٍ ثُمَّ بَعَثَهُ قَالَ كَمْ لَبِثْتَ قَالَ لَبِثْتُ يَوْمًا
أَوْ بَعْضَ يَوْمٍ قَالَ بَلْ لَبِثْتَ مِائَةَ عَامٍ
فَانْظُرْ إِلَىٰ طَعَامِكَ وَشَرَابِكَ لَمْ يَتَسَنَّهْ وَانْظُرْ
إِلَىٰ حِمَارِكَ وَلِنَجْعَلَكَ آيَةً لِلنَّاسِ وَانْظُرْ إِلَى
الْعِظَامِ كَيْفَ نُنْشِزُهَا ثُمَّ نَكْسُوهَا لَحْمًا
فَلَمَّا تَبَيَّنَ لَهُ قَالَ أَعْلَمُ أَنَّ اللَّهَ عَلَىٰ كُلِّ شَيْءٍ
قَدِيرٌ ۝ وَإِذْ قَالَ إِبْرَاهِيمُ رَبِّ أَرِنِي كَيْفَ تُحْيِي
الْمَوْتَىٰ قَالَ أَوَلَمْ تُؤْمِنْ قَالَ بَلَىٰ وَلَٰكِنْ
لِيَطْمَئِنَّ قَلْبِي قَالَ فَخُذْ أَرْبَعَةً مِنَ الطَّيْرِ
فَصُرْهُنَّ إِلَيْكَ ثُمَّ اجْعَلْ عَلَىٰ كُلِّ جَبَلٍ
مِنْهُنَّ جُزْءًا ثُمَّ ادْعُهُنَّ يَأْتِينَكَ سَعْيًا وَاعْلَمْ
أَنَّ اللَّهَ عَزِيزٌ حَكِيمٌ ۝

**హితబోధకు సూత్రం :**

వివరణ : ప్రపంచంలో వివిధ రకాల వ్యక్తులు ఉన్నారు. వారిలో కొందరు సత్యప్రియులు, కొందరు ప్రాపంచిక వ్యామోహం కలవారు, తాత ముత్తాతల ఆచారాలను పట్టుకు వ్రేలాడేవారు, మనోకాంక్షల దాసులు వున్నారు. సత్యప్రియులయిన వారు రుజువు,ఆధారాలతో ఒక విషయం నిరూపించబడితే వారు వెంటనే దానిని అంగీకరిస్తారు. దాహంతో అలమటించే వాని ఎదుట నీరు ఉంచితే వెంటనే అతడు నీటిని తీసుకున్నట్లుగా. ఎందుకంటే అతడు నీటి కొసం వెతుకుతున్నాడు కనుక. ఇదే విధంగా సత్యాన్వేషణలో వున్న సత్యప్రియుడైన వ్యక్తి సత్యం ఎదుటికి రాగానే వెంటనే దాన్ని అంగీకరించాడు. ఇంకా సత్యాన్ని తిరస్కరించేవాడు సత్యాన్ని ద్వేషించేవాడు తప్పక సత్యాన్ని తిరస్కరిస్తాడు. అల్లాహ్ ఇటువంటి వారికి హితబోధ చేయడు. నమ్రూద్ రాజు విషయమూ అంతే నమ్రూద్ రాజు తానే దేవుడిగా ప్రకటించుకున్నాడు. ఇబ్రాహీం అన్నాడు. '' నా ప్రభువు సూర్యుడ్ని తూర్పు నుండి ఉదయింపజేస్తాడు. నీవు కూడ దైవానివే అయితే సూర్యుడ్ని పడమటి నుండి ఉదయింప చెయ్యి. నిండు దర్బారులో నమ్రూద్ నిరుత్తరుడయ్యాడు. అతడు జవాబివ్వలేక పోయాడు అంటే అతడు దైవం కాదనడానికి అదే రుజువు. అతడు ఒక మానవుడు మాత్రమే. అయితే నమ్రూద్ సత్యప్రియుడు కాదు. సత్యం అతని ఎదుట స్పష్టమయిపోయినప్పటికీ వాడు అంగీకరించలేదు. తాను దైవాన్నని ప్రకటించుకోసాగాడు. సత్యాన్ని స్పష్టం చేసిన వానిని అగ్నిలో పడవేయమని ఆజ్ఞాపించాడు.

**రెండవ మూడవ ఉదాహరణలు సత్యప్రియులకు సంబంధించినవి :**

ఒక విషయాన్ని గ్రహించడానికి సంతృప్తి కోరుతుండగా అల్లాహ్ వారికి సత్యాన్ని స్పష్ట పరచగా వారు వెంటనే సత్యాన్ని స్వీకరించారు. సంతృప్తి చెందారు. ఉజైర్ ఒక గ్రామాన్ని చూశారు. అది పూర్తిగా సర్వనాశనం అయిపోయింది. అల్లాహ్ ఈ పట్టణాన్ని తిరిగి శోభాయమానంగా ఎలా చేస్తాడు? తిరిగి ప్రజల రాకపోకల్ని ఎలా పునరుద్ధరిస్తాడు ? తిరిగి ఎలా జన బాహుళ్యాన్ని నివసింపజేస్తాడు ? అని ఆయన ఆలోచించాడు. అల్లాహ్ అతనికి మరణాన్నిచ్చాడు. వంద ఏళ్ళ తర్వాత తిరిగి అతన్ని బ్రతికించాడు. 'నీవు ఎన్నిసంవత్సరాల వరకు మరణించి పడి వున్నావు ? '' అని అడిగాడు. అతను ఆ జవాబిచ్చాడు. '' ఒక దినం లేక ఒక దినంలోని కొంత భాగం '' అల్లాహ్ అన్నాడు. '' నీవు వంద ఏళ్ళ వరకు మరణించి పడివున్నావు. అందుకు రుజువుగా నీ గాడిదను చూడు. అది చచ్చి, కుళ్ళి ఎముకలు మాత్రమే మిగిలిన అస్థిపంజరం, ఇంకా నీ భోజనం వైపు చూడు అది తాజాగానే వుంది. పాడైపోలేదు. తిరిగి అల్లాహ్ అన్నాడు. '' నీవు ఆ గాడిద ఎముకల వైపు చూడు. ఆ ఎముకల గూడు నిలబడింది. తిరిగి దాని పై మాంసం అమరింది. చర్మం పెరిగి వెంట్రుకలు మొలిచాయి. గాడిద బ్రతికింది. ఉజైర్ తన కళ్ళారా ఇదంతా చూసి పలికాడు. '' ఓ ప్రభూ! నీవు ప్రతి పనిని చేయగల శక్తి, మహత్తు కలవాడవని అంగీకరిస్తున్నాను. శిథిలమయిన ఈ గ్రామాన్ని మరొక సారి శోభాయమానం చేయగలవాడవు నీవే.

మూడవ ఉదాహరణ ఇబ్రాహీం (అ) కు సంబంధించినది. ఆయన అల్లాహ్‌తో ప్రభూ ! నీవు మృతుల్ని తిరిగి ఎలా బ్రతికిస్తావో నాకు చూపు అని కోరాడు. అల్లాహ్ పలికాడు. ''నాలుగు వేర్వేరు రకాల పక్షుల్ని తీసుకో, వాటిని ముక్కలు ముక్కలుగా చెయ్యి. ఆ ముక్కల్ని వేర్వేరు కొండల పై వుంచి వాటిని పిలువు. అవి తిరిగి బ్రతికి నీ దగ్గరకు ఎగిరి వస్తాయి. ఇలా జరగడాన్ని ప్రత్యక్షంగా చూసి ఇబ్రాహీం (అ) అన్నాడు. '' ఓ అల్లాహ్ ! నీవు అత్యంత ప్రజ్ఞాశాలివి.

ఈనాడు ప్రపంచంలో ప్రతి ఒక్కరి ఎదుటకు సత్యం వస్తోంది. సత్యప్రియులయిన వారు సత్యాన్ని స్వీకరిస్తున్నారు. సత్యాన్ని ఇష్టపడనివారు దానిని తిరస్కరిస్తున్నారు. అల్లాహ్ వేప చెట్టుకు చేదునిచ్చాడు. కనుక వేప చెట్టు చేదుగా వుంటుంది. అలాగే అల్లాహ్ మామిడి చెట్టుకు తియ్యదనం ఇచ్చాడు. కనుక మామిడి తియ్యగా వుంటుంది. నిమ్మకాయ కు అల్లాహ్ పులుపునిచ్చాడు. కనుక అది పుల్లగా వుంటుంది. ఇదే విధంగా అల్లాహ్ సత్యప్రియులకు హితబోధనిస్తున్నాడు. మనోకాంక్షల దాసులకు ప్రాపంచిక పరత్వం, కలవారికి అధర్మపరులకు అజ్ఞానాన్ని ఇస్తున్నాడు.

**ఆయత్ నెం. 260.**

ఆయత్ నెం. 260 కు దివంగత మౌలానా అబుల్ కలాం ఆజాద్ వ్యాఖ్యానం ఇలా వ్రాశారు. ''సత్యసందేశం వలన మృత జాతులు సజీవం కావటం అనాగరికులు మార్గభ్రష్ఠులయిన వ్యక్తులు, సుశిక్షితులయిన సమాజంగా మారిపోవడం, ఈ విషయంలో ఆ హితబోధ ఇబ్రాహీం (అ) పై స్పష్టమైంది.

ఆయన దేశం మరియు ఆయన దేశానికి బయట సత్యాన్ని స్వీకరించే స్తోమత కాన వచ్చే ఒక్క వర్గం కూడ లేనటువంటి యుగంలో హజ్రత్ ఇబ్రాహీం (అ) జన్మించారు. ఈ పరిస్థితిని చూసి ఆయన అన్నారు. ప్రభూ! ఈ మరణాన్ని జీవితంగా ఎందుకు మార్చివేస్తావు ?'' అందుకు అల్లాహ్ సత్యసందేశపు విప్లవాత్మక వాస్తవాన్ని, పక్షుల ఉదాహరణతో స్పష్టం చేశాడు. నీవు ఒక పక్షిని కొన్ని దినాల వరకు నీ దగ్గర వుంచుకొని, నీ పిలుపును వినేలా, నీవు పిలువగానే వచ్చేసేలా అది శిక్షణ పొందినప్పుడు, మార్గభ్రష్టుడు అనాగరికుడు అయిన మానవుడు సత్య సందేశకుని శిక్షణ వల్ల నీ పిలుపును వినే, దానికి జవాబు పలికేలా ప్రభావితుడు కాలేడా ?

1................ అలాగే అయింది. ఆ సత్యసందేశహరుడు. అనాగరికులు భ్రష్ట మార్గాన పడినవారికి యిచ్చిన శిక్షణ, మానవ చరిత్రలోనే అత్యంత గొప్ప విప్లవాన్ని తెచ్చింది. జాతులకు జాతులు, వంశాలకు వంశాలు ఇబ్రాహీం సందేశం విని తరలి వచ్చాయి. అంతేకాదు మూడు వేల సంవత్సరాల కన్నా ఎక్కువ కాలం గడిచిపోయింది. కాని నేటికి ప్రతి సంవత్సరం అసంఖ్యాక మానవ సమూహాలు ఈ సందేశాన్ని స్వీకరిస్తూ, ఉరుకులు పరుగులతో ఇబ్రాహీమ్ (అ) అనుచర వర్గంలో చేరిపోతున్నారు.

2............. అల్లాహ్ మృతప్రాయమైన జాతిని జాగృతం చెయ్యడానికి ఈ పద్ధతి చూపాడు. ఏ విధంగా పక్షులకు రోజూ గింజలు వేస్తు, వాటి పట్ల ఉదారంగా ప్రవర్తించినందు వల్ల అవి మనకు మచ్చిక అవుతాయో, మన ఒక్క పిలుపుతో అవి మన దగ్గరకు ఎగిరి వస్తాయో, అదే విధంగా తిరస్కారులయిన జాతులతో ఉదారంగా మెలగి, వాటికి సేవ చేసి, వారికి విద్యాశిక్షణలను గరపి, వారిని ఆదరిస్తే ఆ జాతులు మన వైపుకు మరలగలవు. దైవ ప్రవక్త (స.అ.సం.) నైతికత కారణంగా ఎందరో ప్రభావితులయ్యారు. సహాబాక్రామ్ సద్ వ్యవహారణ కారణంగా చాలా మంది ముస్లింలయ్యారు. ఉలేమాల విద్యాశిక్షణల వల్ల ఎందరో (తౌహీద్) ఏకేశ్వరోపాసన అవలంబించారు. ఈనాడు క్రైస్తవ పండితులు తమ సద్ వ్యవహారణ, సేవాభావం ద్వారా లక్షలాది మందిని తమ వైపుకు మరలుస్తున్నారు. క్రైస్తవులు ఆఫ్రికా అడవులలో మానవులు పశుప్రాయులుగా జీవిస్తున్న చోటికి మొదటి సారిగా ప్రచారానికి వెళ్ళినప్పుడు, నరమాంస భక్షకులు వారిని చీల్చి భక్షించారు. తర్వాత క్రమంగా వీరు వారికి భోజన పదార్థాలు యిచ్చి, వారి పట్ల మంచితనంతో వ్యవహరించినందువల్ల, ఆ అడవి మనుషులు వీరికి చేరువ అయ్యారు. క్రైస్తవులు అక్కడ స్కూళ్ళు కాలేజీలు, ఆస్పత్రులు స్థాపించారు. అక్కడి వారిని క్రమశిక్షణ గల వారిగా మార్చారు. తమ సద్ వ్యవహారణ నైతిక నడవడిక ద్వారా లక్షలాది మందిని క్రైస్తవులుగా చేయడంలో విజయం సాధించారు.

ఆయత్ నెం. **261-269**

అనువాదం : దైవ మార్గంలోతమ సొమ్మును ఖర్చు చేసేవారి ఉదాహరణ ఇలా వుంది. ఒక గింజను నాటితే ఏడు వెన్నులు పండి, ఒక్కో వెన్నులో వంద గింజలు వుంటాయి. అల్లాహ్ తాను కోరిన వారికి అంతకన్నా ఎక్కువ ప్రతిఫలం ఇస్తాడు. అల్లాహ్ గొప్పగా ప్రసాదిస్తాడు. సర్వం తెలిసిన వాడు **261**. అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసినవారు, ఖర్చు చేసిన తరువాత చేసిన మేలు చాటుకోని వారికి, దుఃఖం కలిగించని వారికి, వారి ప్రతిఫలం పుణ్యంవారి ప్రభువు వద్ద వుంది. వారికి ఎటువంటి భయం కాని విచారం కాని కలుగవు. **262**. మంచి మాట పలకటం ఇతరులను క్షమించడం, దానం చేసిన తరువాత బాధపెట్టిన దానికన్నా ఉత్తమం. అల్లాహ్ నిరపేక్షాపరుడు మృదుస్వభావి **263**.

విశ్వాసులారా ! ఉపకారం చాటుకుని, కష్టం కలిగించి తన సొమ్మును ప్రజల ముందు ప్రదర్శనా బుద్ధితో ఖర్చు చేసే, అల్లాహ్ పై అంతిమ దినం పై విశ్వాసం లేని వాడి వలె తమ దానాన్ని నాశనం చేసుకోకండి. దాని ఉదాహరణ ఇలా వుంది. ఒక నున్నటి రాయి ఉంది. దాని క్రింది మట్టి వుంది. తరువాత దాని పై భారీ వర్షం కురవగా మట్టి అంతా కొట్టుకు పోయింది. రాయి మాత్రం మిగిలిపోయింది. ఆ ప్రదర్శనాబుద్ధికలవారు సంపాదించిన దాని నుండి వారి చేతికి ఏమీ దక్కలేదు. అల్లాహ్ తిరస్కారులకు సన్మార్గం చూపడు. **264**. తమ సొమ్మును దైవానుగ్రహం కోరి సంతోషంతో, నమ్మకంతో ఖర్చుచేసే వారి ఉదాహరణ ఎత్తయిన భూభాగంలోని తోటలాంటిది. భారీ వర్షం కురిస్తే అది రెట్టింపు పంటనిస్తుంది. ఒక వేళ వర్షం కురువక పోయినా దానికి నీటి తుంపరలే చాలు. అల్లాహ్ మీరు చేస్తున్న దాన్ని చూస్తున్నాడు. **265** మీలో ఎవరికయినా ఖర్జూరం, ద్రాక్ష

مَثَلُ الَّذِيْنَ يُنْفِقُوْنَ
اَمْوَالَهُمْ فِىْ سَبِيْلِ اللّٰهِ كَمَثَلِ حَبَّةٍ اَنْۢبَتَتْ سَبْعَ
سَنَابِلَ فِىْ كُلِّ سُنْۢبُلَةٍ مِّائَةُ حَبَّةٍ ؕ وَاللّٰهُ يُضٰعِفُ
لِمَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ ۝ اَلَّذِيْنَ يُنْفِقُوْنَ
اَمْوَالَهُمْ فِىْ سَبِيْلِ اللّٰهِ ثُمَّ لَا يُتْبِعُوْنَ مَآ اَنْفَقُوْا
مَنًّا وَّلَآ اَذًى ۙ لَّهُمْ اَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ ۚ وَلَا
خَوْفٌ عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ ۝ قَوْلٌ مَّعْرُوْفٌ
وَّمَغْفِرَةٌ خَيْرٌ مِّنْ صَدَقَةٍ يَّتْبَعُهَآ اَذًى ؕ وَاللّٰهُ
غَنِىٌّ حَلِيْمٌ ۝ يٰۤاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوْا لَا تُبْطِلُوْا
صَدَقٰتِكُمْ بِالْمَنِّ وَالْاَذٰى ۙ كَالَّذِىْ يُنْفِقُ
مَالَهٗ رِئَآءَ النَّاسِ وَلَا يُؤْمِنُ بِاللّٰهِ وَالْيَوْمِ الْاٰخِرِ ؕ
فَمَثَلُهٗ كَمَثَلِ صَفْوَانٍ عَلَيْهِ تُرَابٌ فَاَصَابَهٗ
وَابِلٌ فَتَرَكَهٗ صَلْدًا ؕ لَا يَقْدِرُوْنَ عَلٰى شَىْءٍ
مِّمَّا كَسَبُوْا ؕ وَاللّٰهُ لَا يَهْدِى الْقَوْمَ الْكٰفِرِيْنَ ۝
وَمَثَلُ الَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمُ ابْتِغَآءَ مَرْضَاتِ
اللّٰهِ وَتَثْبِيْتًا مِّنْ اَنْفُسِهِمْ كَمَثَلِ جَنَّةٍ ۢ بِرَبْوَةٍ
اَصَابَهَا وَابِلٌ فَاٰتَتْ اُكُلَهَا ضِعْفَيْنِ ۚ فَاِنْ لَّمْ
يُصِبْهَا وَابِلٌ فَطَلٌّ ؕ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ۝
اَيَوَدُّ اَحَدُكُمْ اَنْ تَكُوْنَ لَهٗ جَنَّةٌ مِّنْ نَّخِيْلٍ وَّ
اَعْنَابٍ تَجْرِىْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ ۙ لَهٗ فِيْهَا
مِنْ كُلِّ الثَّمَرٰتِ ۙ وَاَصَابَهُ الْكِبَرُ وَلَهٗ ذُرِّيَّةٌ
ضُعَفَآءُ ۖ فَاَصَابَهَآ اِعْصَارٌ فِيْهِ نَارٌ فَاحْتَرَقَتْ ؕ
كَذٰلِكَ يُبَيِّنُ اللّٰهُ لَكُمُ الْاٰيٰتِ لَعَلَّكُمْ تَتَفَكَّرُوْنَ ۝

يَآيُّهَا الَّذِيْنَ اٰمَنُوْٓا اَنْفِقُوْا مِنْ طَيِّبٰتِ مَا كَسَبْتُمْ
وَمِمَّآ اَخْرَجْنَا لَكُمْ مِّنَ الْاَرْضِ ۪ وَلَا تَيَمَّمُوا
الْخَبِيْثَ مِنْهُ تُنْفِقُوْنَ وَلَسْتُمْ بِاٰخِذِيْهِ اِلَّآ اَنْ
تُغْمِضُوْا فِيْهِ ؕ وَاعْلَمُوْٓا اَنَّ اللّٰهَ غَنِيٌّ حَمِيْدٌ ۝٢٦٧
اَلشَّيْطٰنُ يَعِدُكُمُ الْفَقْرَ وَيَاْمُرُكُمْ بِالْفَحْشَآءِ ۚ
وَاللّٰهُ يَعِدُكُمْ مَّغْفِرَةً مِّنْهُ وَفَضْلًا ؕ وَاللّٰهُ
وَاسِعٌ عَلِيْمٌ ۝٢٦٨ يُّؤْتِي الْحِكْمَةَ مَنْ يَّشَآءُ ۚ وَمَنْ
يُّؤْتَ الْحِكْمَةَ فَقَدْ اُوْتِيَ خَيْرًا كَثِيْرًا ؕ وَمَا
يَذَّكَّرُ اِلَّآ اُولُوا الْاَلْبَابِ ۝٢٦٩

పళ్ళతోట ఒకటి ఉండి అందులో అన్ని రకాల పండ్లు పండుతూ వుంటే, అతడికి వృద్ధాప్యం వచ్చి అతని సంతానం చిన్నవారూ బలహీనులు అయితే (ఆ పరిస్థితులలో) ఆ తోటను అగ్నికీలలు చుట్టు ముట్టి ఆ తోటను మాడ్చివేయడాన్ని మీలో ఎవరయినా ఇష్టపడతారా ? అల్లాహ్ ఇదే విధంగా మీ కొరకు తమ ఆయత్‌లను వివరిస్తున్నాడు. తద్వారా మీరు ఆలోచించాలని, 266 విశ్వాసులారా ? మీరు సంపాదించినదాని నుండి, ఇంకా మేము మీ కోసం భూమి నుండి పండించిన దాని నుండి మంచి వాటిని అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయండి. ఏదైనా చెడు వస్తువును ఖర్చు చేసే ప్రయత్నం చేయకండి. అదే వస్తువును మీరు ఎవరయినా ఇస్తే ఎంతమాత్రం తీసుకోరుగదా, కళ్ళు మూసుకుంటే తప్ప. అల్లాహ్ నిరపేక్షాపరుడని, సుగుణాలు కలవాడనీ తెలుసుకోండి. 267. షైతాను మిమ్మల్ని పేదరికంతో భయపెడతాడు. అశ్లీల కార్యాలు చేయమని మిమ్మల్ని ఆజ్ఞాపిస్తాడు. అయితే అల్లాహ్ మిమ్మల్ని తన అనుగ్రహం. మోక్షం పట్ల ఆశాభావం కలిగిస్తున్నాడు. అల్లాహ్ ఎంతో విశాలత్వం కలవాడు. ఎరిగిన వాడూను. 268. ఆయన తాను కోరిన వారికి చాకచక్యాన్ని ప్రసాదిస్తాడు దివ్యజ్ఞానం లభించిన వానికి గొప్ప సంపద చేతికి వచ్చినట్లే. ఈ మాటల ద్వారా విజ్ఞులు మాత్రమే గుణపాఠం గ్రహిస్తారు. 269.

వివరణ : మునుపటి ఆయతులలో అల్లాహ్ ప్రజలలో రెండు గ్రూపులున్నాయని, ఒకటి. అల్లాహ్ మిత్రులు అంటే విశ్వాసులు, రెండు షైతాను మిత్రులు అంటే తిరస్కారులు అనీ, అల్లాహ్ విశ్వాసులకు హితబోధ లభించే మార్గాన్ని చూపుతాడు. షైతాను తిరస్కారులకు అజ్ఞాన మార్గాన్ని చూపుతాడని పేర్కొనబడింది.

ఈ ఆయతులు హజ్రత్ ఉస్మాన్ గనీ (రజి) మరియు హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ ఔఫ్ (రజి) గారలను శ్లాఘిస్తూ అవతరించబడ్డాయి. తబూక్ యుద్ధ సందర్భంగా హజ్రత్ ఉస్మాన్ గనీ (రజి) వెయ్యి ఒంటెలను వాటిపై నున్న వస్తు సంబారాలతో సహా దైవ ప్రవక్త (సఅసం) కు సమర్పించారు. అది ఆర్థికంగా చాలా గడ్డుకాలం. ఈ సందర్భంగా దైవ ప్రవక్త (సఅసం) సంతోషించి ఇలా అన్నారు. '' ఈ రోజు నుండి ఉస్మాన్ గనీ (రజి) ను ఏ వస్తువూ నష్టం కలిగించజాలదు. అంటే అల్లాహ్ ఆయన పాపాలను మన్నించి వేస్తాడు.

ఇదే విధంగా హజ్రత్ అబ్దుర్రహ్మాన్ బిన్ఔఫ్ (రజి) తబూక్ యుద్ధం సందర్భంగా నాలుగు వేల దిర్హములు దైవ ప్రవక్త (సఅసం) కు సమర్పించారు.''దైవ ప్రవక్తా ! నా దగ్గర మొత్తం 8 వేల దిర్హములు ఉంటే అందులో నాలుగు వేల దిర్హములు భార్యాబిడ్డల కోసం ఉంచుకొని, నాలుగువేల దిర్హములు అల్లాహ్‌కు అప్పుగాయిచ్చాను'' అన్నారు. జవాబుగా దైవ ప్రవక్త (సఅసం) పలికారు''. నీవు దైవ మార్గంలో ఖర్చు చేసిన మరియు నీవు నీ కోసం ఉంచుకున్న ధనంలో అల్లాహ్ సమృద్ధి కలిగించుగాక !'' (సఫ్వతు తఫాసీర్) దైవ ప్రవక్త (సఅసం) సెలవిచ్చారు. ''అల్లాహ్ పవిత్రమయిన సొమ్మునే స్వీకరిస్తాడు,''

**ఆయత్ 261 వివరణ :**

తన పవిత్ర ధనంతో ఒక ఖర్జూరం పరిమాణంలో దానం చేస్తే అల్లాహ్ దానిని స్వయంగా స్వీకరిస్తాడు. నీవు నీ దూడను వికాసపర్చినట్లే. దానిని వికాస పరుస్తాడు. చివరికి అది పర్వతానికి సమానంగా అయిపోతుంది. (బుఖారీ) దైవ ప్రవక్త (సఅసం) సెలవిచ్చారు.''మూడు

రకాల వ్యక్తులతో అల్లాహ్ అంతిమ దినం నాడు సంభాషించడు. వారి వంక కారుణ్య పూరితంగా చూడడు. వారిని పవిత్రులను చేయడు. వారిలో ఒకడు దానం చేసి ఉపకారం చాటుకునే వాడు, రెండవ వాడు తన అధోవస్త్రాన్ని (అంగీ లేక పైజామా) వ్రేలాడేలా ధరించేవాడు. మూడవ వాడు అసత్య ప్రమాణం చేసి తన సొమ్మును విక్రయించేవాడు. (ముస్లిం).

దైవ ప్రవక్త (సఅసం) ఇలా అన్నారని హజ్రత్ అబూహురైరా (రజి) ఉల్లేఖించారు. ''ఆదంకుమారుని సత్కార్యాన్ని అల్లాహ్ పెంచివేస్తాడు. ఒక పుణ్యం పదిరెట్ల నుండి ఏడు వందల రెట్లు వరకూ పెరుగుతుంది''. (సహీహైన్)

ఇబ్నె మసూద్ (రజి) ఉల్లేఖనంలో ఇలా ఉంది. ''ఒక వ్యక్తి ఒక ఒంటెను తీసుకుని దైవ ప్రవక్త (సఅసం.) దగ్గరకు వచ్చాడు. నేను దీనిని అల్లాహ్ మార్గంలో ఇస్తున్నానని చెప్పాడు. అందుకు దైవ ప్రవక్త (సఅసం) ఇలా చెప్పారు. ''ఇందుకు బదులుగా అల్లాహ్ నీకు అంతిమ దినం నాడు ఏడు వందల ఒంటెలు ఇస్తాడు.'' (అహ్మద్, ముస్లిం, నసాయి. హాకిమ్).

**ఆయత్ నెం 262 వివరణ :**

1. హజ్రత్ ఉమర్ (రజి) సెలవిచ్చారు. ''ఒక ధనవంతుని ఉదాహరణ చూడండి. అతడు విధేయతతో సత్కార్యాలు చేస్తూ ఉంటాడు. అల్లాహ్ (అతడ్ని పరీక్షించడానికి) షైతాన్‌ని పంపుతాడు. అతడు షైతాను కారణంగా దుష్కార్యాలు చేయనారంభిస్తాడు. చివరకు (అతడి అన్ని) సత్కార్యాలు వృధా అయిపోతాయి. (సహీబుఖారి, కితాబుత్తఫ్సీర్)

2. దైవ ప్రవక్త (సఅసం) సెలవిచ్చారు. ప్రఖ్యాతి చెందిన ఏ సత్కార్యాన్నీ అల్పమయినదిగా భావించకు. చివరకు నీ సోదరునితో తలదించుకుని కలుసుకోవడం అయినా (సహీముస్లిం-కితాబుల్ బిర్).

మంచిమాట పలకటం కూడ పుణ్యమే (ముస్లిం, కితాబుజ్జకాత్).

హజ్రత్ బరా బిన్ ఆజిబ్ (రజి) సెలవిస్తున్నారు.''ఈ ఆయత్ మా అన్సారుల వర్గం విషయంలో అవతరించబడింది. మేము ఖర్జూరం వాళ్ళము. మాలోని ప్రతి ఒక్కడు తన దగ్గరున్న దాన్ని బట్టి ఖర్జూరాలు తెచ్చేవాడు. ఒకరు ఒక గుత్తు అయితే మరొకడు రెండు గుత్తులు వాటిని మస్జిద్‌లో వ్రేలాడగట్టేవారు. అరుగు వారి (అహలె సుఫ్ఫ) వద్ద తినడానికి ఏమీ ఉండేది కాదు. వారిలో లోపలికి వచ్చిన వాడు లాఠీతో ఆ గుత్తులను విదిల్చేవాడు. పండిన, ఎండిన ఖర్జూరాలు క్రింద పడితే వాటిని అతడు తినేవాడు. పుణ్యం సంపాదించాలన్న కోరిక లేనివాడు. నాసిరకం గుత్తులను తెచ్చేవాడు. అందులో పనికిరాని ఖర్జూరాలు ఉండేవి. అప్పుడు ఈ ఆయత్ అవతరించింది ''లాతయమ్మముల్ ఖబీస'' ఆ తర్వాత ప్రతి ఒక్కడూ మంచి ఖర్జూరాలనే తీసుకురాసాగారు. (తిర్మిజి, ఇబ్ను మాజ, హాకిమ్, బైహఖీ)

**ఆయత్ 269 :** యూతిల్ హిక్మత మయ్యషాఉ. హజ్రత్ అబ్దుల్లా బిన్ మస్ ఊద్ (రజి) ఉల్లేఖిస్తున్నారు.)

నేను దైవ ప్రవక్త (సఅసం.) చెబుతుండగా విన్నాను. '' అసూయ రెండు వస్తువులపై ధర్మ సమ్మతం'' ఒక వ్యక్తి కి అల్లాహ్ సంపదనిస్తే, అతడు దానిని దైవ మార్గంలో విరివిగా ఖర్చు చేస్తూ వుంటే, అల్లాహ్, విద్యను, జ్ఞానాన్ని ఇస్తే దాని ప్రకారం అతడు ప్రజల మధ్య తీర్పులు చేస్తూ వుంటే ఇంకా వారికి దాని శిక్షణను ఇస్తూ వుంటే. (బుఖారీ, ముస్లిం).

**ఆయత్ 270 నుండి 274 వరకు**

**అనువాదం :**

అల్లాహ్ మార్గంలో ఏమి ఖర్చు చేసినా ఏదయినా మొక్కుకున్నా అల్లాహ్ దానిని బాగా ఎరుగు. దుష్టులకు సహాయకుడు ఎవరూ లేరు. 270 నీవునీ దానాలను వ్యక్త పరచినా మంచిదే కాని చాటుగా పేదలకు ఇస్తే అది నీకు ఎంతో మేలు (ఇటువంటి దానం) నీ పాపాలెన్నింటినో దూరం చేస్తుంది. నీవు ఏ పనులు చేసినా అల్లాహ్ వాటిని పూర్తిగా ఎరుగును. 271. ప్రజలను సన్మార్గం వైపుకు మరల్చడం (ఓ ప్రవక్తా) నీ బాధ్యత కాదు. పైగా అల్లాహ్ యే తాను కోరనిన వారికి సన్మార్గం చూపుతాడు. నీవు ఖర్చు చేసే ధనం ఏదయినా అది నీ కోసమే. నీవు ఖర్చు చేస్తున్నది దైవానుగ్రహం కోసమే. నీవు ఖర్చు చేసే సిరిసంపదలకు పూర్తి ప్రతి ఫలం నీకు ఇవ్వబడుతుంది. నీ హక్కు దోచుకోబడదు. 272. ఈ దానాలు దైవ మార్గంలో పడిపోయి (తమ ఉపాధి కోసం) ధరణిలో తిరుగాడజాలని వారి కోసం, వారు చేయి జాపని కారణంగా, వారిని ఎరుగని వారు వారిని సంపన్నులుగానే భావిస్తారు. వారి వదనాలను చూసి వారి స్థితిని మీరు గుర్తించగలరు. వారు ప్రజలను చుట్టుముట్టి అర్థించరు. వారి కోసం నీవు ఏమి ఖర్చు చేసినా అల్లాహ్ దానిని తప్పక తెలుసుకుంటాడు. 273. రాత్రింబగళ్ళు. బహిరంగంగానూ, గుప్తంగానూ తమ సొమ్ము ఖర్చు చేసే వారికి అందుకు ప్రతిఫలం వారి ప్రభువు నుండి తప్పక లభిస్తుంది. ఇటువంటి వారికి భయం కానీ విచారం గానీ కలుగవు. 274.

وَمَآ اَنْفَقْتُمْ
مِّنْ نَّفَقَةٍ اَوْ نَذَرْتُمْ مِّنْ نَّذْرٍ فَاِنَّ اللّٰهَ
يَعْلَمُهٗ ؕ وَمَا لِلظّٰلِمِيْنَ مِنْ اَنْصَارٍ ۝ اِنْ تُبْدُوا
الصَّدَقٰتِ فَنِعِمَّا هِىَ ۚ وَاِنْ تُخْفُوْهَا وَتُؤْتُوْهَا
الْفُقَرَآءَ فَهُوَ خَيْرٌ لَّكُمْ ؕ وَيُكَفِّرُ عَنْكُمْ مِّنْ
سَيِّاٰتِكُمْ ؕ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرٌ ۝ لَيْسَ
عَلَيْكَ هُدٰٮهُمْ وَلٰكِنَّ اللّٰهَ يَهْدِىْ مَنْ يَّشَآءُ ؕ
وَمَا تُنْفِقُوْا مِنْ خَيْرٍ فَلِاَنْفُسِكُمْ ؕ وَمَا تُنْفِقُوْنَ
اِلَّا ابْتِغَآءَ وَجْهِ اللّٰهِ ؕ وَمَا تُنْفِقُوْا مِنْ خَيْرٍ
يُّوَفَّ اِلَيْكُمْ وَاَنْتُمْ لَا تُظْلَمُوْنَ ۝ لِلْفُقَرَآءِ
الَّذِيْنَ اُحْصِرُوْا فِىْ سَبِيْلِ اللّٰهِ لَا يَسْتَطِيْعُوْنَ
ضَرْبًا فِى الْاَرْضِ يَحْسَبُهُمُ الْجَاهِلُ اَغْنِيَآءَ مِنَ
التَّعَفُّفِ ۚ تَعْرِفُهُمْ بِسِيْمٰهُمْ ۚ لَا يَسْـَٔلُوْنَ النَّاسَ اِلْحَافًا ؕ
وَمَا تُنْفِقُوْا مِنْ خَيْرٍ فَاِنَّ اللّٰهَ بِهٖ عَلِيْمٌ ۝
اَلَّذِيْنَ يُنْفِقُوْنَ اَمْوَالَهُمْ بِالَّيْلِ وَالنَّهَارِ سِرًّا وَّ
عَلَانِيَةً فَلَهُمْ اَجْرُهُمْ عِنْدَ رَبِّهِمْ ۚ وَلَا خَوْفٌ
عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُوْنَ ۝

**వివరణ :** మునుపటి ఆయతులలో అల్లాహ్ నిరంతరం సత్కార్యాలలో సొమ్ము వినియోగించడాన్ని ప్రోత్సహిస్తూ ఉన్నాడు. ప్రత్యేకించి జిహాద్ మరియు ఇస్లాం ఔన్నత్యం కోసం. ఇప్పుడు ఈ ఆయతులలో దాన ధర్మాలను గుప్తంగా నిరుపేదలకు యివ్వడం చాలా ఉత్తమం. అంటే ఎక్కువ పుణ్యం. ప్రతిఫలం అన్న విషయం తెలుపుతున్నాడు.

270 ఇంకా మీ పాపాలు కూడా క్షమించబడతాయి. మరియు అల్లాహ్ దానిని ఎరిగి వున్నాడు.

హజ్రత్ అబ్దుల్లా బిన్ ఉమర్ (రజి) తెలియ జేస్తున్నారు. దైవ ప్రవక్త (సఅసం) మమ్మల్ని మొక్కుకోవడం గురించి వారించారు. ఇంకా సెలవిచ్చారు. ''మొక్కుబడి అల్లాహ్ అదృష్టాన్ని ఏ మాత్రం మార్చజాలదు. అయితే ఈ విధంగా పిసినారి నుండి కొంత సొమ్ము తీసుకోబడుతుంది. (బుఖారీ) 271 హజ్రత్ అబూహురైరా (రజి) ఉల్లేఖించారు. ఏడు రకాల వ్యక్తులకు అల్లాహ్ అంతిమ దినాన తన పీఠం (అర్ష్) క్రింద చోటిస్తాడు. ఆ రోజు మరేటువంటి నీడా వుండదు. వారిలో దానం చేసే దాన్ని గుప్తంగా వుంచిన మనిషి కూడా వుంటాడు. అతడు కుడి చేతితో ఏమి ఖర్చు చేశాడో ఎడమ చేతికి తెలియదు. (సహీహైన్)

**ఆయత్ 275 నుండి 281 వరకు**

**అనువాదం :**

వడ్డీ తినేవారు, షైతాన్ ప్రభావం వల్ల పిచ్చిపట్టిన వారిలాగా నిలబడివుంటారు. ఈ శిక్ష వారికి లభించడానికి కారణం వారు క్రయ విక్రయాలు కూడా వడ్డీయే కదా అనేవారు. వాస్తవానికి అల్లాహ్ క్రయ విక్రయాలను హలాల్ ( ధర్మసమ్మతంగా), వడ్డీని హరామ్ ( ధర్మ వ్యతిరేకమయినది) గా నిర్ణయించాడు. ఈ ఆదేశం లభించిన వారు వడ్డీ తీసుకోవడం మానివేశారు. ఇంతకు మునుపు వడ్డీ తిన్నదేదో తిన్నారు. వారి వ్యవహారం అల్లాహ్ కు అప్పచెప్పబడింది. కాని ( స్పష్టమయిన ఆదేశాలు వచ్చిన తర్వాత కూడ) వడ్డీ తిన్న వారే నరక వాసులు, అందులో వారు శాశ్వతంగా వుంటారు. **275** అల్లాహ్ వడ్డీని తరిగిపోయేలా చేస్తాడు. దానాలను పెరిగేలా చేస్తాడు. కృతఘ్నుడు, దురాచారి అయిన వాడిని అల్లాహ్ యిష్టపడడు **276** . అయితే విశ్వసించిన వారు, మంచి పనులు చేసిన వారు, నమాజును స్థాపిస్తూ వుండిన వారు, జకాత్‌ను చెల్లిస్తూ వుండిన వారి పుణ్యం, ప్రతిఫలం వారి ప్రభువు దగ్గర వుంది. వారికి ఎటువంటి భయం కాని, విచారం గాని వుండవు. **277.** విశ్వాసులారా! అల్లాహ్‌కు భయపడుతూ వుండండి. మీరు గనక నిజమయిన విశ్వాసులు అయితే మిగిలి వున్న వడ్డీని వదలి వేయండి. **278** మీరు గనక ఇలా చేయకపోతే అల్లాహ్‌తో ఆయన ప్రవక్తతో పోరాటానికి సిద్ధంకండి. మీరు గనుక వడ్డీ నుండి తౌబా చేసినట్లయితే మీరు మీ అసలు సొమ్ముకు హక్కుదారులు. మీరు జులుం చేయకండి. మీ పైనా జులుం చేయబడకూడదు. **279** ఒకవేళ అప్పుల పాలయిన వ్యక్తి లేమికి గురి అయి వుంటే అతడికి అతని పరిస్థితి చక్కబడే వరకూ వ్యవధి నివ్వండి. అసలు సొమ్మునుదానం చేస్తే అది మీకు ఎంతో ఉత్తమం. మీరే గనుగ గ్రహించినట్లయితే. **280** అల్లాహ్ ఎదుట మీరు హాజరు పర్చబడే దినానికి భయపడండి.

الَّذِينَ يَأْكُلُونَ
الرِّبَا لَا يَقُومُونَ إِلَّا كَمَا يَقُومُ الَّذِي يَتَخَبَّطُهُ
الشَّيْطَانُ مِنَ الْمَسِّ ۚ ذَٰلِكَ بِأَنَّهُمْ قَالُوا إِنَّمَا
الْبَيْعُ مِثْلُ الرِّبَا ۗ وَأَحَلَّ اللَّهُ الْبَيْعَ وَحَرَّمَ الرِّبَا ۚ
فَمَن جَاءَهُ مَوْعِظَةٌ مِّن رَّبِّهِ فَانتَهَىٰ فَلَهُ مَا
سَلَفَ وَأَمْرُهُ إِلَى اللَّهِ ۖ وَمَنْ عَادَ فَأُولَٰئِكَ
أَصْحَابُ النَّارِ ۖ هُمْ فِيهَا خَالِدُونَ ﴿٢٧٥﴾ يَمْحَقُ اللَّهُ الرِّبَا
وَيُرْبِي الصَّدَقَاتِ ۗ وَاللَّهُ لَا يُحِبُّ كُلَّ كَفَّارٍ أَثِيمٍ ﴿٢٧٦﴾
إِنَّ الَّذِينَ آمَنُوا وَعَمِلُوا الصَّالِحَاتِ وَأَقَامُوا الصَّلَاةَ
وَآتَوُا الزَّكَاةَ لَهُمْ أَجْرُهُمْ عِندَ رَبِّهِمْ وَلَا خَوْفٌ
عَلَيْهِمْ وَلَا هُمْ يَحْزَنُونَ ﴿٢٧٧﴾ يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا
اتَّقُوا اللَّهَ وَذَرُوا مَا بَقِيَ مِنَ الرِّبَا إِن كُنتُم
مُّؤْمِنِينَ ﴿٢٧٨﴾ فَإِن لَّمْ تَفْعَلُوا فَأْذَنُوا بِحَرْبٍ مِّنَ
اللَّهِ وَرَسُولِهِ ۖ وَإِن تُبْتُمْ فَلَكُمْ رُءُوسُ أَمْوَالِكُمْ
لَا تَظْلِمُونَ وَلَا تُظْلَمُونَ ﴿٢٧٩﴾ وَإِن كَانَ ذُو
عُسْرَةٍ فَنَظِرَةٌ إِلَىٰ مَيْسَرَةٍ ۚ وَأَن تَصَدَّقُوا خَيْرٌ
لَّكُمْ ۖ إِن كُنتُمْ تَعْلَمُونَ ﴿٢٨٠﴾ وَاتَّقُوا يَوْمًا تُرْجَعُونَ
فِيهِ إِلَى اللَّهِ ۖ ثُمَّ تُوَفَّىٰ كُلُّ نَفْسٍ مَّا كَسَبَتْ
وَهُمْ لَا يُظْلَمُونَ ﴿٢٨١﴾

అక్కడ ప్రతి వ్యక్తికీ తన కర్మల ఫలం పూర్తిగా దొరుకుతుంది. ఎవరిపైనా ఏ మాత్రమూ జులుం చేయబడదు. **281.**

**వివరణ :** మునుపటి ఆయతులలో అల్లాహ్, హలాల్ మరియు పవిత్రవంతమయిన సంపాదన నుండి ఖర్చు చేయమని ఆదేశించాడు. ఇపుడు ఈ ఆయతులలో వడ్డీ గురించి ప్రస్తావిస్తున్నాడు. వడ్డీ సంపాదన హరామ్ అనీ హరామ్ వస్తువును అల్లాహ్ స్వీకరించడని, వడ్డీ తినే వాని నమాజ్, ఉపవాసం, హజ్ మరియు జకాత్ ఇంకా ఎటువంటి సదాచరణ కూడ అంగీకరించబడదని, కాబట్టి వడ్డీ నుండి రక్షణ పొందండి, అనీ బోధిస్తున్నాడు.

ఇది ఎంతటి కఠినమైన నిషేధమంటే మరేనేరానికి పాల్పడినా ఇటువంటి శిక్ష లేదు. అందుచేత హ(జత్ అబ్దుల్లా బిన్ అబ్బాస్ (రజి) చెప్పారు. ఇస్లామీ దేశంలో వడ్డీని మానుకోవడానికి ఇష్టపడని వ్యక్తి చేత తౌబా చేయించడం అప్పటి ఖలీఫా బాధ్యత. మానుకోని పక్షంలో అతడికి శిరచ్ఛేదం చేయించాలి. (ఇబ్నె కసీర్)

**ఆయత్ 281 :** ఇది ఖుర్ఆనె కరీమ్‌లో దైవ ప్రవక్త (సఅసం) పై అవతరించిన ఆఖరు ఆయత్. ఆ తర్వాత కొన్ని దినాలకే ఆయన (సఅసం) పరమపదించారు (ఇబ్నె కసీర్) బుఖారీ షరీఫ్‌లోని హదీసులో దైవ ప్రవక్త (సఅసం) సెలవిచ్చారు. ''ఈ రోజు రాత్రి ఇద్దరు మనుష్యుల్ని చూశాను. వాళ్ళు నా దగ్గరకు వచ్చారు. నన్ను బైతుల్ మక్దిస్ వరకూ తీసుకువెళ్ళారు. తర్వాత మేము ముందుకు సాగాము. ఒక చోట రక్తపు నదిని చూశాము. అందులో ఒక వ్యక్తి వున్నాడు. ఒడ్డున మరో వ్యక్తి ఉన్నాడు. నదిలో వున్న వ్యక్తి బయటికి రావాలని ప్రయత్నిస్తుంటే ఒడ్డున వున్న వ్యక్తి అతడి ముఖంపై రాయితో కొట్టేవాడు. ఆ దెబ్బకు అతడు నదిలో పడిపోయేవాడు. దైవ ప్రవక్త (సఅసం) ఈ వింత సంఘటన గురించి తన వెంట వచ్చినఇద్దరి (దైవదూతల)ని వాకబు చేశారు. వారు తెలిపారు.''. నెత్తుటి నదిలో ఖైదు చేయబడిన వ్యక్తి వడ్డీ తినేవాడు. తన పాపిష్ఠి పనికి శిక్ష అనుభవిస్తున్నాడు. (సహీహ బుఖారీ కితాబుత్తఫ్సీర్).

హ(జత్ అబూసయీద్ ఖుద్రీ (రజి) తెలియచేస్తున్నారు. ఒక సారి హ(జత్ బిలాల్ (రజి), బర్నీ (ఒక ఉత్తమ జాతి ఖర్జూరం) తెచ్చి దైవ ప్రవక్త (సఅసం) కు సమర్పించగా దైవ ప్రవక్త (సఅసం) ''ఇవి ఎక్కడి నుండి తెచ్చావు'' అని అడిగారు. హ(జత్ బిలాల్ (రజి) విన్నవించారు. ''మా దగ్గర నాసిరకం ఖర్జూరాలు ఉన్నాయి. అవి రెండు కొలతలు ఇచ్చి ఒక కొలత తీసుకుంటాను. మీకు (తినడానికి) సమర్పించాలని'' అందుకు దైవ ప్రవక్త (సఅసం) ఇలా అన్నారు. ''ఖబడ్దార్!'' ఇది సరిగ్గా వడ్డీయే, సరిగ్గా వడ్డీ. ఇలా చేయకు. మరోసారి నీవు ఖర్జూరం కొనదలిస్తే ముందుగా నీ ఖర్జూరం అమ్మి వెయ్యి ఉత్తమ ఖర్జూరాలను ధర చెల్లించి ఖరీదు చేయి. (సహీహబుఖారీ, కితాబుల్ వకాలా).

**ఆయత్ నెం. 282, 283 అనువాదం :**

విశ్వాసులారా ! మీరు నిర్ణీత గడువుతో అప్పు తీసుకున్నట్లయితే దాన్ని వ్రాసి వుంచండి. వ్రాసేవాడు ఉభయుల పట్ల న్యాయంతో వ్రాయాలి. అల్లాహ్ ఎవరికయితే వ్రాయగలిగే స్థోమత ఇచ్చాడో వారు వ్రాయడానికి తిరస్కరించకూడదు. వ్రాసి యివ్వాలి. అప్పు తీసుకున్న వారు వ్రాయించి ఇవ్వాలి. అతడు అల్లాహ్‌కు భయపడుతూ వుండాలి. వ్రాయించడంలోను ఏమీ కొరత చేయకూడదు. (ఏ విషయమూ వదిలి పెట్టబడరాదు.) అయితే అప్పు తీసుకునేవాడు అమాయకుడు లేదా వృద్ధుడు లేక వ్రాయించగలగలేని వాడు అయిన పక్షంలో అతని సంరక్షకుడు న్యాయంగా వ్రాయించాలి. ఇంకా ఈ వ్యవహారంలో ఇద్దరు వ్యక్తుల్ని సాక్షులుగా చేసుకోవాలి. పురుషులు ఇద్దరు లేకపోతే ఒక పురుషుడు ఇద్దరు స్త్రీలను సాక్షులుగా పెట్టుకోవాలి. ఎవరి సాక్ష్యం మీకు ఆమోదయోగ్యమో వారిని సాక్ష్యులుగా పెట్టుకోవాలి. ఒక స్త్రీ మరచిపోతే రెండవ స్త్రీ ఆమెకు గుర్తు చేయాలి. సాక్షులు సాక్షికావడానికి లేదా సాక్ష్యం ఇవ్వడానికి పిలువబడినప్పుడు వారిని తిరస్కరించకూడదు. అప్పు విషయంలో పెట్టుకున్న గడువు చిన్నదైనా పెద్దదయినా వ్రాయడంలో బద్దకించకండి. అల్లాహ్ దృష్టిలో ఈ విషయం ఎంతో న్యాయవంతమయినది. సాక్ష్యాన్ని కూడ సక్రమంగా వుంచుతుంది. శంకలు సందేహాల నుండి కూడ రక్షిస్తుంది. అయితే వ్యవహారం నగదు వ్యాపారం రూపంలో వుంటే

يَٰٓأَيُّهَا ٱلَّذِينَ ءَامَنُوٓاْ إِذَا
تَدَايَنتُم بِدَيۡنٍ إِلَىٰٓ أَجَلٖ مُّسَمّٗى فَٱكۡتُبُوهُۚ
وَلۡيَكۡتُب بَّيۡنَكُمۡ كَاتِبُۢ بِٱلۡعَدۡلِۚ وَلَا يَأۡبَ
كَاتِبٌ أَن يَكۡتُبَ كَمَا عَلَّمَهُ ٱللَّهُۚ فَلۡيَكۡتُبۡ وَلۡيُمۡلِلِ
ٱلَّذِي عَلَيۡهِ ٱلۡحَقُّ وَلۡيَتَّقِ ٱللَّهَ رَبَّهُۥ وَلَا يَبۡخَسۡ
مِنۡهُ شَيۡـٔٗاۚ فَإِن كَانَ ٱلَّذِي عَلَيۡهِ ٱلۡحَقُّ سَفِيهًا
أَوۡ ضَعِيفًا أَوۡ لَا يَسۡتَطِيعُ أَن يُمِلَّ هُوَ فَلۡيُمۡلِلۡ
وَلِيُّهُۥ بِٱلۡعَدۡلِۚ وَٱسۡتَشۡهِدُواْ شَهِيدَيۡنِ مِن
رِّجَالِكُمۡۖ فَإِن لَّمۡ يَكُونَا رَجُلَيۡنِ فَرَجُلٞ وَٱمۡرَأَتَانِ
مِمَّن تَرۡضَوۡنَ مِنَ ٱلشُّهَدَآءِ أَن تَضِلَّ إِحۡدَىٰهُمَا
فَتُذَكِّرَ إِحۡدَىٰهُمَا ٱلۡأُخۡرَىٰۚ وَلَا يَأۡبَ ٱلشُّهَدَآءُ
إِذَا مَا دُعُواْۚ وَلَا تَسۡـَٔمُوٓاْ أَن تَكۡتُبُوهُ صَغِيرًا أَوۡ كَبِيرًا
إِلَىٰٓ أَجَلِهِۦۚ ذَٰلِكُمۡ أَقۡسَطُ عِندَ ٱللَّهِ وَأَقۡوَمُ
لِلشَّهَٰدَةِ وَأَدۡنَىٰٓ أَلَّا تَرۡتَابُوٓاْ إِلَّآ أَن تَكُونَ

تِجَارَةً حَاضِرَةً تُدِيرُونَهَا بَيْنَكُمْ فَلَيْسَ
عَلَيْكُمْ جُنَاحٌ اَلَّا تَكْتُبُوْهَا ۭ وَاَشْهِدُوْٓا اِذَا تَبَايَعْتُمْ ۠
وَلَا يُضَاۗرَّ كَاتِبٌ وَّلَا شَهِيْدٌ ڛ وَاِنْ تَفْعَلُوْا
فَاِنَّهٗ فُسُوْقٌۢ بِكُمْ ۭ وَاتَّقُوا اللّٰهَ ۭ وَيُعَلِّمُكُمُ اللّٰهُ ۭ
وَاللّٰهُ بِكُلِّ شَيْءٍ عَلِيْمٌ ۝ وَاِنْ كُنْتُمْ عَلٰي سَفَرٍ
وَّلَمْ تَجِدُوْا كَاتِبًا فَرِھٰنٌ مَّقْبُوْضَةٌ ۭ فَاِنْ اَمِنَ
بَعْضُكُمْ بَعْضًا فَلْيُؤَدِّ الَّذِي اؤْتُمِنَ اَمَانَتَهٗ
وَلْيَتَّقِ اللّٰهَ رَبَّهٗ ۭ وَلَا تَكْتُمُوا الشَّهَادَةَ ۭ وَمَنْ
يَّكْتُمْهَا فَاِنَّهٗٓ اٰثِمٌ قَلْبُهٗ ۭ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ عَلِيْمٌ ۝

పరస్పరం ఇచ్చిపుచ్చుకుంటూ వుంటే దాన్ని వ్రాయకపోయినందు వల్ల మీ పై ఎటువంటి పాపం లేదు. క్రయ విక్రయాల సమయాలలో సాక్షులను ఏర్పాటు చేసుకోండి. ఇంకా గుర్తుంచుకోండి. వ్రాసే వానికీ నష్టం కలిగించకూడదు. సాక్షులకూ నష్టం కలిగించరాదు. మీరు గనక ఇలా చేస్తే మీరు స్పష్టంగా అవిధేయత చూపినట్లే. అల్లాహ్‌కు భయపడండి. అల్లాహ్ మీకు బోధిస్తున్నాడు. అల్లాహ్ ప్రతి విషయాన్ని బాగా ఎరిగిన వాడు 282 మీరు ఒక వేళ ప్రయాణంలో వుండి వ్రాసేవాడు లేకుంటే తాకట్టు వస్తువును అధీనంలో వుంచుకోవాలి. అయితే ఉభయులూ పరస్పరం సంతృప్తి చెందితే అమానుతు ఇవ్వబడినవారు దాన్ని చెల్లించవచ్చు మరియు అతని ప్రభువు అయిన అల్లాహ్‌కు భయపడుతూ వుండాలి. సాక్ష్యాన్ని దాచకండి. దాన్ని దాచినవాడు పాపాత్ముడు. మీరు చేస్తున్నదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు 283.

వివరణ : మునుపటి ఆయతులలో వడ్డీ గురించి, వడ్డీ తినేవాడు ప్రజల రక్తం పీలుస్తాడని, నిస్సహాయులను దోచుకుంటాడని చెప్పబడింది. ఈ ఆయతులలో నిరుపేదలు, నిస్సహాయులు అయిన వారికి మంచి అప్పు ఇవ్వండి. అంటే దానిలో వడ్డీ వుండకూడదు. అవసరంలోవున్న వారికి ఆర్థికంగా సహాయం అందించబడాలి. ఇంకా ఎంత అప్పుగాయిస్తే అంతే తిరిగి తీసుకోవాలి. అని అల్లాహ్ ఆజ్ఞాపిస్తున్నాడు. ఇందులో ఎంతో శుభాన్ని వుంచాడు.

282 : హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) తెలియచేస్తున్నారు. జామీనుపై ఇవ్వబడిన అప్పు దాని గడువు హలాల్. అల్లాహ్ అందుకు అనుమతించాడు అని నేను సాక్ష్యమిస్తున్నాను. అని తిరిగి ఈ ఆయత్ పఠించారు. (బుఖారీ తిర్మీ) అప్పు విషయంలో వ్రాత పూర్వకంగా వ్యవహరించమనడంలోని ఉద్దేశ్యం ఎవరూ దానిని తిరస్కరించకూడదనీ లేక మర్చిపోకుండా వుండాలన్నదే. ఈ ఆయత్ వల్ల ఈ క్రింది ప్రయోజనాలు లభిస్తాయి.

1. అప్పు ద్వారా ఇచ్చి పుచ్చుకోవడాలు ధర్మసమ్మతమే.
2. అప్పుల వ్యవహారాలన్నింటిలో గడువు నిర్ణయించుకోవడం తప్పని సరి.
3. అల్లాహ్ అప్పులను వ్రాసుకోవాలని ఆజ్ఞాపించాడు.
4. వ్రాసేవాడు న్యాయంగా వ్రాయాలి. చుట్టరికం లేదా విరోధానికి ప్రభావితుడు కారాదు.
5. వ్రాసేవాడు న్యాయ సూత్రాలను ఎరిగి వుండటం అవసరం. స్వయంగా కూడా న్యాయశీలుడయి ఉండాలి.
6. లేఖరి వ్రాసినది ఋణగ్రహీత ఒప్పుదల అవుతుంది. ఒక వేళ అతడు చెవిడివాడు, బుద్ధిమాంద్యుడు, మతి భ్రమించిన వాడు. మూగవాడు లేక గ్రహణశక్తి లేని వాడు అయిన కారణంగా తనపై ఇతరుల హక్కులను బాగా వివరించలేకపోతే అతని మిత్రుని వివరణ అతని వివరణకు ప్రాతినిధ్యం వహిస్తుంది.
7. ఋణ గ్రహీత ప్రజల హక్కులను లేఖరి చేత వ్రాయించినప్పుడు అల్లాహ్‌కు భయపడాలి. వారి హక్కులు, షరతులు, నిబంధనల్లో ఎక్కువ తక్కువలు చేయరాదు.
8. క్రయవిక్రయాల్లో సాక్షుల నియామకం తప్పనిసరి.

9. సాక్షులుగా ఇద్దరు పురుషులు లేదా ఒక పురుషుడు మరియు ఇద్దరు స్త్రీలు అవసరం.

10. సాక్ష్యం కచ్చితమైన విషయంలో వుండాలి. సందేహంతో కూడిన దాని విషయంలో కాదు.

11. సాక్షి అవసరం అయినప్పుడు, అతడు అందుకు తిరస్కరించకూడదు.

12. లేఖరి, సాక్షి ఎటువంటి నష్టానికి కారణం కాకూడదు. అదే విధంగా వ్యవహారం జరిపే వారు లేఖరి, మరియు సాక్షికి నష్టకారకులు కారాదు. (తయస్సరుర్రహ్మాన్ లిల్ బయానుల్ ఖుర్ఆన్)

ప్రయాణంలో అప్పు తీసుకోవలసిన అవసరం ఏర్పడితే అక్కడ వ్రాసేవాడు కానీ, కాగితం కానీ దొరక్కపోతే అందుకు ప్రత్యామ్నాయం సూచించబడుతోంది. అప్పు తీసుకునే వాడు ఏదయినా వస్తువును అప్పు ఇచ్చేవాని వద్ద తాకట్టుగా పెట్టాలి. దైవ ప్రవక్త (సఅసం) తన కవచాన్ని ఒక యూదుని దగ్గర తాకట్టు పెట్టారు. (సహీహ్ బుఖారీ, బాబ్ 5, కితాబురహన్) వలాతక్‌తు ముష్షహాదతి వమయ్యక్‌తుముహా ఫఇన్నహూ ఆసిమున్ ఖల్‌బుహా
సాక్ష్యాన్ని దాచడం పెద్ద పాపం (కబీరా గునాహ్) అందుకు గట్టి హెచ్చరిక దివ్య ఖుర్ఆన్‌లోనూ హదీసులలోనూ వివరించబడింది. అందువల్ల సత్యమైన దానికి సాక్ష్యమివ్వడంలోను మేలు వుంది. దైవ ప్రవక్త (సఅసం) సెలవిచ్చారు. ''సాక్ష్యం కోరకముందే స్వయంగా సాక్ష్యానికి వచ్చినవాడు అందరికన్నా ఉత్తమ సాక్షి.

అలా అఖ్‌బరకుమ్ బిఖైరిష్షుహదాయతీ బిషహాదతహూ ఖబ్‌ల అన్ సాయలహా
(సహీహ్ ముస్లిం, బాబ్ బయాన్ ఖైరుల్ మష్‌హూద్)

మరొక ఉల్లేఖనంలో అధమమైన సాక్షిని కూడా చూపడం జరిగింది. ''అధమ శ్రేణి చెందిన సాక్షులను గురించి మీరు తెలుపనా ? వీరు సాక్ష్యం అడుగక ముందే సాక్ష్యం యిస్తారు. అంటే అబద్ధపు సాక్ష్యం ఇచ్చి పెద్దపాపానికి (కబీరాగునాహ్) ఒడిగడతారు. (సహీహ్ బుఖారీ కితాబు (రిఖాఖ్)

**ఆయత్ 284-286 అనువాదం**

భూమి ఆకాశాల్లో ఉన్నదంతా అల్లాహ్‌దే. మీహృదయాల్లో ఉన్నదీ, మీరు దాన్ని దాచి వుంచినా, బహిరంగపర్చినా అల్లాహ్ దాని లెక్క తీసుకుంటాడు. ఇక తాను కోరిన వారిని క్షమిస్తాడు. తాను కోరిన వారిని శిక్షిస్తాడు. ఆయన ప్రతి దానిపై అధికారం కలిగి వున్నాడు 284 ఆయన ప్రభువు తరపు నుండి ఆయనపై అవతరింపచేయబడిన దానిని విశ్వసించారు. విశ్వాసులు కూడా ప్రతి ఒక్కరూ అల్లాహ్‌ను, ఆయన దూతలను అయన గ్రంథాలను ఆయన ప్రవక్తలనూ విశ్వసించారు. (వారు ఇలా అంటారు). మేము ఆయన ప్రవక్తల మధ్య వ్యత్యాసం చూపము. వారు ఇంకా ఆలా అన్నారు (మా ప్రభూ !) మేను నీ ఆదేశాన్ని విన్నాము. విధేయత పాటించాము. ఓ మా ప్రభూ ! మేము నీ మన్నింపు కోరుతున్నాము. మేము నీ వైపుకే మరలవలసి వుంది. 285 అల్లాహ్ ఎవరికీ వారి శక్తికి మించిన కష్టాన్ని కలిగించడు. మంచి చేసిన వారికి అందుకు ప్రతిఫలం, పుణ్యం లభిస్తుంది. చెడు పనులు చేసిన వారు అందుకు శిక్షను అనుభవించాల్సి వుంటుంది. ఓ ప్రభూ!మేము మరపుకుగురి అయినా మా వల్ల తప్పు జరిగినా మమ్మల్ని తప్పుపట్టకు.

لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ؕ وَاِنْ تُبْدُوْا
مَا فِيْٓ اَنْفُسِكُمْ اَوْ تُخْفُوْهُ يُحَاسِبْكُمْ بِهِ اللّٰهُ ؕ
فَيَغْفِرُ لِمَنْ يَّشَآءُ وَيُعَذِّبُ مَنْ يَّشَآءُ ؕ وَاللّٰهُ عَلٰى
كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝ اٰمَنَ الرَّسُوْلُ بِمَآ اُنْزِلَ
اِلَيْهِ مِنْ رَّبِّهٖ وَالْمُؤْمِنُوْنَ ؕ كُلٌّ اٰمَنَ بِاللّٰهِ
وَمَلٰٓئِكَتِهٖ وَكُتُبِهٖ وَرُسُلِهٖ ۟ لَا نُفَرِّقُ بَيْنَ اَحَدٍ
مِّنْ رُّسُلِهٖ ۟ وَقَالُوْا سَمِعْنَا وَاَطَعْنَا ۟ غُفْرَانَكَ
رَبَّنَا وَاِلَيْكَ الْمَصِيْرُ ۝ لَا يُكَلِّفُ اللّٰهُ نَفْسًا اِلَّا
وُسْعَهَا ؕ لَهَا مَا كَسَبَتْ وَعَلَيْهَا مَا اكْتَسَبَتْ ؕ
رَبَّنَا لَا تُؤَاخِذْنَآ اِنْ نَّسِيْنَآ اَوْ اَخْطَاْنَا ۚ رَبَّنَا
وَلَا تَحْمِلْ عَلَيْنَآ اِصْرًا كَمَا حَمَلْتَهٗ عَلَى الَّذِيْنَ
مِنْ قَبْلِنَا ۚ رَبَّنَا وَلَا تُحَمِّلْنَا مَا لَا طَاقَةَ لَنَا بِهٖ ۚ
وَاعْفُ عَنَّا ۟ وَاغْفِرْ لَنَا ۟ وَارْحَمْنَا ۟ اَنْتَ مَوْلٰىنَا
فَانْصُرْنَا عَلَى الْقَوْمِ الْكٰفِرِيْنَ ۝

ఓ ప్రభూ ! మాకు పూర్వం గతించిన వారిపై వేసినంత భారాన్ని మా పై వెయ్యకు. ఓ ప్రభూ ! ఏ భారం మోసే శక్తి మాకు లేదో ఆ భారాన్ని మాపై మోపకు. మమ్మల్ని కనికరించు. మమ్మల్ని క్షమించు. మా పై కరుణించు. నీవే మా యజమానివి. కనుక మాకు కాఫిర్లపై అధిక్యతను విజయాన్ని ప్రసాదించు. **286.**

వివరణ: దైవ ప్రవక్త (సఅసం) సెలవిచ్చారని హజ్రత్ అబూజర్ (రజి) ఉల్లేఖించారు. నా ఉమ్మత్ పై మరచిపోయి చేసిన తప్పులు, నిస్సహాయతలో చేసిన తప్పులు క్షమించి వేయబడ్డాయి. (ఇబ్నుమాజ)

**285,286** ఈ రెండు ఆయత్‌లకు గొప్ప విశిష్ఠత హదీసులలో పేర్కొనబడింది. దైవ ప్రవక్త (సఅసం) సెలవిచ్చారు. ''బఖరా సూరాలోని చివరి రెండు ఆయతులు రాత్రి పఠించిన వ్యక్తికి అది సరిపోతుంది (బుఖారి, కితాబుల్‌మగాజీ) అంటే ఈ కర్మఫలితంగా అల్లాహ్ అతడ్ని రక్షిస్తాడు. మరో హదీసులో మేరాజ్ రాత్రిలో దైవప్రవక్త (సఅసం) కు లభించిన మూడు వస్తువులలో ఒకటి సూరయె బఖరాలోని చివరి రెండు ఆయతులు కూడా ఉన్నాయి. సహీహ్ ముస్లిం ఉల్లేఖనంలో ఇది కూడ వచ్చింది. ఈ సూరాలోని ఆఖరి ఆయతులు దైవ ప్రవక్త (సఅసం) కు ఒక ఖజానా నుండి ప్రసాదించబడ్డాయి. ఇవి దైవపీఠం క్రింద వున్నాయి. ఈ ఆయతులు ఆయన (సఅసం) కు తప్ప మరే ప్రవక్తకూ ఇవ్వబడలేదు. (అహ్మద్, నసాయి, తిబ్రానీ) హజ్రత్ మాజ్ (రజి) ఈ సూరా చివరిలో ఆమీన్ అని పలికేవారు, (ఇబ్నె కసీర్).

ఇవి సూరయె బఖరాలోని ఆఖరి ఆయతులు.

సూరయె బఖరా ఆరంభంలో ఇవ్వబడిన ఆదేశాలు అంటే నమాజ్, రోజా, హజ్, జకాత్ ఇంకా ఇతర ఆదేశాలు మానవుని స్తోమతకు లోబడి ఉన్నాయి. మనిషి కావాలనుకుంటే ఆ ఆదేశాల ప్రకారం ఆచరించగలడు. మనిషి కోరితే ఐదు పూటల నమాజు చేయగలడు. ఒక ధనవంతుడు తాను కోరితే జకాత్ చెల్లించగలడు అతనికి వంద రూపాయలు లాభం వస్తే కేవలం రెండున్న రూపాయలు జకాత్ చెల్లించాలి. కనుక ఇస్లాం యొక్క ఆదేశాలు, విధులను అమలపర్చడం సులభం. సూరయె బఖరా ఆఖరు ఆయతులు దుఆతో పూర్తి అవుతున్నాయి. ముస్లింలు అల్లాహ్‌ను ప్రార్థించారు. తమకు కాఫిర్లపై ఆధిక్యత. విజయం ప్రసాదించమని కోరారు. అందుకు జవాబుగా అల్లాహ్ అలి ఇమ్రాన్ సూరాను అవతరింపచేశాడు.

సూరా ఆలి ఇమ్రాన్ లో అల్లాహ్, కాఫిర్లు ముష్రికులపై అధిక్యత సాధించే విధానం, మార్గం చూపాడు. ఆ మార్గం ఏ మంటే ముస్లింలు ఐకమత్యంతో వుండాలి. విభేదాలకు ఎంత మాత్రం లోనుకాకుడదు.

ఐకమత్యం సాధించాలి.

వ తసిమూ బిహబ్లిల్లాహి జమీ అవ్వలాతఫర్రఖూ వజ్‌కురూ నిమతల్లాహి అలైకుమ్ ఇజ్‌కున్‌తుమ్ అదాఅన్ ఫల్లఫ బైన ఖులూబికుమ్ ఫఅస్‌బహతుమ్ బినిమతి హి ఇఖ్వానా వకున్‌తుమ్ అలా షఫా హుఫ్రతిమిన్నా రిఫన్ ఫజకుమ్‌మిన్ హా కజాలిక యుబయ్యినుల్లాహు లకుమ్ ఆయాతిహీల అల్లకుమ్ తహ్‌తదూన్.

అనువాదం :

అల్లాహ్ త్రాటిని గట్టిగా పట్టుకోండి. వర్గాలుగా విభజితులు కాకండి. అల్లాహ్ అనుగ్రహాన్ని గుర్తుంచుకోండి. (మీరు పరస్పరం శత్రువులుగా వున్నపుడు) అల్లాహ్ మీ హృదయాలలో ప్రేమనింపాడు. మీరు ఆయన మెహర్బానీ వల్ల ఒకరికొకరు సోదరులయ్యారు. ఇంకా మీరు అగ్నిగుండం ఒడ్డున నిలబడి వున్నారు. అల్లాహ్ మిమ్మల్ని దాని నుండి కాపాడాడు. అల్లాహ్ ఇదే ధోరణిలో తన చిహ్నాలను ఉటంకిస్తాడు. తద్వారా మీరు సన్మార్గం పొందగలగాలని.

ప్రచారం చెయ్యండి

వల్‌తకున్ మ్మిన్‌కుమ్ ఉమ్మతన్ య్యద్‌ఊన ఇలల్‌ఖైరి వ యమురూన బిల్ మారూఫి వయన్ హౌన అనిల్ మున్‌కరి వ ఉలాయిక హుముల్ ముఫ్ లిహూన్ ( అలిఇమ్రాన్ **104**)

అనువాదం : ఇంకా మీలో కొందరు ఇటువంటి వారు వుండాలి. మీరు సత్కార్యం వైపుకు పిలుస్తూ వుండేవారు. మంచి పనులను ఆజ్ఞాపించేవారు మరియు చెడు పనుల నుండి నిరోధించేవారు కావాలి. ఇటువంటి వారే సాఫల్యం పొందగలరు.

విభేదించుకోకండి

వలాతకూనూ కల్లజీన తఫర్రఖూ వఖ్తలఫూ మిన్‌బది మా జా అహుముల్ బయ్యినాతు వ ఉలాయిక లహుమ్ అజాబున్ అజీమ్ (అలిఇమ్రాన్:105)

**అనువాదం :** జాతులుగా విభజించబడి, స్పష్టమయిన రుజువులు వచ్చేసినా పరస్పరం అభిప్రాయభేదాలకు లోనయిన వారి వలె అయిపోకండి. ఇటువంటి వారికే గొప్ప శిక్ష వుంది.

ధర్మానికి, జాతికి సహాయం కోసం సొమ్ము ఖర్చు చేయండి.

లన్ తనాలుల్ బిర్రహత్తాతున్ఫిఖూ మిమ్మాతుహిబ్బూన వమా తున్ఫిఖూ మిన్ షయ్యిన్ ఫ ఇన్నల్లాహ బిహీ అలీమ్ (అలిఇమ్రాన్:92)

**అనువాదం :** మీకు ప్రియమయిన దానిని అల్లాహ్ మార్గంలో ఖర్చు చేయనంత వరకు మీరు పుణ్యం సంపాదించలేరు మీరు ఖర్చు చేసేదంతా అల్లాహ్‌కు బాగా తెలుసు.

వసారిఊ ఇలామగ్ ఫిరతిమ్మిన్ రబ్బికుమ్ వజన్నతిన్ అర్జుహ స్సమావాతు వల్ అర్జు ఉఇద్దత్‌లిల్ ముత్తఖీన్: అల్లజీన యున్ఫిఖూన ఫిస్సర్రాయి వజ్జర్రాయి వల్ కాజిమీనల్‌గైజ వల్ ఆఫీన అని న్నాసి వల్లాహు యుహిబ్బుల్ ముహ్సినీన్ (ఆలి ఇమ్రాన్: 132-134)

**అనువాదం :** మీ ప్రభువు మన్నింపు మరియు స్వర్గం వైపుకు పరుగెత్తండి. అది భూమీ ఆకాశాలంత విశాలమైనది. కలిమిలోనూ లేమిలోనూ (అన్ని పరిస్థితులలోను) ఖర్చు చేసే వారు, కోపాన్ని దిగమ్రింగే వారు, ప్రజలను క్షమించేవారు అయిన దైవభక్తి పరాయణుల కోసం అది తయారు చెయ్యబడింది. ఇటువంటి పుణ్యశీలురనే అల్లాహ్ ప్రేమిస్తాడు.

యా అయ్యుహల్ల జీన అమనుస్ బిరూ వసాబిరూ వరాబితూ వత్త ఖుల్లాహ లఅల్లకుమ్ తుఫ్లిహూన్ (ఆలిఇమ్రాన్:200)

అనువాదం : విశ్వాసులారా! సహనం వహించండి, నిలకడ చూపండి అన్ని వేళలా జిహాద్ కోసం సిద్ధంగా ఉండండి. అల్లాహ్‌కు భయపడుతూ వుండండి. మీరు విజయం సాధించడానికి. ఈ ఆయతులలో అల్లాహ్ ముసల్మానులకు సహనం నిలకడ అవలంబించడంతో పాటు శత్రువును ఎదుర్కోవడానికి సర్వదా సిద్ధంగా వుండాలని తాకీదు చేస్తున్నాడు.

ప్రపంచంలో విజయం సాధించడానికి సహనం పాటించడం అవసరం. దైవ ప్రవక్త (సఅసం) ఆదేశాలను అమలు పర్చడానికి సహనం అవసరం అయినట్లే నమాజ్ చేయడానికి సహనం అవసరం. ఎందుకంటే ఉదయాన్నే లేవడం చల్లని నీటితో ఉజూ చేయడం ఒక కష్టమయిన కార్యం, కాని సహనం కలవారికి అది సులభకార్యం. అదే విధంగా ఉపవాసం పాటించడం, జకాత్ ఇవ్వడం, హజ్ చేయడం కూడా, ఇదే విధంగా హరాం నుండి రక్షణ పొందడానికి కోరికలను జయించడానికి సహనం అవసరం.

**ప్రపంచంలో విజయం సాధించడానికి**
**స్థయిర్యం కూడా అవసరం :**

స్థయిర్యం అంటే శత్రువును ఎదుర్కొనే సమయంలో నిలకడ చూపడం, గట్టిగా నిలబడటం. పోటీ, విద్యలో అయినా, వ్యాపారంలో అయినా క్రీడా మైదానంలో ఏ పోటీలో అయినా ముసల్మానులు ఇతరులకన్నా ముందు ఉండాలి. విద్యారంగంలో ముస్లిం పిల్లలు ఎంతగా ముందు ఉండాలంటే ఈ పిల్లలు ఎవరు ? అని ప్రపంచం అడిగితే వీరు ముస్లిం పిల్లలు అని జవాబు దొరకాలి. వ్యాపారరంగంలోనూ ముస్లింలు ఇతరులకన్నా ముందు వుండాలి. ప్రపంచం వీరెవరని అడిగితే వీరు ముస్లిం వ్యాపారులు అన్న జవాబు దొరకాలి. ఇదే విధంగా అన్నిమంచిరంగాలలో ముస్లింలు అగ్రభాగాన వుంటే ముస్లింలు తప్పక విజయవంతులవుతారు. ప్రపంచంలో విజయం సాధించడానికి ముస్లింలు ఎల్ల వేళలా పోటీకి సిద్ధంగా వుండాలి. ఏమరుపాటుగా నీరసంగా వుండకూడదు. అందువలన హదీసులో రబాత్‌కు గొప్ప శ్రేష్ఠత వుంది.

ఖాల రసూలల్లాహి సల్లల్లాహు అలైహివసల్లమ్ రబాత యౌమ ఫీసబీలిల్లాహి ఖైరుమ్మినద్దునియా వమా అలైహా. (బుఖారీ)

దైవ మార్గంలో జిహాద్‌లో ఒకరోజు విడిదిచేయడం అంటే మోర్చాకట్టడం ప్రపంచం ఇంకా అందులో వున్న దానికంటే ఉత్తమం.

**ప్రపంచంలో విజయం సాధించడానికి**
**తఖ్వా కూడా అవసరం :**

తఖ్వా పాటించడం అంటే ఎల్లవేళలా దైవ భీతి మనసులో వుంచుకుని జీవితం గడపడం. ఈ విషయాలన్నింటిని ముస్లింలు అమలు జరిపితే తప్పక విజయులవుతారు. సహబాక్రామ్ (రజి), ఈ విషయాలన్నింటినీ అమలు పరచారు. విజయం సాధించారు.

సూరయె బఖరాలో సహబాక్రామ్ (రజి), తమకు కాఫిర్లపై ఆధిక్యత, విజయం ప్రసాదించమని అల్లాహ్‌ను ప్రార్థించారు.

అల్లాహ్ ఇందుకు జవాబుగా సూరయె ఆలి ఇమ్రాన్ అవతరింపచేశాడు. అందులో విజయం సాధించే విధానం చూపాడు. సహాబాక్రామ్ (రజి) అల్లాహ్ చూపిన విధానాన్ని అమలు జరిపి విజయులయ్యారు. ముసల్మానులు విజయం సాధించాలంటే ఖుర్ఆన్ చూపిన విధానాన్ని అమలుపరిస్తే ఇన్షా అల్లాహ్ తప్పక విజయం సాధిస్తారు.

# ఆలి ఇమ్రాన్ సూరా

మదీనాలో అవతరించబడింది.

ఇందులో 200 ఆయతులు, 20 రుకూలు ఉన్నాయి.

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడు అయిన అల్లాహ్ పేరుతో ప్రారంభిస్తున్నాను.

**1 నుండి 10 ఆయతుల అనువాదం :**

అలిఫ్‌లామ్ మీమ్. **1.** అల్లాహ్ తప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరు. ఆయన నిత్య సజీవుడు. ప్రతి వస్తువుకు ఆధార భూతుడు **2.** సత్యంతో కూడిన గ్రంథాన్ని ఆయనే మీ పై అవతరింపచేశాడు. అది తనకు పూర్వం వచ్చిన గ్రంథాలను ధృవీకరిస్తోంది. ఇంకా అల్లాహ్ తౌరాత్, ఇంజీల్‌ను అవతరింపచేశాడు **3.** అంతకు పూర్వపు ప్రజలకోసం మరియు (వారి తర్వాత) గీటురాయి (దివ్యఖుర్‌ఆన్) ని అవతరింపచేశాడు. నిస్సందేహంగా ఇక అల్లాహ్ ఆయతులను తిరస్కరించేవారికి కఠిన శిక్ష లభిస్తుంది. అల్లాహ్ గట్టి ప్రతీకారాన్ని తీసుకోనున్నాడు. **4.** నిస్సందేహంగా అల్లాహ్ నుండి ఏ వస్తువూ గోప్యంగా లేదు. అది భూమిలో వున్నా లేక ఆకాశంలో ఉన్నా **5.** అతడే తాను కోరిన వారిని మీ మాతల గర్భాలలో మీ రూపాన్ని తయారు చేస్తాడు. ఆయన తప్ప ఆరాధ్యుడు ఎవరూలేరు. ఆయన గొప్ప వివేకి **6.** ఆయనే మీ పై గ్రంథాన్ని అవతరింపచేశాడు. అందులోని కొన్ని ఆయతులు ముహకమాత్ (స్పష్టమయినవి) ఇవే గ్రంథానికి అసలు మూలం. రెండోవి ముతషాబిహాత్ (అస్పష్టమయినవి) వున్నాయి. ఇక మనస్సులలో కీడు వున్నవారు కల్లోల వ్యాప్తికోసం ముతషాబిహాత్ వెంట పడతారు. వాటికి తమకోరిక ప్రకారం అర్థాలు కల్పిస్తారు. వాస్తవానికి వాటి అసలు భావం అల్లాహ్ తప్ప ఎవ్వరూ ఎరుగరు. జ్ఞానంలో పరిపూర్ణులయిన వారు మేము ఆ ముతషాబిహాత్‌లను విశ్వసిస్తున్నాము అంటారు. అన్ని ఆయతులూ మా ప్రభువు తరపు నుండే వున్నాయి. వివేకవంతులే దేని నుండయినా గుణపాఠం గ్రహిస్తారు. **7.** (వారు ప్రార్థిస్తారు) ఓ ప్రభూ, హితబోధ గ్రహించిన తరువాత మా హృదయాలకు వక్రగతి పట్టించకు. నీ తరపు నుండి కారుణ్యం ప్రసాదించు. సమస్తాన్ని ప్రసాదించేవాడవు నీవే. **8.** ఓ ప్రభూ! నిస్సందేహంగా నీవే ఒకరోజు అందర్నీ సమీకరించేవాడవు. అందులో ఏమీ అనుమానం లేదు. నిస్సందేహంగా అల్లాహ్ వాగ్దాన భంగం చెయ్యడు. **9.** నిస్సందేహంగా తిరస్కారులకు, అల్లాహ్‌కు వ్యతిరేకంగా వారి సంపదా ఉపయోగపడదు. వారి సంతానమూ ఉపయోగపడదు. నరకానికి ఇంధనం అయ్యేవారు వీరే **10.**

(٣) سُورَةُ آلِ عِمْرَانَ مَدَنِيَّةٌ (٨٩)

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

الٓمّٓ ۝ اللّٰهُ لَآ اِلٰهَ اِلَّا هُوَ الْحَيُّ الْقَيُّوْمُ ۝ نَزَّلَ
عَلَيْكَ الْكِتٰبَ بِالْحَقِّ مُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيْهِ
وَاَنْزَلَ التَّوْرٰىةَ وَالْاِنْجِيْلَ ۝ مِنْ قَبْلُ هُدًى
لِّلنَّاسِ وَاَنْزَلَ الْفُرْقَانَ ۝ اِنَّ الَّذِيْنَ كَفَرُوْا بِاٰيٰتِ
اللّٰهِ لَهُمْ عَذَابٌ شَدِيْدٌ ؕ وَاللّٰهُ عَزِيْزٌ ذُو انْتِقَامٍ ۝
اِنَّ اللّٰهَ لَا يَخْفٰى عَلَيْهِ شَيْءٌ فِى الْاَرْضِ وَلَا فِى
السَّمَآءِ ۝ هُوَ الَّذِىْ يُصَوِّرُكُمْ فِى الْاَرْحَامِ كَيْفَ
يَشَآءُ ؕ لَآ اِلٰهَ اِلَّا هُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝ هُوَ
الَّذِىْۤ اَنْزَلَ عَلَيْكَ الْكِتٰبَ مِنْهُ اٰيٰتٌ مُّحْكَمٰتٌ
هُنَّ اُمُّ الْكِتٰبِ وَاُخَرُ مُتَشٰبِهٰتٌ ؕ فَاَمَّا الَّذِيْنَ
فِىْ قُلُوْبِهِمْ زَيْغٌ فَيَتَّبِعُوْنَ مَا تَشَابَهَ مِنْهُ ابْتِغَآءَ
الْفِتْنَةِ وَابْتِغَآءَ تَاْوِيْلِهٖ ۚ وَمَا يَعْلَمُ تَاْوِيْلَهٗۤ اِلَّا
اللّٰهُ ۘ وَالرّٰسِخُوْنَ فِى الْعِلْمِ يَقُوْلُوْنَ اٰمَنَّا بِهٖ ۙ
كُلٌّ مِّنْ عِنْدِ رَبِّنَا ۚ وَمَا يَذَّكَّرُ اِلَّاۤ اُولُوا الْاَلْبَابِ ۝
رَبَّنَا لَا تُزِغْ قُلُوْبَنَا بَعْدَ اِذْ هَدَيْتَنَا وَهَبْ
لَنَا مِنْ لَّدُنْكَ رَحْمَةً ۚ اِنَّكَ اَنْتَ الْوَهَّابُ ۝
رَبَّنَاۤ اِنَّكَ جَامِعُ النَّاسِ لِيَوْمٍ لَّا رَيْبَ فِيْهِ ؕ
اِنَّ اللّٰهَ لَا يُخْلِفُ الْمِيْعَادَ ۝ اِنَّ الَّذِيْنَ كَفَرُوْا
لَنْ تُغْنِىَ عَنْهُمْ اَمْوَالُهُمْ وَلَآ اَوْلَادُهُمْ مِّنَ
اللّٰهِ شَيْـًٔا ؕ وَاُولٰٓئِكَ هُمْ وَقُوْدُ النَّارِ ۝

వివరణ : అలిఫ్ లామ్ మీమ్ . వీటిని హురూఫ్ ముఖత్తిఆత్ అంటారు. వీటికి భావాన్ని నిర్ణయించడం కష్టం. కేవలం వీటిని విశ్వసించడం అవసరం. ఇది మదనీ సూరా. ఈ ఆయతులన్నీ వివిధ సందర్భాలలో హి(జత్ తర్వాత అవతరించబడ్డాయి. సూరా ప్రధమ భాగం అంటే ఆయత్ 83 వరకు క్రైస్తవుల బృందం న(జాన్ గురించి అవతరించబడ్డాయి. ఆ బృందం హి(జీ 9వ సంవత్సరంలో దైవప్రవక్త (సల్లం) సమక్షంలో హాజరయ్యింది. క్రైస్తవులు వచ్చి దైవప్రవక్త (సల్లం) తో క్రైస్తవుల విశ్వాసాలు మరియు ఇస్లాం గురించి చర్చలు, వాదోపవాదాలు చేశారు. వాటిని ఖండిస్తూ వారికి దావతెముబాహిల కూడ ఇవ్వబడింది.

ఇది అల్లాహ్ తరపున అవతరింపచేయబడిందనడంలో సందేహం లేదు. గ్రంథం అంటే దివ్య ఖుర్ఆన్, దీని విశిష్టతను గురించి ఎన్నో హదీసులు ఉన్నాయి. ఇమామ్ అహ్మద్, బరీదా (రజి) నుండి ఒక హదీసు ఉల్లేఖించారు. అందులో ఇలా వుంది. సూరయె బఖరా, ఆలిఇమ్రాన్ నేర్చుకోండి, ఈ రెండు సుందరమైన మొక్కలు, అంతిమ దినాన ఇవి తమ పాఠకులపై మేఘాలవలె నీడ కల్పిస్తాయి.

దైవ ప్రవక్త (సఅసం) నుండి విన్నానని నవాస్‌బిన్‌సమ్ ఆన్ (రజి) తెలియచేస్తున్నారు,'' అంతిమ దినంనాడు ఖుర్ఆన్‌ను, ఖుర్ఆన్ వారినీ తీసుకురావడం జరుగుతుంది. దాని ప్రకారం వారు అమలు చేస్తూ ఉండేవారు. సూరయె బఖరా సూరయె ఆలి ఇమ్రాన్ వారి ముందు ఉంటాయి. తరువాత దైవ ప్రవక్త (సఅసం) ఆ రెండు సూరాల ఉదాహరణ పేర్కొన్నారు. రెండు మేఘాలు లేదా బారులు తీరిన రెండు పక్షుల సమూహాలు వాటిని పఠించే వారి తరపున రక్షిస్తూ వుంటాయి. (ముస్లిం, తిర్మిజీ, అహ్మద్)

ఇంతకు మునుపు వచ్చిన ప్రవక్తలపై అవతరింపబడిన గ్రంధాలను, ఈ గ్రంథం ధృవీకరిస్తుంది. అంటే వాటిలోని విషయాల సత్యతను, వాటిలో పేర్కొనబడిన భవిష్యవాణులను అంగీకరిస్తుంది. దీని అర్థం సుస్పష్టమే. ఈ ఖుర్ఆన్ కూడా ఇంతకు పూర్వం అనేక గ్రంథాలను అవతరింపచేసిన వాని చేతనే అవతరింప చేయబడింది. ఇదే గనక మరెవరి తరపున లేదా మానవ ప్రయత్నం ఫలితంగా అవతరింపబడినదయితే వాటిల్లో స్వారూప్యత బదులు వ్యతిరేకత ఉండేదే. ఆయాకాలాలలో తౌరాత్ మరియు ఇంజీల్ కూడా తప్పకుండా ప్రజలకు హితబోధ లభించే ఆధారాలే. వాటిని అవతరింపచేయటంలోని ఉద్దేశ్యమూ ఇదే. కనుక ఆ తర్వాత మరోసారి చెప్పబడింది. ఇప్పుడు తౌరాత్ ఇంజీల్‌ల యుగం పూర్తి అయిపోయింది. ఇప్పుడు దివ్యఖుర్ఆన్ అవతరించబడింది. అది గీటురాయి. ధర్మ అధర్మాలను గుర్తించేది అదే. దాన్ని గుర్తించకుండా అల్లాహ్ దృష్టిలో ఎవరూ ముసల్మాన్ (విశ్వాసి) కాలేరు.

**ముహకుమ్ మరియు ముతషాబిహాత్ :**

ముహకుమ్ అంటే దాని అర్థం స్పష్టంగా ఉండి. దాని రుజువు వ్యక్తం అవ్వాలి. ముతషాబ అంటే దాని అర్థం స్పష్టంగా వుండదు. దాని రుజువు కనబడదు. ముహకమాత్ అంటే ఆదేశాలు, నిషేధాలు, ఆజ్ఞలు , సమస్యలు, గాధలు, వృత్తాంతాలు గల ఆయతులు. వాటి భావం స్పష్టమయినది. అచంచలమయినది. వాటిని అర్థం చేసుకోవడంలో ఎవరికీ ఇబ్బంది ఎదురవ్వదు. అందుకు భిన్నంగా ముతషాబిహాత్ ఆయతులు అంటే వాటిలో అల్లాహ్ ఉనికి, విపత్తు.... సమస్యలు, స్వర్గం, నరకం, దూతలు వగైరా. వాటి వాస్తవికతను అర్థం చేసుకోవడానికి మానవుడికి గల బుద్ధీ జ్ఞానాల పరిధి చాలా తక్కువ. వాటిల్లో ఊహాగానాలకు ఆస్కారం వుంది. లేదా కనీసం మానవుల్ని దారి తప్పించడం సాధ్యం కాగల ఇబ్‌హామ్ (పదగుంభనలు) వుంటాయి. కనుక హృదయాలలో వక్రత గలవారు ముతషాబిహాత్‌ల వెంటబడి వుంటారు. వాటి ద్వారా కల్లోలం వ్యాప్తి చేస్తారు. క్రైస్తవుల వలె. ఇదే పరిస్థితి బిద్అత్ వారిదీ. షిర్క్, బిద్అత్‌ల ప్రచురణ కోసం ముతషాబిహాత్‌లను ఉపయోగించుకుంటారు.

దైవప్రవక్త (సఅసం) సెలవిచ్చారని హజ్రత్ ఆయిషా (రజి) తెలియచేస్తున్నారు. ముతషాబిహాత్ వెంటబడిన వారిని చూసినప్పుడు అల్లాహ్ దివ్య ఖుర్ఆన్‌లో ఇటువంటి వారి ప్రస్తావనే చేశాడని గ్రహించండి. కనుక వాటికి దూరంగా వుండండి. (బుఖారీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్).

كَدَاْبِ اٰلِ
فِرْعَوْنَ ۙ وَالَّذِيْنَ مِنْ قَبْلِهِمْ ؕ كَذَّبُوْا بِاٰيٰتِنَا ۚ
فَاَخَذَهُمُ اللّٰهُ بِذُنُوْبِهِمْ ؕ وَاللّٰهُ شَدِيْدُ الْعِقَابِ ﴿١١﴾
قُلْ لِّلَّذِيْنَ كَفَرُوْا سَتُغْلَبُوْنَ وَتُحْشَرُوْنَ اِلٰى
جَهَنَّمَ ؕ وَبِئْسَ الْمِهَادُ ﴿١٢﴾ قَدْ كَانَ لَكُمْ اٰيَةٌ
فِىْ فِئَتَيْنِ الْتَقَتَا ؕ فِئَةٌ تُقَاتِلُ فِىْ سَبِيْلِ اللّٰهِ
وَاُخْرٰى كَافِرَةٌ يَّرَوْنَهُمْ مِّثْلَيْهِمْ رَاْىَ الْعَيْنِ ؕ
وَاللّٰهُ يُؤَيِّدُ بِنَصْرِهٖ مَنْ يَّشَآءُ ؕ اِنَّ فِىْ ذٰلِكَ
لَعِبْرَةً لِّاُولِى الْاَبْصَارِ ﴿١٣﴾ زُيِّنَ لِلنَّاسِ حُبُّ
الشَّهَوٰتِ مِنَ النِّسَآءِ وَالْبَنِيْنَ وَالْقَنَاطِيْرِ الْمُقَنْطَرَةِ
مِنَ الذَّهَبِ وَالْفِضَّةِ وَالْخَيْلِ الْمُسَوَّمَةِ وَ
الْاَنْعَامِ وَالْحَرْثِ ؕ ذٰلِكَ مَتَاعُ الْحَيٰوةِ الدُّنْيَا ۚ
وَاللّٰهُ عِنْدَهٗ حُسْنُ الْمَاٰبِ ﴿١٤﴾ قُلْ اَؤُنَبِّئُكُمْ
بِخَيْرٍ مِّنْ ذٰلِكُمْ ؕ لِلَّذِيْنَ اتَّقَوْا عِنْدَ رَبِّهِمْ
جَنّٰتٌ تَجْرِىْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ خٰلِدِيْنَ فِيْهَا
وَاَزْوَاجٌ مُّطَهَّرَةٌ وَّرِضْوَانٌ مِّنَ اللّٰهِ ؕ وَاللّٰهُ
بَصِيْرٌۢ بِالْعِبَادِ ﴿١٥﴾ اَلَّذِيْنَ يَقُوْلُوْنَ رَبَّنَآ اِنَّنَآ اٰمَنَّا
فَاغْفِرْ لَنَا ذُنُوْبَنَا وَقِنَا عَذَابَ النَّارِ ﴿١٦﴾ اَلصّٰبِرِيْنَ وَ
الصّٰدِقِيْنَ وَالْقٰنِتِيْنَ وَالْمُنْفِقِيْنَ وَالْمُسْتَغْفِرِيْنَ
بِالْاَسْحَارِ ﴿١٧﴾

**ఆయత్ 11 నుండి 17, అనువాదం :**

వారి వ్యవహారం కూడ ఫిర్ఔన్, అతని అనుచరుల మాదిరిదే. ఇంకా వారికి పూర్వం గతించిన వారి వంటిదే. వారు మా ఆయత్‌లను ధిక్కరించారు. అల్లాహ్ వారిని వారి పాపాలకు బదులుగా పట్టుకున్నాడు. అల్లాహ్ శిక్ష విధించడంలో బహు కఠినుడు 11. అతి త్వరలోనే మీరు ఓటమి పాలవుతారని, నరకం వైపుకు తోలబడతారని అది బహు చెడ్డ నివాసం అని ఆ కాఫిర్లతో మీరు చెప్పేయండి. 12. నిస్సందేహంగా బదరు యుద్ధంలో తలపడ్డ వర్గాల వ్యవహారంలో మీకు గుణపాఠం వుంది. వారిలో ఒక వర్గం అల్లాహ్ మార్గంలో పోరాడుతోంది. కాఫిర్ల వర్గం ముక్తసరి దృక్కోణంలో ముసల్మానులు తమకన్నా రెండింతలు ఉండటం చూస్తున్నారు. కాని అల్లాహ్ తన కారుణ్యంతో తాను కోరిన వారిని బలపరుస్తాడు. ఈ సంఘటనలో కళ్ళున్న వారికి గొప్ప గుణపాఠం వుంది 13. ఆకర్షణీయమయిన వస్తువుల పట్ల ఆపేక్ష, జనుల కోసం తీర్చిదిద్దబడింది. స్త్రీలు, కుమారులు, వెండీ బంగారాలు, ప్రోగు చేయబడిన ఖజానాలు ఉత్తమ జాతి గుర్రాలు, పశువులు ఇంకా పంట పొలాల పట్ల ప్రేమ ఇవన్నీ ప్రాపంచిక జీవిత సామగ్రి మాత్రమే. ఉత్తమ ఠికానా అల్లాహ్ వద్దనే వుంది 14. ప్రాపంచిక సామాగ్రి కంటే ఉత్తమ వస్తువులను మీకు తెలుపమంటారా ? భయభక్తుల వైఖరి (తఖ్వా) అవలంబించిన వారికి వారి ప్రభువు వద్ద కాలువలు ప్రవహించే తోటలు వున్నాయి. వాటిల్లో వారు శాశ్వతంగా వుంటారు. అక్కడ వారికి శీలవతులయిన భార్యలు లభిస్తారు. దైవ అనుగ్రహం కూడా. అల్లాహ్ తన దాసులను చూస్తూ వున్నాడు. 15.

ఓ ప్రభూ ! మేము విశ్వసించాము, కనుక మా పాపాలను మన్నించు. నరక బాధ నుండి మమ్మల్ని కాపాడు అని చెప్పేవారు 16. వీరు సహనం పాటించేవారు. సత్యం పలికే వారు. విధేయులు (దైవ మార్గంలో) ఖర్చు చేసేవారు ఇంకా రాత్రి చివరి ఘడియల్లో ఇస్తిగ్ఫార్ (మన్నింపు దుఆ) చేసేవారు 17.

వివరణ : మునుపటి వాక్యాలలో ఇలా చెప్పబడింది. విశ్వాసులయిన దాసులు అల్లాహ్‌ను తమ కార్య సాధకునిగా సహాయకునిగా చేసుకున్నారు. ఓ అల్లాహ్ ! మమ్మల్ని విశ్వాసం పై స్థిరంగా వుంచు అని ప్రార్థించే వారు. ఈ ఆయతులలో చెప్పబడుతున్న విషయంఇలా వుంది. తిరస్కారులు, బహు దైవారాధకులు అల్లాహ్‌ను వదలి తమ సంపదని తమ సంతానాన్ని తమ సహాయకులు, కార్యసాధకులుగా చేసుకున్నారు. బదరు యుద్ధంలో జరిగినట్లుగా దైవ శిక్ష నుండి వారి సిరిసంపదలు గానీ వారి సంతానం గానీ కాపాడలేదని తిరస్కారులు, బహుదైవారాధకులు కళ్ళారా చూశారు. బదరు యుద్ధంలో తిరస్కారుల వద్ద సంపదా వుంది. యువకులయిన సంతానం కూడా. బదరు యుద్ధంలో తిరస్కారులకు అపజయం ఎదురయింది. వారు పరాభవం పాలయ్యారు. ముసల్మానుల వద్ద సంపదా తక్కువ వుంది. వారి సంఖ్యా తక్కువే. తిరస్కారులు వెయ్యిమంది. ముసల్మానులు 313 మంది వున్నారు. ముసల్మానులు దైవ సహాయం వల్ల విజయులు అయ్యారు.

**ఆయత్ నెం 12**

హజ్రత్ ఇబ్నె అబ్బాస్ (రజి) ఉల్లేఖనంలో వుంది. దైవ ప్రవక్త (సఅసం) బదరు యుద్ధం నుండి తిరిగి వచ్చాక యూదులను బనూఖైనఖా బజారులో సమావేశపరచి ఇలా అన్నారు. ''యూదులారా ! ఖురైషులకు అల్లాహ్ తరపున తగిలిన దెబ్బలలాగే మీరు దెబ్బతినకముందే ఇస్లాంను అంగీకరించండి. వారు పలికారు. ''ఓ ముహమ్మద్ ! ఖురైషులను దెబ్బతీసి భ్రమలో పడకు. వారు అజ్ఞానులు, నాశనం అయిన వారు. వారికి యుద్ధం చేయడం చేతకాదు. మాతో తలపడవలసి వచ్చినప్పుడు మీకు అర్థం అవుతుంది''. ఆ సందర్భంగా ఈ ఆయత్ అవతరించింది. (అబుదావూద్).

అల్లాహ్ చెప్పినది అక్షరాలా నెరవేరింది. బనూఖైనఖా, బనూ ననీర్ తెగలను ఖైబర్ వైపు బహిష్కరించడం జరిగింది. ఖర్తబావారి వంతు వచ్చినప్పుడు వారిని వధించడం. యుద్ధ ఖైదీలుగా పట్టుకోవడమూ జరిగింది. (తయస్సరుల్ ఖుర్ఆన్)

**18-25 ఆయత్‌ల అనువాదం :**

ఆయన తప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరని అల్లాహ్‌యే సాక్ష్యమిచ్చాడు. ఆయన న్యాయంగా పాలిస్తున్నాడని దైవదూతలు విద్యావంతులు సాక్ష్యమిచ్చారు. ఆయన తప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరు. ఆయన గొప్ప వివేకి. 18 అల్లాహ్ దృష్టిలో ధర్మం కేవలం ఇస్లాం మాత్రమే. గ్రంథం కలవారు జ్ఞానం (వహీ) వచ్చిన తరువాత విభేదించడానికి, కారణం, కేవలం వారి మంకుపట్టు, తలబిరుసుతనం మాత్రమే అల్లాహ్ ఆయత్‌లను తిరస్కరించేవాని లెక్క తేల్చడంలో అల్లాహ్‌కు ఆలస్యం పట్టదు. 19 ఇంకా వీరు మీతో జగడం చేస్తే మీరు చెప్పండి. ''నేను అల్లాహ్ ఎదుట తలవంచుకున్నాను. నా అనుచరులూ తలవంచుకున్నారు ఇంకా ఆ గ్రంథం కల వారిని,

గ్రంథం కలవారు కాని వారిని, అడగండి. ''మీరు అల్లాహ్ కు విధేయులవుతారా ? అని. వారు గనక విధేయులయితే వారు

شَهِدَ اللّٰهُ اَنَّهٗ لَاۤ اِلٰهَ اِلَّا هُوَ ۙ وَ
الْمَلٰٓئِكَةُ وَ اُولُوا الْعِلْمِ قَآئِمًا بِالْقِسْطِ ؕ لَاۤ اِلٰهَ اِلَّا
هُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ؕ ۝ اِنَّ الدِّيْنَ عِنْدَ اللّٰهِ الْاِسْلَامُ ۟
وَمَا اخْتَلَفَ الَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ اِلَّا مِنْۢ بَعْدِ
مَا جَآءَهُمُ الْعِلْمُ بَغْيًا بَيْنَهُمْ ؕ وَمَنْ يَّكْفُرْ
بِاٰيٰتِ اللّٰهِ فَاِنَّ اللّٰهَ سَرِيْعُ الْحِسَابِ ۝ فَاِنْ
حَآجُّوْكَ فَقُلْ اَسْلَمْتُ وَجْهِىَ لِلّٰهِ وَمَنِ اتَّبَعَنِ ؕ
وَقُلْ لِّلَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ وَالْاُمِّيّٖنَ ءَاَسْلَمْتُمْ ؕ
فَاِنْ اَسْلَمُوْا فَقَدِ اهْتَدَوْا ۚ وَاِنْ تَوَلَّوْا فَاِنَّمَا
عَلَيْكَ الْبَلٰغُ ؕ وَاللّٰهُ بَصِيْرٌۢ بِالْعِبَادِ ۝ اِنَّ
الَّذِيْنَ يَكْفُرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ وَيَقْتُلُوْنَ النَّبِيّٖنَ

بِغَيْرِ حَقٍّ وَّيَقْتُلُوْنَ الَّذِيْنَ يَاْمُرُوْنَ بِالْقِسْطِ
مِنَ النَّاسِ فَبَشِّرْهُمْ بِعَذَابٍ اَلِيْمٍ ۝ اُولٰٓئِكَ
الَّذِيْنَ حَبِطَتْ اَعْمَالُهُمْ فِي الدُّنْيَا وَالْاٰخِرَةِ وَمَا لَهُمْ
مِّنْ نّٰصِرِيْنَ ۝ اَلَمْ تَرَ اِلَى الَّذِيْنَ اُوْتُوْا نَصِيْبًا
مِّنَ الْكِتٰبِ يُدْعَوْنَ اِلٰى كِتٰبِ اللّٰهِ لِيَحْكُمَ بَيْنَهُمْ
ثُمَّ يَتَوَلّٰى فَرِيْقٌ مِّنْهُمْ وَهُمْ مُّعْرِضُوْنَ ۝
ذٰلِكَ بِاَنَّهُمْ قَالُوْا لَنْ تَمَسَّنَا النَّارُ اِلَّآ اَيَّامًا
مَّعْدُوْدٰتٍ وَّغَرَّهُمْ فِيْ دِيْنِهِمْ مَّا كَانُوْا
يَفْتَرُوْنَ ۝ فَكَيْفَ اِذَا جَمَعْنٰهُمْ لِيَوْمٍ لَّا رَيْبَ
فِيْهِ وَوُفِّيَتْ كُلُّ نَفْسٍ مَّا كَسَبَتْ وَهُمْ لَا
يُظْلَمُوْنَ ۝

హితబోధ (సన్మార్గం) పొందినట్లే. వారు (తిరస్కారంతో) తలత్రిప్పుకుంటే కేవలం సందేశాన్ని అందించే బాధ్యత మాత్రమే మీపై వుంది. అల్లాహ్ తన దాసుల్ని కనిపెట్టి చూస్తున్నాడు 20. నిస్సందేహంగా అల్లాహ్ ఆయతులను తిరస్కరిస్తున్న వారికి, ప్రవక్తలను అన్యాయంగా హత్య చేస్తున్నవారికి, ప్రజలలో న్యాయం చేయమని ఆజ్ఞాపించేవారిని కూడా బాధలు పెట్టే వారికీ, శిక్ష లభించనున్నదనే శుభవార్తను వినిపించండి. 21. ఇటువంటి వారి కర్మలే ఇహపరాలలో వ్యర్థమయిపోతాయి. వారికి సహాయకులు ఎవరూ వుండరు. 22 ఈ విషయం గమనించారా ? గ్రంథం (తౌరాత్) నుండి కొంత జ్ఞానం లభించిన వారినే వీరి మధ్య న్యాయం చెయ్యమని దైవగ్రంథం వైపు పిలువబడుతున్నప్పుడు వారిలోని ఒక వర్గం వారు తల త్రిప్పుకొని న్యాయం చెయ్యడానికి అభ్యంతరం తెలుపుతారు 23 అందుకు కారణం ''కొన్ని దినాలు తప్ప అగ్ని మమ్మల్ని ఏ మాత్రం తాకదు '' అని వారు చెప్పడమే. తమ ధర్మంలో వారు స్వయంగా కల్పించుకున్న విషయాలు వారిని మోసంలో పడవేశాయి 24. మరి మేము వారిని ఏ మాత్రం సందేహం లేని ఆ రోజున సమావేశ పరిచినప్పుడు వారి గతి ఏమిటి ? ఎవరు ఎటువంటి కర్మను చేస్తారో వారికి దాని పూర్తి ప్రతిఫలం ఇవ్వబడుతుంది. వారిపై జులుం జరగదు 25.

**18–25 వివరణ :**

మునుపటి ఆయతులలో విశ్వాసులు అల్లాహ్‌ను విశ్వసించే విషయం వివరించబడింది. ఈ ఆయతులలో విశ్వాసానికి రుజువులు, తార్కాణాలు ఇవ్వబడుతున్నాయి. తౌహీద్‌కు గల పెద్ద రుజువు అల్లాహ్ స్వయంగా సాక్ష్యమిస్తున్నాడు. నిజమైన ఆరాధ్యుడు ఆయన ఒక్కడే అని, ఇంకా ఇస్లాం ధర్మమే సత్యధర్మమని అల్లాహ్ దగ్గర పసందైన ధర్మం ఇస్లాం మాత్రమే అని. ఇంకా గ్రంథం కలవారి మార్గభ్రష్టత్వం, వారి విభేదాలు వివరించబడ్డాయి. పైగా విభేదాలకు అసలు కారణం ప్రయోజనాల పరిరక్షణ, వారి పెద్దరికాన్ని కాపాడుకోవటమే. కనుక ఈనాడు ముసల్మానులలో కూడ ఎన్నో విభేదాలు ఈ కారణాల చేతనే జనించాయి. అవి ఎప్పటినుండో ధార్మిక విభేదాలకు మూల కారణాలుగా వున్నాయి. అల్లాహ్ సన్మార్గం అవలంబించే సద్బుద్ధి నివ్వుగాక ! ఆమీన్.

**26–32 అనువాదం :**

قُلِ اللّٰهُمَّ مٰلِكَ الْمُلْكِ تُؤْتِي الْمُلْكَ
مَنْ تَشَآءُ وَتَنْزِعُ الْمُلْكَ مِمَّنْ تَشَآءُ وَتُعِزُّ
مَنْ تَشَآءُ وَتُذِلُّ مَنْ تَشَآءُ بِيَدِكَ الْخَيْرُ اِنَّكَ
عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝ تُوْلِجُ الَّيْلَ فِي النَّهَارِ وَ
تُوْلِجُ النَّهَارَ فِي الَّيْلِ وَتُخْرِجُ الْحَيَّ مِنَ الْمَيِّتِ

మీరు చెప్పండి ! ఓ సృష్టి యజమానీ ! నీవు కోరిన వారికి పాలనాధికారం ఇస్తావు. నీవు కోరిన వారి నుండి లాక్కుంటావు. నీవు కోరిన వారికి గౌరవం ప్రసాదిస్తావు. నీవు కోరిన వారిని పరాభవం పాలు చేస్తావు. సకల మేళ్లూ నీచేతిలోనే వున్నాయి. నిస్సందేహంగా నీవు ప్రతి దానిపై అధికారం కలిగి వున్నావు. 26 నీవు పగలును రాత్రిలోకి, రాత్రిని పగలులోని ప్రవేశపెడతావు. ఇంకా నిర్జీవాన్నుండి

وَتُخْرِجُ الْمَيِّتَ مِنَ الْحَيِّ وَتَرْزُقُ مَنْ تَشَآءُ
بِغَيْرِ حِسَابٍ ﴿٢٧﴾ لَا يَتَّخِذِ الْمُؤْمِنُونَ الْكٰفِرِيْنَ
اَوْلِيَآءَ مِنْ دُوْنِ الْمُؤْمِنِيْنَ ۚ وَمَنْ يَّفْعَلْ ذٰلِكَ
فَلَيْسَ مِنَ اللّٰهِ فِيْ شَيْءٍ اِلَّآ اَنْ تَتَّقُوْا مِنْهُمْ
تُقٰىةً ۗ وَيُحَذِّرُكُمُ اللّٰهُ نَفْسَهٗ ۗ وَاِلَى اللّٰهِ الْمَصِيْرُ ﴿٢٨﴾
قُلْ اِنْ تُخْفُوْا مَا فِيْ صُدُوْرِكُمْ اَوْ تُبْدُوْهُ يَعْلَمْهُ
اللّٰهُ ۗ وَيَعْلَمُ مَا فِي السَّمٰوٰتِ وَمَا فِي الْاَرْضِ ۗ
وَاللّٰهُ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ﴿٢٩﴾ يَوْمَ تَجِدُ كُلُّ
نَفْسٍ مَّا عَمِلَتْ مِنْ خَيْرٍ مُّحْضَرًا ۛ وَّمَا عَمِلَتْ
مِنْ سُوْٓءٍ ۛ تَوَدُّ لَوْ اَنَّ بَيْنَهَا وَبَيْنَهٗٓ اَمَدًا بَعِيْدًا ۗ
وَيُحَذِّرُكُمُ اللّٰهُ نَفْسَهٗ ۗ وَاللّٰهُ رَءُوْفٌ بِالْعِبَادِ ﴿٣٠﴾
قُلْ اِنْ كُنْتُمْ تُحِبُّوْنَ اللّٰهَ فَاتَّبِعُوْنِيْ يُحْبِبْكُمُ اللّٰهُ
وَيَغْفِرْ لَكُمْ ذُنُوْبَكُمْ ۗ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٣١﴾
قُلْ اَطِيْعُوا اللّٰهَ وَالرَّسُوْلَ ۚ فَاِنْ تَوَلَّوْا فَاِنَّ اللّٰهَ
لَا يُحِبُّ الْكٰفِرِيْنَ ﴿٣٢﴾

జీవం కలదానినీ, ప్రాణం కలదానినుండి, ప్రాణం లేని దానినీ బయటకు తీస్తావు. నీవు కోరిన వారికి లెక్కలేనంత ఉపాధినిస్తావు. 27 విశ్వాసులు విశ్వాసం కలవారిని విడిచి కాఫిర్లను ఎంత మాత్రం మిత్రులుగా చేసుకోరాదు. ఇలా చేసే వారితో అల్లాహ్‌కు ఏమీ సంబంధం లేదు. మీకు ఆ కాఫిర్ల వలన ఏదయినా ప్రమాదం వుంటే తప్ప. మరియు అల్లాహ్ వైపునకే మరల వలసి వుంది 28 మీరు చెప్పండి మీ హృదయాల్లో ఉన్నదంతా దాన్ని మీరు దాచిపెట్టినా బయట పెట్టినా అల్లాహ్ దాన్ని బాగా ఎరుగును. ఇంకా భూమీఆకాశాలలో ఉన్నదాన్నంతా కూడా ఎరుగును. అల్లాహ్ ప్రతి దానిపై అధికారం కలవాడు 29. ఆ దినం రానున్నది. అప్పుడు ప్రతి వ్యక్తి తన సత్కార్మలను తన ముందు చూసుకుంటాడు. తన దుష్కర్మలను కూడా. తనకూ తన కర్మలకూ మధ్య సుదీర్ఘమయిన దూరం వుంటే బాగుండునని కోరుకుంటాడు. అల్లాహ్ మిమ్మల్ని భయపెడుతున్నాడు. అల్లాహ్ దాసులపై జాలిపడతాడు 30 చెప్పండి. మీరు గనక అల్లాహ్‌ను ప్రేమిస్తున్నట్లయితే నన్ను అనుసరించండి. అల్లాహ్ మిమ్మల్ని ప్రేమిస్తాడు. మీ పాపాలను మన్నిస్తాడు. అల్లాహ్ అమితంగా క్షమించేవాడు, కృపాశీలుడు.

31 చెప్పండి. అల్లాహ్ కు ప్రవక్తకూ విధేయత చూపండి. వారు గనక ఈ ఆహ్వానాన్ని అంగీకరించక పోతే అల్లాహ్ ఇటువంటి కాఫిర్లను ఇష్టపడడు 32.

**26-32 వివరణ :** మునుపటి ఆయతులలో అల్లాహ్ తౌహీద్ రుజువులను వివరించాడు. ఇస్లాం ధర్మమే సత్యధర్మమని అన్నాడు. ఈ ఆయతులలో ఇస్లాం మరియు ముసల్మానులు సత్యం పై ఉన్నారు. ఇప్పుడు అల్లాహ్ సమర్థింపు, సహాయం ఇస్లాం మరియు ముస్లింల వెంట వుంది అని చెప్పబడుతుంది.

**33-41 అనువాదం**

اِنَّ اللّٰهَ اصْطَفٰٓى اٰدَمَ وَ
نُوْحًا وَّاٰلَ اِبْرٰهِيْمَ وَاٰلَ عِمْرٰنَ عَلَى الْعٰلَمِيْنَ ﴿٣٣﴾
ذُرِّيَّةً ۢ بَعْضُهَا مِنْ بَعْضٍ ۗ وَاللّٰهُ سَمِيْعٌ عَلِيْمٌ ﴿٣٤﴾
اِذْ قَالَتِ امْرَاَتُ عِمْرٰنَ رَبِّ اِنِّيْ نَذَرْتُ لَكَ
مَا فِيْ بَطْنِيْ مُحَرَّرًا فَتَقَبَّلْ مِنِّيْ ۚ اِنَّكَ اَنْتَ
السَّمِيْعُ الْعَلِيْمُ ﴿٣٥﴾ فَلَمَّا وَضَعَتْهَا قَالَتْ رَبِّ
اِنِّيْ وَضَعْتُهَآ اُنْثٰى ۗ وَاللّٰهُ اَعْلَمُ بِمَا وَضَعَتْ ۗ وَ

అల్లాహ్ ఆదమ్ (అ) ను నూహ్(అ)ను, ఇబ్రాహీం (అ) సంతానాన్ని, ఇమ్రాన్ సంతానాన్ని ప్రపంచం ప్రజలందరి నుండి (దైవ దౌత్యం కోసం) ఎన్నుకున్నాడు 33 వారు ఒకే పరంపరకు చెందిన వారు. అల్లాహ్ సమస్తమూ వినేవాడు. చూసేవాడూను. 34 ఇమ్రాన్ భార్య ప్రార్థించినప్పుడు. '' ఓ అల్లాహ్ ! నా గర్భంలో వున్న సంతానాన్ని నీ కోసం అంకితం చేస్తానని నేను మొక్కుకున్నాను కనుక నా మొక్కుబడిని అంగీకరించు. నిస్సందేహంగా నీవు వినేవాడవు. ఎరిగేవాడవు 35. తరువాత ఆడపిల్ల పుట్టినప్పుడు చెప్పసాగింది.

لَيْسَ الذَّكَرُ كَالْاُنْثٰى ۚ وَاِنِّیْ سَمَّيْتُهَا مَرْيَمَ وَ اِنِّیْٓ
اُعِيْذُهَا بِكَ وَذُرِّيَّتَهَا مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ ۝
فَتَقَبَّلَهَا رَبُّهَا بِقَبُوْلٍ حَسَنٍ وَّ اَنْۢبَتَهَا نَبَاتًا
حَسَنًا ۙ وَّكَفَّلَهَا زَكَرِيَّا ۚ كُلَّمَا دَخَلَ عَلَيْهَا زَكَرِيَّا
الْمِحْرَابَ ۙ وَجَدَ عِنْدَهَا رِزْقًا ۚ قَالَ يٰمَرْيَمُ اَنّٰى
لَكِ هٰذَا ۭ قَالَتْ هُوَ مِنْ عِنْدِ اللّٰهِ ۭ اِنَّ اللّٰهَ يَرْزُقُ
مَنْ يَّشَاۗءُ بِغَيْرِ حِسَابٍ ۝ هُنَالِكَ دَعَا زَكَرِيَّا
رَبَّهٗ ۚ قَالَ رَبِّ هَبْ لِیْ مِنْ لَّدُنْكَ ذُرِّيَّةً
طَيِّبَةً ۚ اِنَّكَ سَمِيْعُ الدُّعَاۗءِ ۝ فَنَادَتْهُ الْمَلٰۗىِٕكَةُ
وَھُوَ قَاۗىِٕمٌ يُّصَلِّیْ فِی الْمِحْرَابِ ۙ اَنَّ اللّٰهَ يُبَشِّرُكَ
بِيَحْيٰى مُصَدِّقًۢا بِكَلِمَةٍ مِّنَ اللّٰهِ وَ سَيِّدًا وَّ
حَصُوْرًا وَّنَبِيًّا مِّنَ الصّٰلِحِيْنَ ۝ قَالَ رَبِّ اَنّٰى
يَكُوْنُ لِیْ غُلٰمٌ وَّقَدْ بَلَغَنِیَ الْكِبَرُ وَامْرَاَتِیْ عَاقِرٌ ۭ
قَالَ كَذٰلِكَ اللّٰهُ يَفْعَلُ مَا يَشَاۗءُ ۝ قَالَ رَبِّ
اجْعَلْ لِّیْٓ اٰيَةً ۭ قَالَ اٰيَتُكَ اَلَّا تُكَلِّمَ النَّاسَ
ثَلٰثَةَ اَيَّامٍ اِلَّا رَمْزًا ۭ وَاذْكُرْ رَّبَّكَ كَثِيْرًا وَّ
سَبِّحْ بِالْعَشِيِّ وَ الْاِبْكَارِ ۝

''నాకు కుమార్తె పుట్టింది'' వాస్తవానికి ఆమె ఏమి కన్నదో అల్లాహ్ దానిని బాగా ఎరుగు. ఒకవేళ మగపిల్లవాడు పుట్టివుంటే, ఈ ఆడపిల్లలాగా వుండే వాడు కాదు. ఈ పిల్లకు మర్యమ్ అని పేరు పెడుతున్నాను. దీన్ని, దీనికి సంతానాన్ని దుష్ట షైతాను బారి నుండి నీ రక్షణలోకి ఇస్తున్నాను 36. కనుక ఆమె ప్రభువు ఆమె మొక్కుబడిని సంతోషంతో స్వీకరించాడు. ఎంతో చక్కని రీతిలో ఆమెను పోషించాడు. హజ్రత్ జిక్రియాను ఆమెకు సంరక్షకునిగా చేశాడు. జిక్రియా మర్యమ్ గదిలో ప్రవేశించి నప్పుడల్లా అక్కడ ఏదైనా ఆహారపదార్థాన్ని చూసేవారు. ''మర్యమ్ ! ఇది నీకెక్కడి నుండి వచ్చింది'' అని అడిగేవారు ''అల్లాహ్ వద్ద నుండి'' అని ఆమె బదులిచ్చేది. నిస్సందేహంగా ఆయన తాను కోరిన వారికి అపారమయిన ఉపాధి నిస్తాడు. 37 ఆ జిక్రియా తన ప్రభువును ప్రార్థించాడు, ''నా ప్రభూ ! నీ తరపు నుండి నాకు పవిత్ర శీలంకల సంతానాన్ని అనుగ్రహించు నిస్సందేహంగా మొర ఆలకించేవాడవు నీవే 38 జిక్రియా మెహ్రాబ్ (గది) లో నిలబడి నమాజ్ చేస్తుండగా ఆయన్ని దైవదూతలు పిలిచారు. ''అల్లాహ్ మీకు యహ్యా గురించిన శుభవార్త నిస్తున్నాడు. ఆయన అల్లాహ్ వాక్యాన్ని (ఈసా) ధృవీకరిస్తాడు. అతడు నాయకుడు కాగలడు. తన మనస్సును నిగ్రహించుకునేవాడు. సచ్ఛీలుడయిన ప్రవక్త అవుతాడు. 39. జిక్రియా చెప్పసాగాడు. '' నా ప్రభూ ! నాకు కుమారుడు ఎలా పుడతాడు ? నేనా వృద్ధుడ్ని అయిపోయాను. నా భార్య చూస్తే గొడ్రాలు '' అల్లాహ్ పలికాడు. '' అలాగే జరుగుతుంది'' అల్లాహ్ తాను కోరిన దానిని చేస్తాడు. 40. జిక్రియా అన్నాడు. ''నా ప్రభూ ! నాకేదయినా చిహ్నాన్ని నిర్ణయించు'', అల్లాహ్ పలికాడు, '' ఆ చిహ్నం ఇది, మీరు మూడు రోజుల వరకూ సైగలు చెయ్యడమే తప్ప మాట్లాడలేక పోతారు. మీ ప్రభువును బాగా ధ్యానించండి. ఉదయమూ సాయంత్రమూ ఆయన తస్బీహ్ (నామజపం) చేస్తూ వుండండి. 41.

**33-41 వివరణ**

మునుపటి ఆయత్‌లలో అల్లాహ్‌ను ప్రేమిస్తున్నట్లు ప్రకటించుకునే వారు, హజ్రత్ ముహమ్మద్(సఅసం) విధేయత, అనుసరణ తప్పనిసరిగా చేయాలని, దైవ ప్రవక్త (సల్లం) విధానాన్ని వీడి వున్నవారికి అల్లాహ్‌తో ప్రేమ, ఎటువంటి సంబంధమూ లేదని ప్రస్తావించబడింది. ఈ ఆయతులలో ప్రవక్తల ప్రస్తావన వుంది. ముందుగా హజ్రత్ ఆదమ్ (అ) ప్రస్తావన, తరువాత హజ్రత్ నూహ్ (అ). తర్వాత హజ్రత్ ఇబ్రాహీం (అ) సంతానం ప్రసక్తి వచ్చింది. ఇబ్రాహీమ్(అ) సంతానంలో మన ప్రవక్త (సఅసం) ప్రస్తావన వచ్చింది. ఆయన (సఅసం) హజ్రత్ ఇస్మాయిల్ (అ) సంతానంలోని వారు. హజ్రత్ ఇస్మాయిల్ (అ) హజ్రత్ ఇబ్రాహీమ్(అ) కుమారులు. తర్వాత

అల్లాహ్ ఇమ్రాన్ సంతతి గురించి ప్రస్తావించాడు. అందులో హజ్రత్ ఈసా (అ) ప్రస్తావన వుంది. హజ్రత్ ఇమ్రాన్ (అ) హజ్రత్ మర్యమ్ (అ) తండ్రి గారు. మరియు హజ్రత్ ఈసా (అ) కు తాతయ్య, తర్వాత మర్యమ్ జననం, యహ్యా (అ) జననం మరియు హజ్రత్ ఈసా (అ) జననం గురించిన ప్రస్తావన వుంది. ఈ సంఘటలన్నీ ఒక అద్భుతం.

## హజ్రత్ మర్యమ్

హజ్రత్ మర్యమ్ (అ) హజ్రత్ ఈసా (అ) మాతృమూర్తి , బైబిల్ ఆంగ్ల అనువాదంలో మేరీ పేరుతో పిలువడం జరిగింది. ఉర్దూలో దివ్య ఖుర్ఆన్ ప్రభావం వల్ల మర్యమ్ అనే పదమే ఉపయోగించబడింది. ఆమె జననం, ఆరంభ పరిస్థితులు ప్రత్యేకించి హజ్రత్ ఈసా (అ) జననం గురించి సవివరమైన ప్రస్తావన సూరయె మర్యమ్ లో వచ్చింది. ఆ సూరాకు ఈమె పేరే పెట్టబడింది.

హజ్రత్ మర్యమ్ తండ్రి ఇమ్రాన్‌కు సంతానం లేదు. ఆయన భార్య హన్న గొడ్రాలు. ఒకరోజు హన్న ఒక పక్షిని చూసింది. అది తన పిల్ల నోటికి ఆహారం అందిస్తోంది. ఆమె హృదయం కలుక్కుమంది. సంతానం కోసం తపించింది. అసంకల్పితంగా ప్రభువు సముఖంలో ప్రార్థించడానికి చేతులు ఎత్తింది. అల్లాహ్ ఆమె ప్రార్థన ఆలకించాడు. కొద్ది కాలానికే గర్భం దాల్చింది. గర్భవతిగా వున్నపుడు మొక్కుకుంది. పుట్టబోయే పిల్లవాడ్ని బైతుల్ ముక్దిస్ సేవ కోసం అంకితం చేస్తానని. కాని అమ్మాయి పుట్టినప్పుడు, మర్యమ్ తల్లి ఆడపిల్ల పుట్టినందుకు విచారం వ్యక్తం చేసింది. కారణం, ఆకాలంలో యూదులు బైతుల్ ముక్దిస్ సేవ కోసం తమ మగసంతానాన్నే అంకితం చేసేవారు. హన్న తన కుమార్తెకు మర్యమ్ అని పేరు పెట్టింది. దాని అర్థం ఆరాధన, సేవ చేసేది. హన్న తన మొక్కుబడి సంకల్పాన్ని మార్చుకోలేదు. అయితే మర్యమ్ హస్తసాముద్రికుల బాధ్యత నెరవేర్చజాలదు. కాబట్టి ఆమెను ఆరాధన కోసం అంకితం చేసింది. ఈ అమ్మాయి కోసం, తన రాబోయే సంతానం కోసం పరమ ప్రభువు వారిని శాప గ్రస్తుడైన షైతాన్ ఉపద్రవాల నుండి సురక్షితంగా వుంచమని ప్రార్థించింది. అల్లాహ్ మర్యమ్ హృదయాంతరాళం నుండి వెలువడిన ఈ దుఆను కూడా అంగీకరించాడు. అందువల్ల దయాళువు అయిన ప్రభువు ఈ బాలికను అప్యాయంగా స్వీకరించాడు. ఆమెకు చక్కని సుగుణాలు ప్రసాదించాడు. హజ్రత్ జక్రియా (అ) ను ఆమెకు సంరక్షకునిగా నియమించాడు. మర్యమ్ తండ్రి పరమపదించారు. ఆమె అనాథ అయ్యారు. ఆమె పోషణ సమస్య ఎదురయింది. ఆమె తల్లి ఆమెను తన పూర్తి జీవితం దైవారాధనలో గడపాలని ఆరాధనాలయానికి అప్పగించింది.

ఆమె బాలిక కాబట్టి దేవాలయానికి సంబందించిన వివిధ సాముద్రికులలో ఎవరు ఆమెకు సంరక్షకుడు కావాలి అన్న సున్నిత సమస్య ఎదురయ్యింది. ప్రతి వాడు ఆమెను తన సంరక్షణలోకి తీసుకోగోరుతున్నారు. మర్యమ్ పోషణ సమస్యపై అనేక తర్జన భర్జనలు జరిగాయి. చివరకు లాటరీ ద్వారా సమస్య పరిష్కరించబడాలని తీర్మానించడమైనది. హజ్రత్ జక్రియా (అ) మర్యమ్ సంరక్షణకు తాను ఎక్కువ హక్కుదారుడనని, ఆమె పిన్ని, తన భార్య అని తెలియచేశారు. కనుక తీర్పు లాటరీ పై జరిగింది. ప్రతి వ్యక్తి తన కలాన్ని ప్రవహిస్తున్న నీటిలో వేయాలన్న షరతు విధించబడింది. ఎవరి కలం అయితే ప్రవహించే నీటిలో కొట్టుకు పోకుండా ఆగిపోతుందో అతడే సంరక్షకుడు కాగలడు.

ఈ విధంగా మర్యమ్ (అ) తన బాబాయి హజ్రత్ జక్రియా (అ) సంరక్షణలో వచ్చారు.

మర్యమ్ (అ) యుక్తవయస్కురాలు అయి బైతుల్ ముక్దిస్ లోని ఆరాధనాలయంలోని ఒక గదిలో యూదుని దగ్గర, మెహరాబ్‌లో వుంటూ, రాత్రింబవళ్ళు ఆరాధనలో నిమగ్నమయి ఉండసాగారు. హజ్రత్ జక్రియా (అ) ఆమె యోగక్షేమాలు విచారించడానికి అక్కడకు వచ్చినప్పుడల్లా ఆమె దగ్గర ఎదో ఒక ఆహార పదార్థం వుండటాన్ని చూసేవారు. ''మర్యమ్ ఇది నీ కెక్కడిది?'' అని ప్రశ్నించేవారు.'' అల్లాహ్ వద్ద నుండి వచ్చింది'' అని ఆమె జవాబుచెప్పెవారు. అల్లాహ్ తాను కోరిన వారికి లెక్కలేనంత ఉపాధి నిస్తాడు. దివ్య ఖుర్ఆన్ హజ్రత్ మర్యమ్ (అ) ను అఫీఫా, శీలవతి, తన కాలంలోని ప్రపంచ మహిళలందరికీ నాయకురాలుగా పేర్కొంటూ ఉంది. ఆమె భక్తితత్పరత, ఆమె ఔన్నత్యం విషయంలో దైవ దూతలు ఆమె వద్దకు వచ్చేవారని తెలుపబడింది. దివ్యఖుర్ఆన్ లో ఈ క్షణాలు కూడ ప్రస్తావించబడ్డాయి. అవివాహిత అయిన మర్యమ్ కు దైవదూతలు కుమారుడి శుభవార్తను వినిపించినప్పుడు ఆమె ఆశ్చర్యచకితురాలయింది. ''దేవా నాకు పిల్లవాడు ఎందుకు పుడతాడు ?'' నన్ను ఏ మానవుడూ తాకనైనా తాకలేదే ? '' అని అన్నది. దైవం సెలవిచ్చాడు. ''అలాగే జరుగుతుంది. అల్లాహ్ తానుకోరిన దానిని సృష్టిస్తాడు. ఆయన ఏదయినా పని జరగాలని నిర్ణయించినప్పుడు, ''అయిపో'' అంటాడు. అది అయిపోతుంది.

హ|జత్ మసీహ (అ) క్రీస్తు మహిమాన్వితంగా జన్మించిన ప్రస్తావన సవివరంగా సూరయె మర్యమ్ లో వుంది. (ఓ! ప్రవక్తా! (స) ఈ గ్రంథంలో మర్యమ్ (అ) తన వారితో వేరుగా వుండి తూర్పువైపున ఏకాంతంగా వుండిపోయింది. పరదాచాటున వారికి కనబడకుండా కూర్చుండిపోయింది. అటువంటి పరిస్థితిలో మేము ఒక ప్రత్యేక దూతను ఆమె వద్దకు పంపాము. అతడు ఆమె ఎదుట పూర్తిగా ఒక మానవుడిలా ప్రత్యక్షమయ్యాడు. మర్యమ్ (అ) ఒక్కసారిగా చెప్పింది. ''నీవు గనక దైవ భక్తిపరుడివి అయితే నీ నుండి దయామయుడయిన అల్లాహ్ శరణుకోరుతున్నాను'' అతడు పలికాడు, ''నేను నీ ప్రభువు తరపున వచ్చిన దూతను. నీకు ఒక పవిత్రవంతుడయిన బాలుణ్ని ఇవ్వడానికి పంపబడ్డాను.''

మర్యమ్ (అ) పలికింది. ''నాకు పిల్లవాడు ఎలా పుడతాడు? ఏ మానవుడు నన్ను తాకనైనా లేదే. నేను గుణ హీనురాల్ని కూడ కాదు. ''దైవదూత అన్నాడు.'' ఇలా చేయడం నాకు ఎంతో సులభం. ఈ బాలుణ్ని ప్రజల కోసం ఒక చిహ్నంగా చేయాలని మేము ఇలా చేస్తున్నాము. మా తరపున ఒక కారుణ్యం. ఒక నిర్ణయించబడిన విషయం. ''అని నీ ప్రభువు తెలియచేస్తున్నాడు'' మర్యమ్ గర్భం దాల్చింది. ఆస్థితిలో ఒక దూర ప్రాంతానికి వెళ్ళిపోయింది. తరువాత పురిటి నొప్పులు ఆమెను ఒక చెట్టుక్రిందకు చేర్చాయి. ఆమె విలపించసాగింది. ఇంతకంటే ముందే నేను మరణించివుంటే బాగుండేది. నా పేరు ప్రసక్తే ఏమీ లేక పోయేది. దైవ దూత చెట్టుక్రింద నుండి పలికాడు. '' విచారించకు నీ ప్రభువు నీ కోసం ఒక ఏరును పారించాడు. ఇంకా నీ వీ చెట్టు మానును కదిలించు. నీ పై తాజా ఖర్జూర పళ్ళు పడతాయి. వాటిని తిను త్రాగు నీ కళ్ళునుచల్లబర్చుకో. ఇంకా ఎవరైనా కనబడితే నేను దైవం కోసం ఉపవాసం పాటిస్తానని మొక్కుకున్నాను. కాబట్టి ఇవాళ ఎవరితోనూ మాట్లాడను అని చెప్పు. ''ఆమె పిల్లవాడ్ని తీసుకుని తన జాతి వారివద్దకు వచ్చింది. ప్రజలు చెప్పసాగారు. ''మర్యమ్! నీవు పెద్దపాపం చేశావు. ఓ హారూన్ సోదరీ! నీ తండ్రి చెడ్డమనిషి కాడు. నీ తల్లిదుర్నడతగల స్త్రీ కాదు. ''మర్యమ్ పిల్లవాడి వైపు సైగ చేసింది. ప్రజలు అన్నారు. ''ఉయ్యాలలో నున్న ఆ పిల్లవాడితో మేమేమి మాట్లడాలి ?'' పిల్లవాడు చెప్పసాగాడు. ''నేను ఎక్కడవున్నా యావజ్జీవితం నమాజ్, జకాత్ పాటింపు గురించి ఆజ్ఞాపించాడు. నా తల్లి హక్కును చెల్లించే వానిగా చేశాడు. నన్ను భ్రష్టునిగా పుట్టించలేదు. నేను పుట్టినప్పుడు, నేను చనిపోయేటప్పుడు. నేను బ్రతికించబడి లేపబడినప్పుడు నా పై శాంతి వుంది. ఈయన మర్యమ్ కుమారుడై ఈసా (అ) ఆయన గురించిన నిజ విషయం ఇది. ఈ విషయంలో ప్రజలు అనుమానిస్తున్నారు.

**సూరయె మర్యమ్ :12-34**

ఇక్కడ హ|జత్ మర్యమ్ (అ) గురించి యూదులు, క్రైస్తవుల భావాలను గురించి ముక్తసరి పరిశీలన భావ్యంగా వుంటుంది. సూరయె నిసాలో యూదుల ఘోరమయిన ప్రవర్తనను ప్రస్తావిస్తూ, దివ్య ఖుర్ఆన్ తెలుపుతోంది.'' వారు ఇతర ఘోరమైన నేరాలకు పాల్పడటంతో పాటు హ|జత్ మర్యమ్ (అ) పై అభాండాలు మోపిన నేరం కూడా చేశారు.

సూరయె మర్యమ్ లో చెప్పబడినట్లు యూదులకు మొదట హ|జత్ మర్యమ్ (అ)పై అనుమానం కలిగింది. కాని హ|జత్ ఈసా (అ) మహిమాన్విత జననానికి రుజువు, ఆయన ఉయ్యాలలో నుండి మహిమాన్వితంగా సంభాషించినప్పుడు లభించింది. ఒక వివేక సంపన్నుడయిన మహా వ్యక్తి విషయంలో యూదులకు ఎటువంటి అనుమానమూ మిగిలి వుండలేదు. అందుచేత శీలవతి అయిన మర్యమ్ (అ) పై 30 సంవత్సరాల వరకూ అపనిందలూ వెయ్యలేదు. ఈసా (అ) ను అక్రమ సంతానం అని హేళనా చెయ్యలేదు. హ|జత్ ఈసా (అ) వయస్సు 30 ఏళ్ళు అయినప్పుడు ఆయన ప్రవక్తగా తన సందేశం ఆరంభించారు. నైతిక సూత్రాలు పునాదిగా బోధనలు చేసినప్పుడు మసీహ రానున్నాడని ఎదురుచూసిన యూదులు, ఆయన నుండి సైనిక నాయకత్వం.... ఆశించినటువంటి వారు. ఆయనకు వ్యతిరేకులయిపోయారు. వారు హ|జత్ ఈసా (అ)ను అవహేళన చేయడమే కాకుండా పవిత్ర శీలవతి అయిన ఆయన తల్లిపై అభాండాలు మోపారు. అప్పటి నుండి యూదుల సాహిత్యంలో హ|జత్ మర్యమ్ (అ) కు మహిమాన్వితంగా (తండ్రి లేకుండా) పుట్టడాన్ని తిరస్కరించబడింది. క్రైస్తవులకు సంబంధించినంత వరకు, వారు హ|జత్ మర్యమ్ (అ)ను అతిశయోక్తికరంగా గౌరవించేవారు. వారి ఆర్ట్, మ్యూజిక్ మరియు సాహిత్యంలో హ|జత్ మర్యమ్ (అ) కు ఒక ప్రముఖ స్థానం వుంది. క్రైస్తవులలో హ|జత్ మర్యమ్ (అ) వ్యక్తిత్వం క్రమంగా పెరగడాన్ని వారు యిచ్చిన బిరుదులను బట్టి

అర్థం చేసుకోవచ్చు. అప్పుడప్పుడు ఆమెకు ఇవ్వబడుతున్న బిరుదులు అనగా కన్యామాత Virgin Mother రెండవ హవ్వా. Second Eve దైవమాత, Mother of God నిత్యకన్య వగైరా. ఈ సందర్భంగా ఒక ప్రత్యేక విషయం చెప్పుకోదగ్గది. స్వయంగా ఇంజీల్‌లో హజ్రత్ మర్యమ్ (అ) విషయంలో ఈగౌరవం, వినయ విధేయతలు ఉద్దేశ్యంగా కనిపిస్తోంది. దివ్య ఖురాన్ యూదుల ధోరణిని, క్రైస్తవుల పోకడల్ని స్పష్టంగా తిరస్కరిస్తోంది. యూదులు క్రైస్తవులు ఇద్దరు ఎక్కడ తప్పుటడుగు వేశారో కూడా ఎత్తి చూపుతోంది. ఇంకా హజ్రత్ మర్యమ్ (అ) ను ఒక సద్గుణవతి, ఆరాధకురాలు, శీలవతి, మహిళాలోకనాయకురాలు, దైవ దూతలతో సంభాషించే స్త్రీగా దైవ సమక్షంలో మొర పెట్టుకునే ఆధ్యాత్మిక వ్యక్తిగా పేర్కొన్నది.

**42-51 అనువాదం :**

మరియు (ఆ సమయాన్ని కూడ గుర్తు చేసుకోండి) దైవదూతలు మర్యమ్ తో అన్నారు. '' ఓ మర్యమ్ ! అల్లాహ్ నిన్ను ఎన్నుకున్నాడు. పవిత్రతను ప్రసాదించాడు. నిన్ను పూర్తి ప్రపంచ స్త్రీల నుండి ఎన్నుకున్నాడు. 42. ఓ మర్యమ్ ! నీ ప్రభువు విధేయురాలవై వుండు. రుకూ చేసే వారితో రుకూ మరియు సజ్దాలుచెయ్యి. 43. ఈ అగోచర విషయాలను (ఓ ముహమ్మద్) మేము నీ వైపుకు వహీ ద్వారా తెలుపుతున్నాము. తమలో నుండి ఎవరు మర్యమ్ కు సంరక్షకులు కావాలో తేల్చుకునేందుకు తమ కలములను విసిరినప్పుడు అక్కడ మీరు వారి వెంట వుండి వుండలేదు. వారు పరస్పరం జగడమాడుతున్నప్పుడూ మీరు వారి వెంట వుండి వుండలేదు. 44 దైవదూతలు మర్యమ్‌తో ఇలా అన్నపుడు,'' మర్యమ్ ! నిస్సందేహంగా అల్లాహ్ నీకు కలిమా శుభవార్తనిస్తున్నాడు. అతడి పేరు మసీహ్ ఈసా బిన్ మర్యమ్ కాగలదు. అల్లాహ్ యొక్క సమీపదాసులలోని వాడు కాగలడు. 45 అతడు ప్రజలతో ఉయ్యాలలో నుండి సంభాషిస్తాడు. పెద్ద వయస్సుకు చేరిన తర్వాత కూడా సద్గుణవంతుడుగా వుంటాడు. 46 మర్యమ్ చెప్పసాగింది. ''నా ప్రభూ ! నాకు పుత్రుడు ఎలా జన్మిస్తాడు. నన్ను ఏ పురుషుడు తాకనైన లేదు కదా '' అల్లాహ్ జవాబిచ్చాడు. 'అలాగే అవుతుంది' అల్లాహ్ తాను కోరిన దాన్ని పుట్టిస్తాడు. ఏదయినా పని జరగాలని నిర్ణయించినప్పుడు'' అయిపో' అంటాడు. అది అయిపోతుంది. 47 ఇంకా అల్లాహ్ ఆయనకు గ్రంథం మరియు వివేచన మరియు తౌరాత్, ఇంజీల్ ల శిక్షణనిస్తాడు. 48 ఇంకా ఆయన్ని బనీ ఇస్రాయిల్ వారి వైపు ప్రవక్తగా పంపిస్తాడు. నేను నీ ప్రభువు తరపు నుండి నీ దగ్గరకు నిదర్శనాన్ని తెచ్చాను. నేను నీ ఎదుట మట్టితో ఒక పక్షి ఆకారాన్ని తయారు చేస్తాను. తిరిగి దానిలో వూదుతాను. అల్లాహ్ ఆజ్ఞతో అది నిజమయిన పక్షిగా మారిపోతుంది. ఇంకా అల్లాహ్ ఆజ్ఞతో పుట్టు గ్రుడ్డువాడినీ, కుష్టురోగిని బాగు చేస్తాను. చనిపోయిన

وَاِذْ قَالَتِ الْمَلٰٓئِكَةُ
يٰمَرْيَمُ اِنَّ اللّٰهَ اصْطَفٰىكِ وَطَهَّرَكِ وَاصْطَفٰىكِ
عَلٰى نِسَآءِ الْعٰلَمِيْنَ ۝ يٰمَرْيَمُ اقْنُتِيْ لِرَبِّكِ
وَاسْجُدِيْ وَارْكَعِيْ مَعَ الرّٰكِعِيْنَ ۝ ذٰلِكَ
مِنْ اَنْۢبَآءِ الْغَيْبِ نُوْحِيْهِ اِلَيْكَ ؕ وَمَا كُنْتَ
لَدَيْهِمْ اِذْ يُلْقُوْنَ اَقْلَامَهُمْ اَيُّهُمْ يَكْفُلُ مَرْيَمَ ۪
وَمَا كُنْتَ لَدَيْهِمْ اِذْ يَخْتَصِمُوْنَ ۝ اِذْ قَالَتِ
الْمَلٰٓئِكَةُ يٰمَرْيَمُ اِنَّ اللّٰهَ يُبَشِّرُكِ بِكَلِمَةٍ مِّنْهُ ۖ
اسْمُهُ الْمَسِيْحُ عِيْسَى ابْنُ مَرْيَمَ وَجِيْهًا فِى
الدُّنْيَا وَالْاٰخِرَةِ وَمِنَ الْمُقَرَّبِيْنَ ۝ وَيُكَلِّمُ
النَّاسَ فِى الْمَهْدِ وَكَهْلًا وَّمِنَ الصّٰلِحِيْنَ ۝
قَالَتْ رَبِّ اَنّٰى يَكُوْنُ لِيْ وَلَدٌ وَّلَمْ يَمْسَسْنِيْ
بَشَرٌ ؕ قَالَ كَذٰلِكِ اللّٰهُ يَخْلُقُ مَا يَشَآءُ ؕ اِذَا قَضٰٓى
اَمْرًا فَاِنَّمَا يَقُوْلُ لَهٗ كُنْ فَيَكُوْنُ ۝ وَيُعَلِّمُهُ
الْكِتٰبَ وَالْحِكْمَةَ وَالتَّوْرٰىةَ وَالْاِنْجِيْلَ ۝ وَرَسُوْلًا
اِلٰى بَنِيْٓ اِسْرَآءِيْلَ ۙ اَنِّيْ قَدْ جِئْتُكُمْ بِاٰيَةٍ
مِّنْ رَّبِّكُمْ ۙ اَنِّيْٓ اَخْلُقُ لَكُمْ مِّنَ الطِّيْنِ كَهَيْـَٔةِ
الطَّيْرِ فَاَنْفُخُ فِيْهِ فَيَكُوْنُ طَيْرًاۢ بِاِذْنِ اللّٰهِ ۚ وَ
اُبْرِئُ الْاَكْمَهَ وَالْاَبْرَصَ وَاُحْيِ الْمَوْتٰى بِاِذْنِ اللّٰهِ ۚ
وَاُنَبِّئُكُمْ بِمَا تَاْكُلُوْنَ وَمَا تَدَّخِرُوْنَ ۙ فِىْ
بُيُوْتِكُمْ ؕ اِنَّ فِىْ ذٰلِكَ لَاٰيَةً لَّكُمْ اِنْ كُنْتُمْ
مُّؤْمِنِيْنَ ۝ وَمُصَدِّقًا لِّمَا بَيْنَ يَدَيَّ مِنَ

التَّوْرٰىةِ وَلِاُحِلَّ لَكُمْ بَعْضَ الَّذِیْ حُرِّمَ عَلَیْكُمْ وَجِئْتُكُمْ بِاٰیَةٍ مِّنْ رَّبِّكُمْ فَاتَّقُوا اللّٰهَ وَ اَطِیْعُوْنِ ۝ اِنَّ اللّٰهَ رَبِّیْ وَرَبُّكُمْ فَاعْبُدُوْهُ هٰذَا صِرَاطٌ مُّسْتَقِیْمٌ ۝

వారిని తిరిగి బ్రతికిస్తాను. నీవు తినే దానినీ, నీవు ఇంటిలో నిల్వ చేసే దానినీ అంతా నీకు చూపించి వేస్తాను. నీవు విశ్వసించేవాడవే అయితే నీ కోసం ఇందులో చిహ్నం వుంది. 49 నా కాలంలో వున్న తౌరాత్‌ను ధృవీకరిస్తున్నాను. ఇంకా మీ పై హరామ్ చేయబడిన కొన్ని విషయాలను మీ కోసం హలాల్ చేస్తాను. మీ వద్దకు మీ ప్రభువు చిహ్నాన్ని తెచ్చాను. కాబట్టి అల్లాహ్‌కు భయపడండి. నన్ను అనుసరించండి 50 అల్లాహ్ నాకూ, మీకూ ప్రభువు. కనుక ఆయన్నే ఆరాధించండి. ఇదే సన్మార్గం. 51.

వివరణ : అల్లాహ్, హజ్రత్ యహ్యా జన్మ వృత్తాంతాన్ని ప్రస్తావించాడు. ఒక ముసలి తండ్రికి, ఒక గొడ్రాలు అయిన స్త్రీకి ఆయన జన్మించారు. మరల హజ్రత్ ఈసా (అ) గురించి ప్రస్తావించాడు. ఆయన తండ్రి లేకుండా, హజ్రత్ మర్యమ్‌కు జన్మించాడు. ఈ ఆయతులలో క్రైస్తవులు ఈసా (అ) ను దేవుని కుమారుడు అంటారని తెలిపాడు. వారి ఈ మాట తప్పు హజ్రత్ ఈసా (అ) హజ్రత్ మర్యమ్ (అ) కుమారులు. దైవ ప్రవక్త. ఇంకా ఆయన మహిమల ప్రస్తావన ఇలా వుంది. ఆయన మట్టితో పక్షిని తయారు చేసి దానిలో వూదితే అల్లాహ్ ఆజ్ఞతో అది పక్షిగా అయి ఎగిరిపోతుంది. పుట్టుగ్రుడ్డినీ, కుష్ఠురోగినీ అల్లాహ్ ఆజ్ఞతో బాగు చేస్తారు. అల్లాహ్ ఆజ్ఞతో చనిపోయిన వారిని తిరిగి బ్రతికిస్తారు. కనుక ఈసా (అ) మానవుడే. ఆయన ఒక మనిషి సంతానం. ఆయన మర్యమ్ కుమారుడు.

హజ్రత్ ఈసా ఉదాహరణ హజ్రత్ అదమ్ లాంటిదే హజ్రత్ ఈసా తండ్రి లేకుండా జన్మిస్తే హజ్రత్ ఆదమ్ (అ) తల్లీ తండ్రీ లేకుండా జన్మించారు. కాని అందరూ హజ్రత్ ఆదమ్ ను మానవుడు అంటే, అదే విధంగా హజ్రత్ ఈసా తండ్రి లేకుండా జన్మించారు. ఆయన కూడా మానవుడే. ఆయన హజ్రత్ మర్యమ్ కుమారుడు గనుక ఆయన మనుష్య సంతానమే.

ఇప్పుడు వాస్తవానికి సూరయె ఆలి ఇమ్రాన్ మూలమూ కేంద్ర బిందువు అయిన అంశం అయిన విషయం వస్తోంది. ఈ సూరా క్రైస్తవులను సంబోధిస్తోంది. వారికి హజ్రత్ ఈసా (అ) విషయంలో వాస్తవ విషయాన్ని వెల్లడించడం ఇందులోని ఉద్దేశ్యం.

హజ్రత్ ఈసా (అ)

ఈసా (అ) జనన కాలంలో ప్రపంచంలో ఎటు చూసినా జులుం, అజ్ఞానం, తాండవిస్తోంది. స్వయంగా గ్రంథం కలవారు అంటే యూదులు ఎన్నో చెడుగులకు కేంద్రం అయ్యారు. శతాబ్దాల మనో విజ్ఞానాలు చిత్త చాంచల్యానికి గురి అయిన కారణంగా వారు విజ్ఞాన పరంగా తమ చుట్టు గిరిగీసుకున్నారు. హజ్రత్ ఈసా (అ) జన్మించిన కాలంలో ఈ క్రింది యూదు వర్గాలు వుండేవి.

1. సదూఖీలు : మానవుడి పాప, పుణ్యకార్యాల ప్రతి ఫలం ఈ ప్రపంచంలోనే లభిస్తుంది . కాని పరలోకంలో కాదు అని వీరంటారు.

2. ఫరసీలు : వీరు ప్రాపంచిక సుఖాలకు దూరంగా వుండటమే మోక్షానికి సాధనం అంటారు. కాని సన్యాస జీవితంలో కూడ చెడు నడతలకు పాల్పడేవారు.

3. హస్త సాముద్రికులు : వీరు మత సంబంధ ఆరాధనలు చేయడంలో చిత్తశుద్ధిని దైవ భక్తినీ అంతం చేసి దాని బదులుగా ప్రాపంచిక వ్యామోహాన్ని రివాజుగా చేసుకున్నారు.

4. అహ్‌బార్ లేక ఫకియాలు : వీరు మతానికి గుత్తాధిపతులు అయ్యారు. వీరు తాము కోరిన దానిని హలాల్ గాను తాము కోరిన దానిని హరామ్ గాను చేసుకునే వారు. అంతేకాక ధార్మికంగా విద్యాపరంగా వెనుకబడినతనం కారణంగా హైకలెసులైమానీ (ఆరాధనాలయం)

వారి వ్యాపార కేంద్రంగా మారిపోయింది. అలాగే మతం కూడా ఒక వ్యాపారం అయిపోయింది. పేదలను పట్టించుకునే వారు లేకపోయారు. హజ్రత్ ఈసా (అ) వచ్చి ఈ రుగ్మత లన్నింటికి వ్యతిరేకంగా పిలుపునిచ్చారు. జాతిలో మతం, ధర్మం గురించి ఆసక్తిని ఉత్సాహాన్ని రేకెత్తించారు. ఆయన ముక్తసరి కాలం వరకే ప్రచారం చేసినప్పటికీ (ఆయన ప్రవక్తగా వున్నది రెండున్నర లేక మూడు సంవత్సరాలే) ఈ ముక్తసరి కాలంలోనే ఆయనకు చిత్తశుద్ధిగల అనుచరులు లభించారు. ఆయన వాణి ఇంటింటికీ, గ్రామ గ్రామానికీ ప్రాకిపోయింది. ఆయన ప్రచారం కారణంగా అక్కడి, మత రాజకీయ నాయకులకు తమ ప్రాబల్యం ప్రమాదంలో పడిపోతుందన్న భయం పట్టుకుంది. ఈ విధంగా వారు ఈసా(అ) కు ప్రాణశత్రువులయ్యారు. ఆయన్ని ప్రపంచం నుండి పైకి తీసుకోవడం జరిగింది. కాని ఆయన నడిపిన స్వల్పకాల ఉద్యమ ప్రభావం చరిత్రలో శాశ్వత ముద్రవేసుకుంది. హజ్రత్ ఈసా (అ) బనీ ఇస్రాయిల్ ప్రవక్తల పరంపరలో చివరి ప్రవక్త. ఆయన తల్లి హజ్రత్ మర్యమ్ (అ) ఆయన తాత హజ్రత్ ఇమ్రాన్, ఆయన అమ్మమ్మ (హన్న బిన్తె ఫాఖూజ్) ల గురించి దివ్య ఖురాన్ లో చక్కని పదజాలంతో ప్రస్తావించబడింది. హజ్రత్ మర్యమ్ (అ) తన తండ్రి ఇమ్రాన్‌కు ఏకైక పుత్రిక. హజ్రత్ ఈసా జననం అసాధారణ పద్ధతిలో జరిగింది. ఆదమ్ (అ) తల్లీ దండ్రీ ఇద్దరూ లేకుండా జన్మించారు. హజ్రత్ ఈసా (అ) తండ్రి లేకుండానే జన్మించారు. జన్మించిన తర్వాత నుండి ప్రవక్త పదవి లభించే వరకూ హజ్రత్ ఈసా (అ) ఎక్కడ నివసించారు అన్న విషయంలో భేదాభిప్రాయాలు వున్నాయి. ఖుర్‌ఆన్ హదీసులలో ఈ విషయం గురించి మౌనం వహించబడింది. ఇస్రాయిలీ ఉల్లేఖనాల ద్వారా ఇలా తెలుస్తోంది. హజ్రత్ మర్యమ్ (అ) అప్పటి రాజు హేరోదు కు భయపడి ఈజిప్టులోని ఒక ప్రాంతానికి వెళ్ళిపోయారు. దాదాపు 12 ఏళ్ళ వయస్సుకు చేరే వరకూ అక్కడే వున్నారు. దివ్యఖుర్‌ఆన్ సూరయె మోమిన్, ఆయత్ 5 ద్వారా ఆ బాల్య దశలోనే అల్లాహ్ హజ్రత్ ఈసా మరియు ఆయన తల్లికి చల్లని నీరు పరిశుభ్రమయిన గాలి లభించే నివాస యోగ్యమయిన ఒక ఎత్తయిన ప్రదేశంలో ప్రశాంతత లభింపచేశాడు. అని తెలుస్తోంది. దానిని బట్టి కొందరు వ్యాఖ్యాతలు హజ్రత్ ఈసా (అ) జన్మస్థలం అంటే బైతుల్ ముక్దిస్ సమీపంలోని గుబురైన చెట్లు గల ప్రాంతం అనీ, కొందరు వ్యాఖ్యాతలు డెమాస్కస్ సమీంలోని ఒక ప్రాంతం అనీ, మరికొందరు ఈజిప్టు అని, మరికొందరు రోము అని భావించారు. ఇక్కడ హజ్రత్ ఈసా (అ) 12 ఏళ్ళు నివసించారు. ఆ తర్వాత బైతుల్ ముక్దిస్ రాజు మరణించిన తర్వాత హజ్రత్ జక్రియా (అ), హజ్రత్ మర్యమ్ (అ) ను పిలిపించుకున్నారు. ఇక హజ్రత్ మర్యమ్ (అ) పిల్లవానితో బైతుల్ ముక్దిస్ కు తిరగి వచ్చారు. తిరిగి వచ్చిన తర్వాత హజ్రత్ ఈసా బైతుల్ ముక్దిస్ కు సమీపంలో నాసిరా అనే చోట నివసించారు. అకారణం చేత ఆయన్ను అనుసరించేవారు నసారా (నస్రానీ) లు అనబడుతున్నారు.

హజ్రత్ ఈసా (అ) వయస్సు 30 ఏళ్ళు అయిన తర్వాత ఆయనపై వహీ (దైవ సందేశం) అవతరించడం ఆరంభమయ్యింది. ఇక అప్పటి నుంచి ఆయన సందేశ ప్రచారాన్ని ఉధృతం చేశారు. ఆయన తన ప్రసంగాలలో మత పెద్దలను, ప్రత్యేకించి మతం పేరుతో వ్యాపారాన్ని నెలకొల్పుకున్నవారిని విమర్శించారు. ఆయన ప్రవక్తగా ప్రకటించుకున్న కొన్ని రోజుల తర్వాత ఒక పర్వతం పై నుండి ప్రసగించారు. అది ''పర్వత ప్రసంగం'' అనబడుతోంది. ఆ ప్రసంగంలో ఆయన బోధనలన్నింటి సారాంశం వుంది. తర్వాత ప్రజలు ఆయన బోధనలకు ప్రభావితులు అయ్యే కొద్దీ ప్రముఖులు అంటే మత పెద్దలు, హస్త సాముద్రికులు, పరీసీలు ఆయనకు వ్యతిరేకులు కాసాగారు.

కొన్ని దినాలలోనే హజ్రత్ ఈసాకు వ్యతిరేకంగా పెను తీవ్రత నానాటికీ ఉధృతం అయింది. ఆయన ఏ నగరానికీ, ఏ పల్లెకూ వెళ్ళినా అక్కడి నుండి తొలగింపబడే పరిస్థితి ఎదురయ్యింది. అందువల్ల ఆయన అడవుల్లో నిర్జన ప్రదేశాల్లో చాలా కాలం గడిపారు.

ఆ కాలంలోనే ఆయన తన దూతల్ని ప్రతినిధుల్ని ఏర్పాటు చేసుకుని వివిధ గ్రామాలకూ, నగరాలకు ప్రచారం నిమిత్తం పంపారు. బైబిల్ ప్రకారం వారి సంఖ్య 12. వారు తర్వాతి కాలంలో 12 గురు హవారీలుగా ప్రసిద్ధులయ్యారు. రోజు రోజుకు వ్యతిరేకత పెరిగిపోవడాన్ని గమనించిన ఈసా (అ) అల్లాహ్ మార్గంలో నాకు తోడ్పడే వారెవరు? అని పిలుపునిచ్చారు. అప్పుడు హవారీలు ఏకైక దేవుని మార్గంలో మీకు సహాయకులం అన్నారు. ఈ హవారీలు హజ్రత్ ఈసా (అ) వెంట వుండే వారు. ఆయన బోధనలు వినేవారు. వాటిని ఇతరులకు వినిపించేవారు. వారిలో అధిక భాగం అట్టడుగు వర్గాలవారే, కాని ధార్మిక ఔన్నత్యం కారణంగా వారి స్థాయి ఉన్నతమయినది.

హజ్రత్ ఈసా (అ) కు వ్యతిరేకంగా ఆయన శత్రువులు తమ కార్యకలాపాలు తీవ్రతరం చేశారు. శత్రువులు రోమన్ గవర్నర్ అయిన పిలాతు ను హజ్రత్ ఈసా (అ) కు వ్యతిరేకంగా రెచ్చగొట్టారు. అతని సిపాయిల వెంట హజ్రత్ ఈసా (అ) ను బంధించడానికి పథకం సిద్ధం చేశారు. బైబిల్ ప్రకారం హజ్రత్ ఈసా (అ) శిష్యుడయిన యహూదా అస్కరియోతికి 30 దినార్లు ముట్టజెప్పి గూఢచర్యానికి సన్నద్ధుణ్ణి చేశారు. హజ్రత్ ఈసా (అ) మత సంబంధ పండుగ సందర్భంగా బైతుల్ ముఖ్దిస్ వచ్చి వున్నారు. ఇక్కడ ఆయన పండుగ ఆఖరి భోజనం చేశారు. తర్వాత హజ్రత్ మూసా తన పదకొండు మంది హవారీల నుండి వేరయి అల్లాహ్‌ను ప్రార్థించారు. హజ్రత్ ఈసా శిష్యులలో ఒకడైన యహూదా అస్కరియోతి నాయకత్వంలో శత్రువులు, ఆయన అక్కడికి చేరుకున్నప్పుడు ఆయన్ని చుట్టుముట్టారు. సరిగ్గా అప్పుడే హజ్రత్ ఈసాను అల్లాహ్ ఆకాశంలోకి ఎత్తుకున్నాడు. ఆయన్ని బంధించ వచ్చిన వాడికి హజ్రత్ ఈసా రూపురేఖలు కల్పించాడు. అందువల్ల ప్రభుత్వ సేవకులే కాక హవారీలు కూడా అతణ్ని హజ్రత్ ఈసాగా భావించారు. అతణ్నే తీసుకుపోయి ఉరికంబం ఎక్కించారు. ఈ పనిలో వారికి గల ఆతృత వలన ఇతడు ఈసా అవునా కాదా అన్న విచారణ జరగలేదు. అయితే ఒక్క విషయం గట్టిగా చెప్పగలం. ఆ యహూదా అస్కరియోతి అనేవాడు హజ్రత్ ఈసా (అ) ను ఆకాశంలోకి ఎత్తుకున్న తర్వాత పత్తాలేకుండా పోయాడు. ఆ తర్వాత వాడు ఎక్కడా కనబడలేదు. ఇస్లామీ విశ్వాసం ప్రకారం హజ్రత్ ఈసా (అ) హత్య చేయబడనూ లేదు. సహజమరణానికీ గురి కాలేదు. అందుచేత ఆఖరి కాలంలో ఆయన్ని మరోసారి అవతరింపచేయడం జరుగుతుంది. సహీహ్ బుఖారీ గ్రంథంలోని ఒక హదీస్‌లో నకలు చేయబడింది. దైవ ప్రవక్త (సఅసం) సెలవిచ్చారు. ''ఎవరి అధీనంలోనైతే నా ప్రాణాలు వున్నాయో ఆయన సాక్షి! ఆ సమయం రానున్నది. అప్పుడు మర్యం కుమారుడు ఈసా న్యాయశీలుడయిన బాదుషాగా అవతరింపచేయబడతారు. ఆయన శిలువను విరి చేస్తారు. పందిని వధిస్తారు. యుద్ధాన్ని రద్దు చేస్తారు. సిరిసంపదలు ఎంత అధికమయిపోతాయంటే దానం స్వీకరించే వారు వుండరు''.

ముస్లిం గ్రంథంలో మరో హదీసును నవాస్ బిన్ సమ్ ఆన్ నకలు చేశారు. అందులో వివరించబడింది. దైవ ప్రవక్త (సఅసం) అంతిమ దిన సమీపకాలానికి సంబంధించిన వార్తను వినిపిస్తూ సెలవిచ్చారు ''దజ్జాల్ బయటపడతాడు. వాణ్ని వధించడానికి అల్లాహ్ హజ్రత్ ఈసా (అ) ను అవతరింపచేస్తాడు. ఆయన డెమాస్కస్‌కు తూర్పున తెల్లని మీనారు పై అవతరిస్తాడు. ఆయన శరీరంపై రెండు దుప్పట్లు వుంటాయి. ''ఈసా (అ) అవతరిస్తాడన్న విశ్వాసం కలిగి వుండటం ప్రతి ముస్లిం కు తప్పనిసరి.

హజ్రత్ ఈసా గౌరవనీయులయిన ప్రవక్తలలోని వారు. ఆయనకు ఒక శాశ్వత ఆకాశ గ్రంథం లభించింది. హజ్రత్ ఈసా (అ) కు ఇంజీల్ (బైబిల్) ప్రసాదించబడింది. అది విజ్ఞానం, వివేచనల సారం. కాని క్రైస్తవులు తమ అలవాటు ప్రకారం బైబిల్‌లో ఎన్నో మార్పులు చేర్పులు చేసి దాన్ని వికృత పరచారు.

فَلَمَّآ اَحَسَّ عِيْسٰى مِنْهُمُ
الْكُفْرَ قَالَ مَنْ اَنْصَارِيْٓ اِلَى اللّٰهِ ۭ قَالَ الْحَوَارِيُّوْنَ
نَحْنُ اَنْصَارُ اللّٰهِ ۚ اٰمَنَّا بِاللّٰهِ ۚ وَاشْهَدْ بِاَنَّا مُسْلِمُوْنَ ۝
رَبَّنَآ اٰمَنَّا بِمَآ اَنْزَلْتَ وَاتَّبَعْنَا الرَّسُوْلَ فَاكْتُبْنَا
مَعَ الشّٰهِدِيْنَ ۝ وَمَكَرُوْا وَمَكَرَ اللّٰهُ ۭ وَاللّٰهُ خَيْرُ
الْمٰكِرِيْنَ ۝ اِذْ قَالَ اللّٰهُ يٰعِيْسٰٓى اِنِّىْ مُتَوَفِّيْكَ
وَرَافِعُكَ اِلَيَّ وَمُطَهِّرُكَ مِنَ الَّذِيْنَ كَفَرُوْا
وَجَاعِلُ الَّذِيْنَ اتَّبَعُوْكَ فَوْقَ الَّذِيْنَ كَفَرُوْٓا
اِلٰى يَوْمِ الْقِيٰمَةِ ۚ ثُمَّ اِلَيَّ مَرْجِعُكُمْ فَاَحْكُمُ
بَيْنَكُمْ فِيْمَا كُنْتُمْ فِيْهِ تَخْتَلِفُوْنَ ۝ فَاَمَّا
الَّذِيْنَ كَفَرُوْا فَاُعَذِّبُهُمْ عَذَابًا شَدِيْدًا فِي
الدُّنْيَا وَالْاٰخِرَةِ ۡ وَمَا لَھُمْ مِّنْ نّٰصِرِيْنَ ۝ وَاَمَّا
الَّذِيْنَ اٰمَنُوْا وَعَمِلُوا الصّٰلِحٰتِ فَيُوَفِّيْهِمْ اُجُوْرَھُمْ ۭ
وَاللّٰهُ لَا يُحِبُّ الظّٰلِمِيْنَ ۝ ذٰلِكَ نَتْلُوْهُ عَلَيْكَ
مِنَ الْاٰيٰتِ وَالذِّكْرِ الْحَكِيْمِ ۝ اِنَّ مَثَلَ عِيْسٰى
عِنْدَ اللّٰهِ كَمَثَلِ اٰدَمَ ۭ خَلَقَهٗ مِنْ تُرَابٍ ثُمَّ قَالَ
لَهٗ كُنْ فَيَكُوْنُ ۝ اَلْحَقُّ مِنْ رَّبِّكَ فَلَا تَكُنْ مِّنَ
الْمُمْتَرِيْنَ ۝ فَمَنْ حَاۗجَّكَ فِيْهِ مِنْۢ بَعْدِ مَا
جَاۗءَكَ مِنَ الْعِلْمِ فَقُلْ تَعَالَوْا نَدْعُ اَبْنَاۗءَنَا وَ
اَبْنَاۗءَكُمْ وَنِسَاۗءَنَا وَنِسَاۗءَكُمْ وَاَنْفُسَنَا وَاَنْفُسَكُمْ ۣ
ثُمَّ نَبْتَهِلْ فَنَجْعَلْ لَّعْنَتَ اللّٰهِ عَلَي الْكٰذِبِيْنَ ۝
اِنَّ هٰذَا لَهُوَ الْقَصَصُ الْحَقُّ ۚ وَمَا مِنْ اِلٰهٍ اِلَّا
اللّٰهُ ۭ وَاِنَّ اللّٰهَ لَهُوَ الْعَزِيْزُ الْحَكِيْمُ ۝ فَاِنْ
تَوَلَّوْا فَاِنَّ اللّٰهَ عَلِيْمٌۢ بِالْمُفْسِدِيْنَ ۝

**52-63 అనువాదం :**

ఇక ఈసాకు వారి కుఫ్ర మరియు తిరస్కారం గురించి
తెలిసిపోయినప్పుడు, ''అల్లాహ్ ధర్మం కోసం నాకు సహాయం
చేసే వారున్నారా ?'' అన్నాడు. హవారీ (అనుచరు)లు
అన్నారు, ''మేము అల్లాహ్‌కు సహాయకులం మేము అల్లాహ్‌ను
విశ్వసించాం. మేము ముస్లింలమని సాక్ష్యమివ్వండి. 52 ఓ ప్రభూ
! నీవు అవతరింపచేసిన దానిని మేము అంగీకరించాం. మేము
ప్రవక్తను అనుసరించాం. కనుక మా పేర్లు సాక్ష్యమిచ్చే వారిలో
వ్రాసుకో 53 వారు రహస్య ఉపాయాలు పన్నసాగారు. అల్లాహ్
వారి ఉపాయాలను వారి పైనే త్రిప్పికొట్టాడు. అల్లాహ్ ఉత్తమ
ఉపాయశాలి. 54 అల్లాహ్ అన్నాడు, ఓ ఈసా ! నీ
(ప్రాపంచిక) జీవితాన్ని పూర్తి చేసి నిన్ను నా వైపుకు
ఎత్తుకుంటాను. ఆ కాఫిర్ల నుండి నిన్ను పవిత్రవంతం చేస్తాను.
నిన్ను అనుసరించేవారిని, కాఫిర్లపై అంతిమ దినం వరకూ
ఉన్నతంగా వుంచుతాను. చివరకు నీవు నా వద్దకు రావలసి వుంది.
''నేను మీరు విభేదించుకుంటున్న విషయాలను ఫైసలా చేస్తాను.
55 తిరస్కార వైఖరి అవలంబించిన వారికి ఇహపరాలలో కఠిన
శిక్ష విధిస్తాను. వారికి సహాయం చేసే వాడు ఎవడూ వుండడు.
56 అయితే విశ్వసించి సదాచరణ చేసిన వారికి వాటి పూర్తి
ప్రతిఫలాన్ని ఇవ్వడం జరుగుతుంది. అల్లాహ్ దుర్మార్గులను
ఇష్టపడడు. 57 మేము మీకు చదివి వినిపిస్తున్న ఈ ఆయతులు
వివేకంతో నిండిన ప్రస్తావనలు. 58 నిస్సందేహంగా ఈసా
ఉదాహరణ ఆదం వంటిది. అతడ్ని మట్టితో సృజించాము
అయిపో అని ఆజ్ఞాపించాము. అతడు (ప్రాణం పోసుకున్న
మనిషిగా) అయిపోయాడు. 59 నీ ప్రభువు తరపునుండి సత్యం
వచ్చేసింది. కనుక (ఓ ముహమ్మద్ !) అనుమానించే వారిలో
చేరిపోకు 60. ఒక వహీజ్ఞానం వచ్చేసిన తరువాత ఎవరయినా
ఆ విషయంలో మీతో ఎవరైనా జగడమాడితే వారితో ఇలా
చెప్పండి. ''రండి, మేము మీరు తమ తమ పిల్లల్ని భార్యల్ని
పిలుచుకొని, స్వయంగా కూడ హాజరయ్యి గడగడలాడుతూ
అల్లాహ్‌ను, అసత్యవాది ఎవరైతే వారిపై అల్లాహ్ అభిశాపం
కలుగాలని ప్రార్థిద్దాం. 61 ఇవి యదార్థ సంఘటనలు, వాస్తవం
కూడా ఇదే.

అల్లాహ్ తప్ప ఆరాధ్యుడు ఎవరూ లేరు. అల్లాహ్‌యే అగ్రగణ్యుడు మరియు వివేకి 62 ఇక క్రైస్తవులు పోటీకి రాకపోయినట్లయితే
అల్లాహ్ అటువంటి కల్లోలపరులను బాగా ఎరుగును. 63.

### వివరణ 52-63

మునుపటి ఆయతులలో హజ్రత్ ఈసా, ఆయన మహిమల ప్రస్తావన వుంది. ఇప్పుడు ఈ ఆయతులలో యూదులలో అధికులు ఆ మహిమలను కళ్ళారా చూసి కూడా హజ్రత్ ఈసాను విశ్వసించలేదు. పైగా హజ్రత్ ఈసాను హత్య చేయడానికి రాగా ఆయనను అల్లాహ్ సజీవంగా పైకి ఎత్తుకున్నాడని హజ్రత్ ఈసా ఆకాశంలో సజీవంగా ఉన్నారని, అంతిమ దినానికి సమీపకాలంలో ప్రపంచానికి తిరిగి వస్తారని వివరించబడింది.

### అనువాదం 64-74

( ఓ ప్రవక్తా ! ) మీరు వారితో చెప్పండి. గ్రంథం కల ప్రజలారా !'' అల్లాహ్ కు తప్ప ఇతరుల్ని ఆరాధించరాదనీ, ఎవరూ ఆయనకు సహవర్తులుగా ఎవరినీ చేయరాదనీ, ఎవ్వరూ ఆయన్ని వదలి ఇతరులను ప్రభువుగా చేసుకోరాదని మీకు మాకూ ఏకాభిప్రాయం గల విషయం వైపుకు రండి. ''వారు గనక విముఖులు అవుతే వారితో అనండి. మేము ఆయనకు ఆజ్ఞాబద్ధులం అని సాక్షులుగా వుండండి. 64 గ్రంథం కలవారలారా ! ఇబ్రాహీం యూదుడా ! క్రైస్తవుడా అని మీరు ఎందుకు తగవులాడుతున్నారు ? వాస్తవానికి తౌరాత్ ఇంజీల్‌లు ఆయన తర్వాతే అవతరించబడ్డాయి. మీరు ఈ మాత్రం ఆలోచించరా ? 65 మీకు కొద్దిగా తెలిసిన విషయాలపై జగడమాడే మీరు అసలే తెలియని విషయాలపై జగడమాతారెందుకని ? వాటిని ఎరిగిన వాడు అల్లాహ్‌యే. మీరు ఎరుగరు. 66. హజ్రత్ ఇబ్రాహీం యూదుడూ కారు, క్రైస్తవుడూ కారు. పైగా అన్నింటినీ వదలి అల్లాహ్ ఆజ్ఞని పాటించేవారు. దేవునికి సాటి కల్పించే వారు (ముష్రిక్) కారు 67. నిస్సందేహంగా ఇబ్రాహీంను అనుసరించేవారే ఆయనకు ఆప్తులు (ఇంకా ఆయన తరువాత) వీరు ప్రవక్తనూ, దైవాన్ని విశ్వసిస్తారు, అల్లాహ్ విశ్వాసులకు మిత్రుడు. 68. గ్రంథం కల వారిలో కొందరు ప్రజలను దారి తప్పించాలని కోరుకుంటున్నారు. వాస్తవానికి వారు తమకు తామే దారి తప్పేలా చేసుకుంటున్నారు. వారికి ఈ విషయం అర్థం కావడం లేదు 69. గ్రంథం కలవాలారా ? మీరు స్వయంగా సాక్ష్యం ఇస్తున్న అల్లాహ్ ఆయతులను ఎందుకు తిరస్కరిస్తున్నారు. 70 గ్రంథం కలవారలారా ! మీరు ధర్మాన్ని అధర్మాన్ని ఎందుకు కలగలుపుతున్నారు ? తెలిసి వుండీ సత్యమైన విషయాన్ని ఎందుకు

قُلْ يٰۤاَهْلَ
الْكِتٰبِ تَعَالَوْا اِلٰى كَلِمَةٍ سَوَآءٍۢ بَيْنَنَا وَبَيْنَكُمْ
اَلَّا نَعْبُدَ اِلَّا اللّٰهَ وَلَا نُشْرِكَ بِهٖ شَيْـًٔا وَّلَا يَتَّخِذَ
بَعْضُنَا بَعْضًا اَرْبَابًا مِّنْ دُوْنِ اللّٰهِ ؕ فَاِنْ تَوَلَّوْا
فَقُوْلُوا اشْهَدُوْا بِاَنَّا مُسْلِمُوْنَ يٰۤاَهْلَ الْكِتٰبِ
لِمَ تُحَآجُّوْنَ فِيْۤ اِبْرٰهِيْمَ وَمَاۤ اُنْزِلَتِ التَّوْرٰىةُ
وَالْاِنْجِيْلُ اِلَّا مِنْۢ بَعْدِهٖ ؕ اَفَلَا تَعْقِلُوْنَ
هٰۤاَنْتُمْ هٰۤؤُلَآءِ حَاجَجْتُمْ فِيْمَا لَكُمْ بِهٖ عِلْمٌ فَلِمَ
تُحَآجُّوْنَ فِيْمَا لَيْسَ لَكُمْ بِهٖ عِلْمٌ ؕ وَاللّٰهُ يَعْلَمُ وَ
اَنْتُمْ لَا تَعْلَمُوْنَ مَا كَانَ اِبْرٰهِيْمُ يَهُوْدِيًّا
وَّلَا نَصْرَانِيًّا وَّلٰكِنْ كَانَ حَنِيْفًا مُّسْلِمًا ؕ وَمَا
كَانَ مِنَ الْمُشْرِكِيْنَ اِنَّ اَوْلَى النَّاسِ بِاِبْرٰهِيْمَ
لَلَّذِيْنَ اتَّبَعُوْهُ وَهٰذَا النَّبِىُّ وَالَّذِيْنَ اٰمَنُوْا ؕ
وَاللّٰهُ وَلِىُّ الْمُؤْمِنِيْنَ وَدَّتْ طَّآئِفَةٌ مِّنْ
اَهْلِ الْكِتٰبِ لَوْ يُضِلُّوْنَكُمْ ؕ وَمَا يُضِلُّوْنَ اِلَّاۤ
اَنْفُسَهُمْ وَمَا يَشْعُرُوْنَ يٰۤاَهْلَ الْكِتٰبِ لِمَ
تَكْفُرُوْنَ بِاٰيٰتِ اللّٰهِ وَاَنْتُمْ تَشْهَدُوْنَ يٰۤاَهْلَ
الْكِتٰبِ لِمَ تَلْبِسُوْنَ الْحَقَّ بِالْبَاطِلِ وَتَكْتُمُوْنَ الْحَقَّ
وَاَنْتُمْ تَعْلَمُوْنَ وَقَالَتْ طَّآئِفَةٌ مِّنْ اَهْلِ
الْكِتٰبِ اٰمِنُوْا بِالَّذِيْۤ اُنْزِلَ عَلَى الَّذِيْنَ اٰمَنُوْا وَجْهَ

النَّهَارِ وَاكْفُرُوْٓا اٰخِرَهٗ لَعَلَّهُمْ يَرْجِعُوْنَ ۚۖ وَلَا تُؤْمِنُوْٓا
اِلَّا لِمَنْ تَبِعَ دِيْنَكُمْ ؕ قُلْ اِنَّ الْهُدٰى هُدَى اللّٰهِ ۙ
اَنْ يُّؤْتٰٓى اَحَدٌ مِّثْلَ مَآ اُوْتِيْتُمْ اَوْ يُحَآجُّوْكُمْ
عِنْدَ رَبِّكُمْ ؕ قُلْ اِنَّ الْفَضْلَ بِيَدِ اللّٰهِ ۚ يُؤْتِيْهِ مَنْ
يَّشَآءُ ؕ وَاللّٰهُ وَاسِعٌ عَلِيْمٌ ۚۙ يَّخْتَصُّ بِرَحْمَتِهٖ مَنْ
يَّشَآءُ ؕ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ۝

దాచి పెడుతున్నారు. 71 గ్రంథం కలవారిలో కొందరు అన్నారు, (పరస్పరం కుట్రపన్నారు) ఈ ముసల్మానులపై అవతరించిన దానిని ఉదయం మీరు విశ్వసించి, సాయంత్రం దాన్ని తిరస్కరించండి. బహుశా (ఈ ఉపాయం వల్ల) వారు తమ విశ్వాసాన్నుండి మరలిపోవచ్చు. 72 తమ మతం వారిని తప్ప ఇతరులు ఎవ్వరినీ అనుసరించ వద్దు అనివారు పరస్పరం చెప్పుకుంటారు. సన్మార్గం అంటే అల్లాహ్ చూపినదే సన్మార్గం అని మీరు చెప్పండి. మీకు ఇచ్చిన దానినే ఇతరులకు ఇచ్చాడు. దానిని బట్టి వారు మీ ప్రభువు సమక్షంలో మిమ్మల్ని రుజువు పర్చగలిగేందుకు ఇంకా వారితో చెప్పండి. దయ, గౌరవం అల్లాహ్ ఇష్టాన్ని బట్టి వున్నాయి. ఆయన తాను కోరిన వారికి వాటిని ప్రసాదిస్తాడు. ఆయన గొప్ప విశాల దృష్టి కలవాడు. అంతా తెలిసినవాడు 73 ఆయన తాను కోరిన వారిని తన కారుణ్యానికి ప్రత్యేకించుకుంటాడు. అల్లాహ్ కారుణ్యానికి గొప్ప యజమాని 74.

**64–74 వివరణ**

మునుపటి ఆయతులలో హజ్రత్ ఈసా దేవుని కుమారుడు అన్న క్రైస్తవుల విశ్వాసాన్ని ఖండించడం జరిగింది. ఇప్పుడు ఈ ఆయతులలో యూదులను, క్రైస్తవులను తౌహీద్ (ఏకత్వం) వైపుకు ఆహ్వానించబడుతోంది. గ్రంథం కలవారలారా ! ఒక్క వచనాన్ని అంగీకరించండి అల్లాహ్‌ను తప్ప ఇతరులను ఆరాధించకూడదు. అల్లాహ్‌ను తప్ప ఇతరులను ప్రభువుగా అంగీకరించరాదు. అల్లాహ్ కు ఎవరినీ సాటి కల్పించరాదు. అందరూ కలిసి హజ్రత్ ఇబ్రాహీం ను అనుసరించండి. హజ్రత్ ఇబ్రాహీం అల్లాహ్‌ను మాత్రమే ఆరాధించేవారు. ఆయనతో పాటు ఎవరినీ సాటి కల్పించేవారు కాదు. అన్న విషయం పై ఆహ్వానించబడుతోంది. హజ్రత్ ఇబ్రాహీం ముస్లింయే కాని యూదుడు, క్రైస్తవుడూ కాదు. ఈనాడు హజ్రత్ ఇబ్రాహీంకు నిజమైన అనుసరణ చేసేవారు హజ్రత్ ముహమ్మద్ (సఅసం) మరియు ముస్లింలే.

**75–80 అనువాదం**

وَمِنْ اَهْلِ الْكِتٰبِ
مَنْ اِنْ تَاْمَنْهُ بِقِنْطَارٍ يُّؤَدِّهٖٓ اِلَيْكَ ۚ وَمِنْهُمْ مَّنْ
اِنْ تَاْمَنْهُ بِدِيْنَارٍ لَّا يُؤَدِّهٖٓ اِلَيْكَ اِلَّا مَا دُمْتَ
عَلَيْهِ قَآئِمًا ؕ ذٰلِكَ بِاَنَّهُمْ قَالُوْا لَيْسَ عَلَيْنَا فِى
الْاُمِّيّٖنَ سَبِيْلٌ ۚ وَيَقُوْلُوْنَ عَلَى اللّٰهِ الْكَذِبَ وَهُمْ
يَعْلَمُوْنَ ۝ بَلٰى مَنْ اَوْفٰى بِعَهْدِهٖ وَاتَّقٰى فَاِنَّ اللّٰهَ
يُحِبُّ الْمُتَّقِيْنَ ۝ اِنَّ الَّذِيْنَ يَشْتَرُوْنَ بِعَهْدِ اللّٰهِ
وَاَيْمَانِهِمْ ثَمَنًا قَلِيْلًا اُولٰٓئِكَ لَا خَلَاقَ لَهُمْ فِى

గ్రంథం కలవారిలో కొందరున్నారు. వారిపై మీరు నమ్మకం వుంచి ఒక ఖజానా నిండుగా సొమ్మును ఇస్తే వారు మీకు తిరిగి యిచ్చేస్తారు. మరికొందరున్నారు వారికి మీరు ఒక్క దీనారు యిచ్చినా వారు తిరిగి ఇవ్వరు. వారి వెంట పడితే తప్ప. నిరక్షరాస్యుల (యూదులు కాని వారి) విషయంలో మమ్మల్ని లెక్క అడగటం జరగదు అని వారంటారు. వీరు తెలిసివుండీ అల్లాహ్‌కు అసత్య విషయాలు ఆపాదిస్తున్నారు. 75 వారు అల్లాహ్‌తో చేసిన ప్రమాణాన్ని పూర్తి చేయడానికి ఆయనకు భయపడేవారు. అల్లాహ్ ఇటువంటి ముత్తఖీలనే ప్రేమిస్తాడు. 76 కాని అల్లాహ్‌తో చేసిన ప్రమాణాన్ని తమ ప్రమాణాల్ని కొద్ది మూల్యానికే అమ్ముకుంటే అటువంటి వారికి పరలోకంలో

الْاٰخِرَةِ وَلَا يُكَلِّمُهُمُ اللّٰهُ وَلَا يَنْظُرُ اِلَيْهِمْ يَوْمَ
الْقِيٰمَةِ وَلَا يُزَكِّيْهِمْ ۠ وَلَهُمْ عَذَابٌ اَلِيْمٌ ۝ وَاِنَّ
مِنْهُمْ لَفَرِيْقًا يَّلْوٗنَ اَلْسِنَتَهُمْ بِالْكِتٰبِ لِتَحْسَبُوْهُ
مِنَ الْكِتٰبِ وَمَا هُوَ مِنَ الْكِتٰبِ ۚ وَيَقُوْلُوْنَ هُوَ مِنْ
عِنْدِ اللّٰهِ وَمَا هُوَ مِنْ عِنْدِ اللّٰهِ ۚ وَيَقُوْلُوْنَ عَلَى اللّٰهِ
الْكَذِبَ وَهُمْ يَعْلَمُوْنَ ۝ مَا كَانَ لِبَشَرٍ اَنْ يُّؤْتِيَهُ
اللّٰهُ الْكِتٰبَ وَالْحُكْمَ وَالنُّبُوَّةَ ثُمَّ يَقُوْلَ لِلنَّاسِ
كُوْنُوْا عِبَادًا لِّيْ مِنْ دُوْنِ اللّٰهِ وَلٰكِنْ كُوْنُوْا رَبّٰنِيّٖنَ
بِمَا كُنْتُمْ تُعَلِّمُوْنَ الْكِتٰبَ وَبِمَا كُنْتُمْ تَدْرُسُوْنَ ۝
وَلَا يَاْمُرَكُمْ اَنْ تَتَّخِذُوا الْمَلٰٓئِكَةَ وَالنَّبِيّٖنَ اَرْبَابًا ۭ
اَيَاْمُرُكُمْ بِالْكُفْرِ بَعْدَ اِذْ اَنْتُمْ مُّسْلِمُوْنَ ۝

ఎటువంటి భాగమూ లేదు. ఖియామత్ రోజున అల్లాహ్ ఇటువంటి వారితో మాట్లాడటం గానీ వారి వంక చూడటం కానీ చేయడు. వారిని పాపాల నుండి ప్రక్షాళన చేయడు. వారికి హృదయవిదారకమైన శిక్ష లభిస్తుంది. 77 ఇంకా ఆ గ్రంథ ప్రజలలోని కొందరు తౌరాత్‌ను పఠించేటప్పుడు తమ నాలుకలను మెలిత్రిప్పి చదువుతారు. వారు చదువుతున్నది తౌరాత్‌లోని భాగమే అని నీవు అనుకుంటావు. కాని అది తౌరాత్‌లోని పదజాలం కాదు. ఇది అల్లాహ్ తరఫు నుండి అవతరించినదే అని వారంటారు. వాస్తవానికి అది అల్లాహ్ తరఫు నుండి అవతరించినది కాదు. వీరు తెలిసి వుండీ అసత్యవిషయాలను అల్లాహ్‌కు ఆపాదిస్తున్నారు. 78 అల్లాహ్ గ్రంథాన్ని వివేకాన్ని ప్రవక్త పదవిని ఇచ్చినప్పుడు అతడు అల్లాహ్ ను వదలి నాదాసులు అవండి అనే హక్కు ఏ వ్యక్తికీ లేదు. పైగా నీవు అల్లాహ్‌ను ఆరాధించే వాడవు అయిపో. నీవు ప్రజలకు నేర్పే గ్రంథం. దాన్ని నీవూ పఠిస్తావు. (అది కోరే విషయమూ ఇదే). 79 ఆ ప్రవక్త మిమ్మల్ని దైవ దూతలనో దైవ ప్రవక్తలనో ప్రభువుగా చేసుకోమని చెప్పడు. మరి మీరు ముసల్మానులు అయిపోయిన తర్వాత మీకు తిరస్కారపు ఆజ్ఞ ఇవ్వగలడా ? 80.

**వివరణ 75-80**

మునుపటి ఆయతులలో అల్లాహ్, యూదుల పాపాలను దుర్నడతను వివరించాడు. ఇప్పుడు ఈ ఆయతులలో యూదుల, ఆర్థిక ధార్మిక ద్రోహాన్ని ప్రస్తావించడం జరిగింది. వారు దైవ ధర్మానికి ద్రోహం తల పెట్టి, దైవ వాణిలో తమ మాటలను చేర్చి దాన్ని దైవ వాణిగా పేర్కొన్నారు. వారు ప్రజల సొమ్మును అధర్మంగా కబలించేవారు.

**ఆయత్ నెం 77**

హజ్రత్ అబ్దుల్లా బిన్ అబీ అద్‌నీ(రజి) ఉల్లేఖించారు, ''ఒక వ్యక్తి బజారులో తన సరకు వుంచాడు. ఒక ముసల్మానుకు దాన్ని అంటగట్టడానికి, నాకు ఈ సరకులో ఇంతే లాభం వస్తుంది. అని అసత్యప్రమాణం చేయసాగాడు. (వాస్తవానికి అతడు చెప్పింది తప్పు) అప్పుడు ఈ ఆయతు అవతరించబడింది.(బుఖారీ)

**అనువాదం 81-91**

وَاِذْ
اَخَذَ اللّٰهُ مِيْثَاقَ النَّبِيّٖنَ لَمَآ اٰتَيْتُكُمْ مِّنْ كِتٰبٍ
وَّحِكْمَةٍ ثُمَّ جَآءَكُمْ رَسُوْلٌ مُّصَدِّقٌ لِّمَا مَعَكُمْ
لَتُؤْمِنُنَّ بِهٖ وَلَتَنْصُرُنَّهٗ ۭ قَالَ ءَاَقْرَرْتُمْ وَاَخَذْتُمْ
عَلٰي ذٰلِكُمْ اِصْرِيْ ۭ قَالُوْٓا اَقْرَرْنَا ۭ قَالَ فَاشْهَدُوْا

ఆ సమయాన్ని కూడా గుర్తు చేసుకోండి. మీకు గ్రంథాన్ని వివేకాన్ని ప్రసాదించిన తర్వాత మీ వద్దకు ఎవరయినా ప్రవక్త మీ వద్దనున్న గ్రంథాన్ని ధృవీకరించేవాడు వచ్చినప్పుడు మీరు తప్పనిసరిగా విశ్వసించాలి, అతనికి సహాయపడాలి. అని అల్లాహ్ ప్రవక్తలందరి నుండీ వాగ్దానం తీసుకున్నాడు. ''మీరు అంగీకరిస్తున్నారా ? '' ఆ నా దాసుని బాధ్యత స్వీకరిస్తున్నారా?

وَأَنَا مَعَكُم مِّنَ الشَّاهِدِينَ ۝ فَمَن تَوَلَّىٰ بَعْدَ
ذَٰلِكَ فَأُولَٰئِكَ هُمُ الْفَاسِقُونَ ۝ أَفَغَيْرَ دِينِ اللَّهِ
يَبْغُونَ وَلَهُ أَسْلَمَ مَن فِي السَّمَاوَاتِ وَالْأَرْضِ
طَوْعًا وَكَرْهًا وَإِلَيْهِ يُرْجَعُونَ ۝ قُلْ آمَنَّا بِاللَّهِ
وَمَا أُنزِلَ عَلَيْنَا وَمَا أُنزِلَ عَلَىٰ إِبْرَاهِيمَ وَإِسْمَاعِيلَ
وَإِسْحَاقَ وَيَعْقُوبَ وَالْأَسْبَاطِ وَمَا أُوتِيَ مُوسَىٰ
وَعِيسَىٰ وَالنَّبِيُّونَ مِن رَّبِّهِمْ لَا نُفَرِّقُ بَيْنَ
أَحَدٍ مِّنْهُمْ وَنَحْنُ لَهُ مُسْلِمُونَ ۝ وَمَن يَبْتَغِ
غَيْرَ الْإِسْلَامِ دِينًا فَلَن يُقْبَلَ مِنْهُ وَهُوَ فِي
الْآخِرَةِ مِنَ الْخَاسِرِينَ ۝ كَيْفَ يَهْدِي اللَّهُ قَوْمًا
كَفَرُوا بَعْدَ إِيمَانِهِمْ وَشَهِدُوا أَنَّ الرَّسُولَ حَقٌّ وَ
جَاءَهُمُ الْبَيِّنَاتُ وَاللَّهُ لَا يَهْدِي الْقَوْمَ الظَّالِمِينَ ۝
أُولَٰئِكَ جَزَاؤُهُمْ أَنَّ عَلَيْهِمْ لَعْنَةَ اللَّهِ وَالْمَلَائِكَةِ
وَالنَّاسِ أَجْمَعِينَ ۝ خَالِدِينَ فِيهَا لَا يُخَفَّفُ عَنْهُمُ
الْعَذَابُ وَلَا هُمْ يُنظَرُونَ ۝ إِلَّا الَّذِينَ تَابُوا مِن
بَعْدِ ذَٰلِكَ وَأَصْلَحُوا فَإِنَّ اللَّهَ غَفُورٌ رَّحِيمٌ ۝ إِنَّ
الَّذِينَ كَفَرُوا بَعْدَ إِيمَانِهِمْ ثُمَّ ازْدَادُوا كُفْرًا لَّن
تُقْبَلَ تَوْبَتُهُمْ وَأُولَٰئِكَ هُمُ الضَّالُّونَ ۝ إِنَّ
الَّذِينَ كَفَرُوا وَمَاتُوا وَهُمْ كُفَّارٌ فَلَن يُقْبَلَ مِنْ
أَحَدِهِم مِّلْءُ الْأَرْضِ ذَهَبًا وَلَوِ افْتَدَىٰ بِهِ
أُولَٰئِكَ لَهُمْ عَذَابٌ أَلِيمٌ وَمَا لَهُم مِّن نَّاصِرِينَ ۝

అని అడిగాడు. ప్రవక్తలందరూ పలికారు. మేము అంగీకరిస్తున్నాం అన్నారు. సాక్షులుగా వుండండి. నేనూ మీకు సాక్షిగా వుంటానని అల్లాహ్ అన్నాడు. 81 ఇక ఆ తర్వాత ఈ వాగ్దానం నుండి మరలిపోయిన వారే పాపాత్ములు. 82 వీరు అల్లాహ్ ధర్మం తప్ప మరో ధర్మాన్ని కోరుతున్నారా ? వాస్తవానికి ఆకాశాలు. భూమిలో వున్నదంతా (చరా చర సృష్టి) ఆయనకే లోబడివుంది. (ముస్లిం) అందరూ ఆయన వైపునకే మరలవలసి వుంది. 83 మీరు వారితో చెప్పండి మేము మా పై అవతరించబడిన దానిని విశ్వసిస్తున్నాము. ఇంకా హజ్రత్ ఇబ్రాహీం, ఇస్మాయిల్ ఇస్హాఖ్, యాఖూబ్ మరియు ఆయన సంతతి పై అవతరించబడిన దానిని కూడ విశ్వసిస్తున్నాము. మరియు హజ్రత్ మూసా, ఈసా ఇంకా ఇతర ప్రవక్తలకు వారి ప్రభువు చేత ఇవ్వబడిన గ్రంధాలను కూడా విశ్వసిస్తున్నాము. మేము వాటిలో విచక్షణ పాటించము. మేము దానికే విధేయులము. 84 ఇంకా ఇస్లాం తప్ప వేరే ధర్మాన్నయినా కోరితే దాన్ని ఎంత మాత్రమూ అంగీకరించడం జరుగదు. వారు పరలోకంలో నష్టపోతారు. 85 విశ్వసించిన తర్వాత తిరస్కార వైఖరిని అవలంబించిన వారికి సన్మార్గం ఎలా చూపబడుతుంది? వాస్తవానికి ఈ ప్రవక్త ధర్మం పై వున్నాడని వారు సాక్ష్యమిచ్చి వున్నారు. ఇంకా వారి వద్ద స్పష్టమయిన నిదర్శనాలు వచ్చి వున్నాయి.

అల్లాహ్ ఇటువంటి అన్యాయపరులకు సన్మార్గం చూపడు. 86 ఇటువంటి వారికి ప్రతి ఫలం ఇదే. వారిపై అల్లాహ్ అభిశాపం. ఇంకా దైవదూతలు మరియు ఇతరులందరి శాపవార్థం. 87 ఇంకా వారు శాశ్వతంగా శిక్షకులోనయి వుంటారు వారి ఈ శిక్షను తగ్గించడం గానీ, వారికి గడువు ఇవ్వడం గానీ జరగదు. 88 అయితే ఆ తర్వాత తౌబా చేసిన వారు, తమను సంస్కరించుకున్నవారు.

దాని నుండి తప్పించుకోగలరు. అల్లాహ్ అమితంగా క్షమించేవాడు మరియు కరుణించేవాడు. 89 కాని విశ్వసించిన తరువాత కుఫ్రను అవలంబించినవారు ఆ తిరస్కారంలో కొనసాగుతూ వుంటే వారి తౌబా ఎంత మాత్రం అంగీకరించబడదు. వాస్తవానికి ఇటువంటి వారు మార్గభ్రష్టులు. 90. నిస్సందేహంగా తిరస్కారులయిన వారు, కుఫ్ర స్థితిలోనే మరణించిన వారు, భూమి పరిమాణంలో బంగారాన్ని ఇచ్చినప్పటికీ తమను తాము విడిపించుకోగోరినా వారి నుండి ఎంత మాత్రము స్వీకరించడం జరగదు. ఇటువంటి వారికే దారుణమయిన శిక్ష వుంటుంది. వారిని బలపర్చే వాడూ వుండడు. 91.

**81-91 వివరణ :**

మునుపటి ఆయతులలో యూదుల ద్రోహం గురించి ప్రస్తావించబడింది. వారు దైవ ధర్మంలో తమ భావాలను జొప్పించారు ముహమ్మద్ (సఅసం) కు సంబంధించిన తౌరాత్‌లోని శుభవార్తలను మార్చివేశారు. వాటిని తప్పుగా చిత్రీకరించారు.

ఇప్పుడు ఈ ఆయతులలో అల్లాహ్ వారి ప్రవక్తలతో వారు గనక ముహమ్మద్ (సఅసం) తమ కాలంలో వస్తే ఆయన్ని విశ్వసిస్తామని ఆయనకు సహకరిస్తామని వాగ్దానం తీసుకున్నాడనే విషయం తెలియచేయబడుతోంది. యూదులు నస్రానీలు తమ ప్రవక్తలకు నిజమైన అనుచరులు అయినట్లయితే హజ్రత్ ముహమ్మద్ (సఅసం) ను విశ్వసించి ఆయనకు సహకరించి వుండేవారు. హజ్రత్ ముహమ్మద్ (సఅసం) ను విశ్వసించే బదులు వీరు ఆయన్ని తిరస్కరిస్తున్నారు. ఆయన్ని అంతం చేయ ప్రయత్నిస్తున్నారు.

అందరు ప్రవక్తలను విశ్వసించడం అనేది విశ్వాసపు షరతులలో ఒక షరతు. ఏ ఒక్క ప్రవక్తనైనా తిరస్కరించిన వాడు అవిశ్వాసి (కాఫిర్) అయిపోతాడు. ముహమ్మద్ (సఅసం) ను విశ్వసించని కారణంగా యూదులు, క్రైస్తవులు అపమార్గంలో వున్నారు. అందరు ప్రవక్తలనూ విశ్వసించిన కారణంగా ముస్లింలు సన్మార్గంలో వున్నారు.

హజ్రత్ జక్రియా (అ) మర్యమ్ కు బాబాయి మరియు సంరక్షకుడు కనుక ఆయన్ని గురించి ఇక్కడ ప్రస్తావించడం సముచితం.

**హజ్రత్ జక్రియా (అ)**

హజ్రత్ జక్రియా (అ) పూర్తి పేరు జక్రియా అబూయహ్యా. ఈయన హజ్రత్ మర్యమ్‌కు బాబాయి. హజ్రత్ ఈసాకు సమ కాలికుడు ఈయన సులైమాన్ బిన్ దావూద్ సంతానంలోని వారు ఈయన ఆరాధనాలయంలోని హస్తసాముద్రికులు లేక సేవకులు. సులైమాన్ దేవాలయానికి సేవకుడు కావటం ఇస్రాయిలు ప్రజలలో గౌరవ ప్రదమయిన హోదాగా భావించబడేది. దివ్య ఖురాన్ లో హజ్రత్ జక్రియా (అ) వృత్తాంతం రెండు చోట్ల వివరంగా వచ్చింది. సూరయె ఆలి ఇమ్రాన్ ఆయత్‌లు 34 నుండి 43 లో హజ్రత్ మర్యమ్ సంరక్షణ విషయంలో వుంది. దైవం సెలవిచ్చిన దాని ప్రకారం హజ్రత్ మర్యమ్ తల్లి తన మొక్కును తీర్చుకునేందుకు దేవాలయానికి వచ్చింది. తన కుమార్తెను సేవ నిమిత్తం అంకితం చేయగోరింది. దేవాలయంలోని సేవకులలో ప్రతి ఒక్కరు మర్యమ్ సంరక్షణ తాము చేపట్టాలన్న కోరికతో వున్నారు.

హజ్రత్ జక్రియా ఆమెకు బాబాయి అయినందువల్ల తనకే ఆ హక్కు వుందని వాదించారు. కాని తీర్పు లాటరీ ద్వారా జరిగింది. హజ్రత్ జక్రియా సంరక్షణ, పర్యవేక్షణ లో ఆమె తర్ఫీదు ఆరంభమయింది. హజ్రత్ జక్రియా హజ్రత్ మర్యమ్ ఆరాధనలో గడిపే గదికి వచ్చినప్పుడల్లా ఆసీజనులో లభించని పండ్లూ, ఫలాలను అక్కడ చూసి ఆశ్చర్యంతో అడిగేవారు. ఆమె ఇవన్నీ అల్లాహ్ వద్ద నుండి వచ్చాయని తెలిపేవారు. హజ్రత్ జక్రియా తనకు పిల్లలు ఉంటే బాగుండేది అని తలచారు. వృద్ధాప్యంలో వున్నప్పటికీ ఆయనలో సంతానేచ్ఛ కలిగింది. ఆయన అక్కడే అల్లాహ్‌ను ప్రార్థించారు. ఆ శుభవార్తను (అంగీకరించబడిన శుభవార్త) మరియు నిదర్శనాలను గురించి ముందుగా తెలియచేయబడింది.

రెండవ చోట సూరయె మర్యమ్ ఆరంభంలో వచ్చింది. ఇక్కడ అల్లాహ్ తన దాసునికి జక్రియా సంతానం కోసం చేసిన దుఆను ప్రత్యేకంగా ప్రస్తావించడం జరిగింది. ఇక్కడ కూడ అల్లాహ్ ఆయనకు యహ్యా జన్మించనున్నాడనే శుభవార్త విచ్చాడు. ఆయనకు అభాగ్యం లభించే నిదర్శనాలను కూడ వివరించాడు. వృద్ధురాలు గొడ్రాలు అయిన ఆయన భార్యకు గర్భవతి కావడానికి నిదర్శనం చూపుతూ ఆమె మూడు రోజుల వరకూ ప్రజలతో మాట్లాడ జాలదని సూచించాడు.

హజ్రత్ జక్రియా (అ) అమర గతి పొందిన విషయంలో ఇబ్నె కసీర్ వివరించారు. ఈసా జన్మించిన తర్వాత తౌరాత్ లో రద్దు చేయబడిన విషయాలలో అన్న కూతురిని వివాహం చేసుకోవటం కూడా ఒకటి. బనీ ఇస్రాయిల్ కు చెందిన రాజు

హిరదోస్ తన సోదరుని కుమార్తెను వివాహం చేసుకోవాలనుకున్నాడు. యహ్యా, హజ్రత్ మూసా ధర్మశాస్త్రం బదులు హజ్రత్ ఈసా ధర్మశాస్త్రాన్ని విశ్వసించిన కారణంగా అందుకు అవరోధం అయ్యారు. అప్పుడు రాజాజ్ఞతో ఆయన్ని ఆరాధనాలయంలో వధించడం జరిగింది. ఈ సంఘటన వల్ల హజ్రత్ జక్రియా (అ) ఒక తోటకు చేరుకుని ఒక చెట్టు తొర్రలో ఆశ్రితులు అయ్యారు. రాజ సైనికులు ఆ చెట్టును హజ్రత్ జక్రియా సమేతంగా రంపంతో చీల్చివేశారు. ఉల్లేఖనాలలో వచ్చింది. యూదులు ఆయనకు మర్యంతో అక్రమ సంబంధం కూడ అంటగట్టారు. ఈయనే ఆమె గదికి వచ్చిపోయేవాడన్నారు. ఇందుకు ఉగ్రులయిన యూదులు ఆయన్ని వెంటాడగా ఆయన పారిపోయి అడవికి చేరుకున్నారు. అక్కడ రంపంతో చీల్చబడిన సంఘటన చోటు చేసుకుంది. దైవ ప్రవక్త హజ్రత్ జక్రియా తన ఉపాధి కోసం వడ్రంగం పని చేసేవాడని ప్రామాణిక హదీసులలో వుంది.

## హజ్రత్ యహ్యా అలైహిస్సలాం

హజ్రత్ జక్రియా కుమారుడు హజ్రత్ యహ్యా జననం అలెగ్జాండరు బాబిల్‌పై దండెత్తిన 330 ఏళ్ళకు హజ్రత్ ఈసా జన్మించటానికి కేవలం ఆరుమాసాల ముందు జరిగింది. ఇబ్ని కసీర్ వివరంగా వ్రాశారు. అందరి కన్నా ముందు హజ్రత్ యహ్యా ఈసా (క్రీస్తు) ప్రవక్త అని ధృవీకరించారు. బైబిల్ లో హజ్రత్‌యహ్యా పేరు ''యోహాన్'' గా వ్రాయబడింది.

దివ్య ఖుర్ఆన్ లోని సూరయె ఆలి ఇమ్రాన్ ఆయత్ 39 సూరయె అన్ఆమ్ ఆయత్95, సూరయె మర్యమ్ ఆయత్ 2-12 మరియు సూరయె అంబియా ఆయత్ 9 లో ఆయన ప్రస్తావన వచ్చింది. మర్యమ్ సూరాలో అల్లాహ్ హజ్రత్ జక్రియాకు ఒక కుమారుడు కలిగే శుభవార్త నిచ్చాడు. అతడి పేరు యహ్యా అని సూచించాడు. ఇస్రాయిల్ గ్రంథాలలో ఆయన పేరు ''యోహన్నాముఅమ్మదాస్'' గా వ్రాయబడింది. ఈయన అధిక సమయాన్ని బైతుల్ ముఖ్దిస్ ఆరాధనలో గడిపేవారు ప్రజలను ధర్మం వైపు పిలిచేవారు. అప్పటి రాజైన హిరదోస్ భార్య, రాణి తన మాజీ భర్త కుమార్తెను రాజైన తన భర్తకు యిచ్చి వివాహం జరపగోరింది. రాజుతో బనీ ఇస్రాయిల్‌వారందరూ ఏకీభవించారు. హజ్రత్ యహ్యాను నికాహ్ చేయించడానికి పిలవడం జరిగింది. కాని విషయాలన్ని తెలుసుకున్న తర్వాత ఆయన ఇటువంటి వివాహం ఈసా అలైహిస్సలాం షరీయత్ అధర్మంగా పేర్కొంటుంది. కాబట్టి ఇలా చేయడం కుదరదు అన్నాడు. అందుచేత రాజు అతని అనుయాయులు ధర్మం చెప్పిన కారణంగా మండిపడ్డారు. రాజాజ్ఞతో ఆయన్ని తాళ్ళతో కట్టివేశారు. ఆయన ఆ నికాహ్ (వివాహం) ను ధర్మబద్ధం అని ప్రకటించమని ఆయన్ని అన్ని రకాలుగా హింసించారు. ఒక ఉల్లేఖనం ప్రకారం రాణి కూతురు, యహ్యా తలను ఖండించి తన వద్దకు తెస్తేనే అతడ్ని వివాహం చేసుకుంటాను. లేకుంటే లేదు అన్న షరతు పెట్టింది. అందువలన హజ్రత్ యహ్యా వధించబడ్డారు.

హజ్రత్ ఈసాను అల్లాహ్ ఆకాశంలోకి ఎత్తుకోవడానికి ఒక సంవత్సర ముందు హజ్రత్ యహ్యా మరియు హజ్రత్ జక్రియా అమరగతి పొందారు.

# ఖుర్‌ఆన్ కీ ఫర్యాద్

తాఖోమె సజాయా జాతాహు, ఆంఖోసె లగాయ జాతాహు

తావీజ్ బనాయా జాతాహు, ధోధోకె పిలాయా జాతాహు

జుజ్‌దాన్ హరీపరేషమ్‌కె, ఔర్ ఫూల్ సితారె చాందీకే

ఫిర్, ఇత్ర్ కీ బారిష్ హోతీహై, ఖుష్బూమె బసాయా జాతాహు

జిస్‌తరహ్, తోతామైనాకో, కుచ్‌బోల్ సిఖాయె జాతే హై

ఉన్‌తరహ్, పఢాయా జాతాహు, ఉస్‌తరహ్ సిఖాయా జాతాహు

జబ్ ఖౌల్ వ ఖసమ్ లేనేకే లియె తక్‌రార్‌కి నౌబత్ ఆతీ హై

ఫిర్‌మేరీ జరూరత్ పడ్‌తీహై, హాతోంపె ఉఠాయా జాతాహు

దిల్‌సోజ్‌సె ఖాలీ రహతేహై, ఆంఖేహై కెనమ్ హోతీహీనహీ

కహనేకోహై ఏక్‌ఏక్ జల్సేమె పఢ్ పఢ్‌కె సునాయా జాతాహు

నేకీపె బదీకా గలబా హై, సచ్చాయిసెబఢ్‌కర్ ధోకా హై

ఏక్‌బార్ హసాయా జాతాహు, సౌబార్ రులాయా జాతాహు

యెముఝ్‌సె అఖీదత్‌కే దావే, ఖానూన్ పె రాజీ గైరోంకే

యూభీ ముఝె రుస్వాకర్తే హై, ఐసేభీ సతాయా జాతాహు

కిస్ బజ్మ్ ముఝుకో బార్ నహీ కిస్ బజ్మ్‌మె మేరీ ధూమ్ నహీ

ఫిర్‌భీ మై అకేలా రహతాహు ముఝుసాభీ కోయీ మజ్‌లూమ్ నహీ,

మాహెరుల్‌ఖాద్రీ

# ఉపద్రవాల నుండి రక్షించే గ్రంథరాజం

హజ్రత్ హారీస్ బిన్ (ర.జి) అవర్ వివరించారు : ఒకసారి (కూఫా) మస్జిద్‌లో ప్రజల సమీపం నుండి పోతూ, వారు వ్యర్థమయిన మాటల్లో లీనమై ఉండటం చూశాను. నేను హజ్రత్ అలీ (రజి) సన్నిధిన హాజరై ఆయనకు ఈ సంగతి చెప్పాను. దానికి హజ్రత్ అలీ (రజి) ఏమిటీ ? ప్రజలు నిజంగా ఇలా చేస్తున్నారా ? అని అడిగారు. అవును అన్నాను. దానికి ఆయన (ర.జి) ఇలా చెప్పారు – జాగ్రత్త ! త్వరలో ఒక ఉపద్రవం తలెత్తే కాలం రానున్నది అని మహాప్రవక్త (సఅసం) వారు ప్రవచిస్తుండగా నేను విన్నాను. అప్పుడు నేను ఓ దైవ ప్రవక్తా (సఅసం) ! మరి ఆ ఉపద్రవాన్ని అధిగమించే మార్గం ఏమిటి ? అని విన్నవించుకున్నాను. ప్రవక్త (స) వారు చెప్పారు : దైవగ్రంథం (ఒక్కటే ఆ ఉపద్రవం నుండి సురక్షితంగా ఉంచే సాధనం). మీ కంటే ముందు గతించిన జాతులపై ఏమేమి జరిగిందో, మీ తరువాత రాబోయే వారిపై ఏం జరగబోతుందో కూడా ఇందులో ఉంది. మీ వ్యవహారాల మధ్యన నిర్ణయాలు చేసే స్వరూపం ఏదో కూడా ఇందులో ఉంది ఈ ఖుర్‌ఆన్ ఒక సవ్యత గల మరియు నిర్ణయాత్మకమైన హక్కు– ఏదో ఆషామాషీ వస్తువు కాదు. ఏ పొగరుబోతు, బలశాలి అయినా ఈ ఖుర్‌ఆన్ ను విడనాడితే అల్లాహ్ అతన్ని తొక్కి పెట్టేస్తాడు. మరెవరయినా దీన్ని వదలివేసి వేరే చోటి నుండి మార్గం పొంద యత్నిస్తే అతన్ని అల్లాహ్ మార్గభ్రష్టుణ్ణి చేసి వేస్తాడు. ఇంకా ఈ ఖుర్‌ఆన్ అల్లాహ్ యొక్క గట్టి త్రాడు. ఇంగా , ఇది వివేచనతో కూడిన హితబోధిని, ఇంకా ఇదే రుజు మార్గం. ఈ ఖుర్‌ఆన్ ఎటువంటి వస్తువంటే (మనిషి) భావాలు దీన్ని తప్పుడు మార్గం వైపుకు తీసుకుపోలేవు. ఇంకా భాషలు అందులో ఏ విధమైన కల్పనలు, మిళితములు చేయలేవు. పండితులు ఎంతగా వర్ణించినప్పటికీ దాని అంతుకు చేరుకోలేరు. దాన్ని ఎంతగా పఠించినప్పటికీ అది (పఠితలకు) పాతది అనిపించదు. ఇంకా దాని విచిత్రాలు, విశేషాలు ఎప్పటికీ తరగవు. ఈ ఖుర్‌ఆన్ ఎటువంటి వస్తువంటే జిన్నుల వర్గం దాన్ని విన్నప్పుడు, రుజు మార్గం వైపుకు దర్శకత్వం వహించే ఒక అద్భుతమైన ఖుర్‌ఆన్‌ను మేము విన్నాము. అందుచేత మేము దాన్ని విశ్వసించాము అని అనకుండా ఉండలేకపోయింది. ఎవరయితే ఖుర్‌ఆన్ అనుసారం మాట్లాడుతారో అతను నిశ్చయంగా ప్రతిఫలం పొందుతాడు. ఇంకా ఎవరయితే దీనికనుగుణంగా తీర్పునిస్తాడో అతడు తప్పనిసరిగా న్యాయవంతమైన తీర్పునిస్తాడు. ఇంకా ఎవరయితే, దీన్ని (ఖుర్‌ఆన్‌ను) అనుసరించమని ప్రజలకు పిలుపునిస్తాడో అతను సన్మార్గం వైపుకు ప్రజలకు దారి చూపిన వాడవుతాడు.

(తిర్మిజి, దారిమి)

# ఎవరు దరిద్రుడు ?

దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు.
"దరిద్రుడు అంటే ఎవరో తెలుసా మీకు ?"
సహబాలు విన్నవించుకున్నారు, "దిర్హములు, దీనార్లు వస్తుసామాగ్రి ఏమీలేని వాడిని మేము దరిద్రుడు అని భావిస్తున్నాము."
దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం సెలవిచ్చారు.
"నా ఉమ్మత్‌లో దరిద్రుడు ఎవరంటే
అంతిమదినం నాడు నమాజ్, రోజా జకాత్‌లతో సహా అన్నిరకాల ఆరాధనల్ని తనవెంట తెచ్చుకుంటాడు కాని వాటితో పాటే అతడు ఎవరినైనా తిట్లు తిట్టి ఉండవచ్చు, ఎవరిపైనైనా అపవాదు వేసి వుండవచ్చు. ఒకరి సొమ్ము హరాం మార్గంలో తిని ఉండవచ్చు. ఒకరి రక్తాన్ని అధర్మంగా చిందించి ఉండవచ్చు, ఎవరినైనా అకారణంగా కొట్టి ఉండవచ్చు, అటువంటప్పుడు అతని పుణ్యాలు ఆ హక్కుదారులకు ఇచ్చి వేయబడతాయి. ఒకవేళ (అతని) పుణ్యాలు అన్నీ ఖర్చయిపోయిన తర్వాత కూడ హక్కులు తీరకపోతే, బాధితుల పాపాలు అతని ఖాతాకు జమ అవుతాయి.
ఇక అతడ్ని నరకంలో పడవేయడం జరుగుతుంది.
(సహీహ్ ముస్లిం గ్రంథంలో హజ్రత్ అబూ హురైరా (రజి) ఉల్లేఖనం)